ERGD No. H 18

విడిప్రతి 0-25 పై.

28-10-66 శుక్రవారం

ఉదయగిరి

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 43

వై. సి. రెడ్డి అరెస్టు-వార్త అసత్యం

ఐపాఁనుండివచ్చి మద్రాసు విమానాశ్రయంలో దిగిన శ్రీ వై. సి. రెడ్డి అరెస్టుగావింపబడి, పూచీమీద విడుదలచేయబడినట్లు గతవారం మేము ప్రకటించిన వార్త అసత్యమని విచారించగా తెలిసింది. వారు అరెస్టుగావింపబడలేదు; పూచీమీద విడుదల చేయబడ్డప్రశ్నే వుదయించలేదు. పాఠకులం దీనిని గమనింపగోరుతాము.

అయితే వై.సి. రెడ్డి ఎప్పుడు ఐపాఁనుండి వచ్చినిగినా విమానాశ్రయంలో కస్టమ్స్‌వారు లాంఛనంగా అందరుప్రయాణీకులవలెనే చూచి పది పదిహేను నిముషాలలో వంపేది; మొన్న (15 శేదికాము; 16శేదిరాత్రి) వారిని కొన్నిగంటల పాటు నిలిపివేసి, సంపూర్ణంగా పరీక్ష జరపడంజరిగింది. ఏమిటో ఇలా దీర్ఘకాలం

—కొరవ 6 వ పేజీలో

నెల్లూరుజిల్లాలో పోటీ కాంగ్రెస్!

చంద్రశేఖరరెడ్డిని తొలగించారట-
అయ్యపరెడ్డిని ఎన్నుకున్నారట-
అభ్యర్థులను సూచించారట!!!

నెల్లారుజిల్లా కాంగ్రెస్ వ్యవహారాలు విన్నారుకదూ! చూచారుకదూ!

అబ్బబ్బ! చెప్పుకోడానికే సిగ్గుగావుంది. వ్రాయడానికే విడియంగావుంది!! కాంగ్రెస్ వాదులు గుడ్డలిప్పి నడివీధిలో పడ్డట్టుందే కాని; కాంగ్రెస్‌ను మానభంగం చేసినట్టుందేకాని, మరో విధంగా వుందా చెప్పండి?

రెండు సమావేశాలు, రెండు తీర్మానాలు నెల్లారుజిల్లాకే ప్రత్యేకమేమీకాదు. ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్నిజిల్లాలు అంతే. ముగ్గురే ముగ్గురు సభ్యులుగల గుంటూరు నయీ ద్వీయులు ముచ్చటగా సమావేశమై ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిని తీసిపారేస్తూ తీర్మానించినవుడు; పదిమంది సభ్యులుగల నెల్లారు నయీద్వీయులు

మా రాజకీయ పరిశీలకుడు

ప్రత్యేక సమావేశం జరుపుకోవడంలో వింతేముంది, విశేషముంది! కాని అన్ని జిల్లాలు అనుసరించిన ఒక మార్గాన్ని నెల్లారుజిల్లా తొక్కలేదు; ఏ జిల్లాలోలేని ఒక విపరీతాంశం నెల్లారుజిల్లాలో జరిగింది. అంతవరకే విశేషం.

ఒక్క ఖమ్మంజిల్లాలోతప్ప, ఇంకేజిల్లాలోను అధికారయుతంగా పిలిచిన జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి ముందు, అల్పసంఖ్యాకులు – నయీద్వీయులుకాని, మంత్రివర్గీయులుకాని–సమావేశం జరుపుకున్న సాదృశ్యంలేదు. నెల్లారు జిల్లాలో అధికార వర్తమానం ప్రకారం నయీద్వీయులు, అంటే శ్రీ వి. సి. వర్గీయులు, అల్పసంఖ్యాకులు. కార్యవర్గంలో కొత్తవారిని చేర్చుకొని మంత్రివర్గీయులు మెజారిటీ సృష్టించుకున్నారనే వివాదాంశాన్ని అలావుంచండి. కార్యవర్గ సభ్యులను నియమించుకునే అధికారం జనరల్ బాడీ అధ్యక్షునికి యిచ్చింది; అధ్యక్షుడు దాన్ని విని యోగించుకున్నాడు; ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అతనిచర్యను ఆమోదించింది; జిల్లాకార్యవర్గానికి అధికారముద్రవేసింది. అంతా అధికారయుతంగానే జరిగింది. కాంగ్రెస్ సంఘాలు ఎవరిచేతిలో వున్నా ఇంతకంటే భిన్నంగా జరగదు కాబట్టి; కాంగ్రెస్ సాంప్రదాయానికి ఇది విరుద్ధంగా ఏమీలేదుకాబట్టి,-ఈవిషయంలో వి.సి. వర్గీయుల ఆక్షేపణలు, ఆరోపణలు నిలువవు. విద్యావంతుడైన ఒకపాఠకుడు (ఈసంచికలోని 'జనవాణి' శీర్షిక చూడండి –సం.) అంటున్నట్లు, పేర్లన్ని అనం సంజీవరెడ్డిగారు ఇంట్లోనో హోటల్లోనో కూర్చొనివ్రాసుకున్నవేఅయినవుడు; చంద్రశేఖరరెడ్డిగారు చేసింది నలుబు, నేనలబుఅని ఎట్లా విభజిస్తారు? అందువల్ల కాంగ్రెస్‌కు సంబంధించిన సభ్యత్వాలను గూర్చిగాని, తీర్మానాలను గూర్చిగాని చర్చించడం, తప్పొప్పులు తేల్చడం గొంగళిమీద కూర్చొని వెంట్రుకలు విరడంగా వుంటుంది.

జిల్లాకాంగ్రెస్ కార్యవర్గాన్ని చంద్రశేఖరరెడ్డిగారు 24 శేదికి పిల్చారు. కార్యవర్గసభ్యులందరికీ న్వదస్తూరీతో ఆహ్వానాలు వంపారు. అందరికీ వంపశేదని, కొందరికిమాత్రం వంపారని వి.సి. వర్గీయుల ఆరోపణ. చంద్రశేఖరరెడ్డిగారిని అడిగితే, వెంకటస్వామిరెడ్డిగారు చేరశేదంటే రెండోపర్యాయంకూడా వంపాను అంటాడు. శివారెడ్డిగారు (కవి) తనకు కార్డుచేరినట్లు, తాను ఇద్దరికీ వెబ్బెవ్వె అన్నట్లువ్రాస్తున్నారు.(వద్యాలుచదవండి) వుట్టా బలరామరెడ్డికి చేరిందట. వీరికి చేరినకార్డులు ఇతరులకు చేరకుండా ఎట్లా పొయ్యాయి? చేరకుంటే అడిగే హక్కు, సమావేశానికి వచ్చిహక్కునేహక్కు వారికున్నది. వ్యక్తిగ్రహణనకూడా జరిగిన

— కొరవ 7 వ పేజీలో

VIJAY ENTERPRISES

DISTRIBUTORS OF PARLE'S SOFT DRINKS
FOR NELLORE DISTRICT

★

Offer to the Nellore City

the famous

Parle's Soft Drinks

Gold Spot ★ Kismet ★ Parle Cola
Hot Spot Ginger ★ Rim Zim
Lemon ★ Parle Soda

Parle's drinks are free from saccharine. They are famous for their deliciousness. And verysoon you can have them anywhere in your town. Await.

—C. CHANDRASEKHAR REDDY,
Managing Partner,
PHONE: P. P. 160.

'మహానాయకుడు'
మళ్లీ రాష్ట్రానికి వస్తున్నాడు!

(మా హైదరాబాదు విలేఖరి)



నీలం సంజీవరెడ్డిగారు ఆంధ్ర శాసన సభాస్థానానికి పోటీచేయడం తథ్యమని చెప్పవచ్చును. అధివరకు యీవిషయమై ఏమైనా సందేహమున్నప్పటికీ ఇప్పుడు లేదు.

నీలంవారు, దామోదరంవారితోను, కొత్త వారితోనూ కలిసి మంగళవారం ఇక్కడకువచ్చి మరునాడు వెళ్లిపోయారు. ఇక్కడున్న ఒక్కరోజులోను అయనచేసిన పనులు రెండు: ఒకటి, నగరంలో ఒక ఇల్లు సేకరించుకొనడం; రెండవది తమ సహచరులందరిని కలుసుకొని వారి అభిప్రాయాన్ని ''మన్నింది'' రాష్ట్ర శాసన సభకు పోటీచేసేందుకు నమ్మతించడం. అయన మహానాయకుడుకనుక తను ఏ నియోజకవర్గంనుంది పోటీచేసేది ఢిల్లీలో కేంద్ర ఎన్నికలసంఘంద్వారానే నేరుగా నిర్ణయమైపోతుంది.

నిన్న తిరుగుబాటువర్గం సమావేశంలో ఏమైనానరే నంజీవరెడ్డిగారు రాష్ట్ర శాసన సభకు పోటీ చేయవలసిందే; బ్రహ్మానంద రెడ్డి భూటిమిని దెబ్బతీయడానికి ఇదొక్కటే మార్గమని అవర్గం ప్రముఖులంతా తమ నాయకునికి నచ్చజెప్పారని తెలుస్తున్నది.

''వ్యక్తిగత'' కారణంపై తమ కుటుంబాన్ని హైదరాబాదు తరలించదలుచుకున్నానని, ఈమధ్యకు ఎన్నికల కార్య

—కొరవ 12 వ పేజీలో

స్పెషలిస్టు ఫార్ ప్రింటెడ్ సారీస్

మా వద్ద డెక్కోటెక్స్ సారీస్ - టెర్‌ట్విస్ట్ సారీస్ - నైట్ క్వీన్ సారీస్ - కాశ్మీర్ ప్రింట్సు - సెర్సూరియా సారీస్.
ఇంకా సరికొత్త రకములు వచ్చియున్నవి.

దయచేసి విచ్చేయవలసినదిగా కోరుచున్నాము.

లక్ష్మీ టెక్స్‌టైల్స్,

ఫ్యాన్సీ క్లాత్ మర్చంట్సు - (నిర్మల కాఫీపక్కన ఎదురుగా)

ట్రంకురోడ్డు—నెల్లూరు

★ జమీన్‌రైతు ★

శ్రీ పరాభవ ఆశ్వయుజ శుద్ధ చతుర్దశి ★ శుక్రవారం 28-10-1966

ప్రాయోపవేశం తగదు!

ఆంధ్రుల ఆందోళనకు యిటీవల మిగిలి వున్న పెద్ద సమస్యలలో విశాఖ వుక్కు ఫ్యాక్టరీ ముఖ్యమైంది. పారిశ్రామికంగా ఆంధ్రప్రదేశ్ వెనుకబడివుంది. ఇవ్వడిప్పుడు హైదరాబాదులో కొన్నికొన్ని పరిశ్రమలు నెలకొంటున్నది. పారిశ్రామికంగా యితర రాష్ట్రాల ప్రగతితో మన రాష్ట్రాన్ని పోల్చుకుంటే, మనం లెక్కలోకిరాకూడా రాము. ఇది అన్యాయమని మనం దాటుతున్నాము; నిజమేనని కేంద్ర ప్రభుత్వాధినేతలు వొప్పుకుంటున్నారు. కాని ఫలితంమాత్రం లేదు.

కారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీకి పెద్ద ఆందోళనే జరగవలసి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా పోరాడవలసివచ్చింది. అనుకున్నంతగా కాకపోయినా, ఏదో ఒకరూపంలో, ఎంతో వొకంతటి విర్చడింది. అంతవరకైనా సంతోషమే మనుకున్నాము

విశాఖపట్నం ఐదవ ఉక్కు ఫ్యాక్టరీకి అత్యంత అనుకూలమైన స్థలమని విదేశీ నిపుణులు నిర్ణయించారు. అక్కడే నిర్మించవలసిందిగా సిఫారసు చేశారు. ఇదిజరిగి రెండేళ్లకుపైగా అయింది. పిల్ల ప్రకటన తర్వాతనే మనకు అళకలిగింది. పారిశ్రామికంగా కొంత ముందుకు పోవడానికి ఇది దోహదకారి కాగలదని అభిప్రాయపడినాము. విదేశీ నిపుణులు, అందులో ఆ ఫ్యాక్టరీ నిర్మాణానికి సహాయపడే దేశాలవారు సలహా చెప్పారుకాబట్టి మన ప్రభుత్వం తప్పక వింటుందనుకున్నాము. మనకోర్కె న్యాయమైనది కాబట్టి మన్ని స్తుందనుకున్నాము. ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి హామీ కూడా ఇచ్చారు. ఇక అనుమానం లేదనుకున్నాము. కాని ఏ సమస్యనైనా మన ప్రభుత్వాలు అంతసులభంగా, సవ్యంగా, సముదితంగా పరిష్కరిస్తాయా? అలవాటు లేదుగదా!

నాల్గవ ప్రణాళికాలంలో భారీ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం అనుమానమన్నారు. అంతడబ్బు లేదన్నారు. ధనవనరులిగివా, అంతపెద్దఫ్యాక్టరీ ఒక్కచోట నెలకొల్పడం అనవసరమన్నారు. దీన్ని మూడు వాలుగు ముక్కలు చేయడం మంచిదనుకుంటున్నామన్నారు. ఇప్పుడు ఏమి అనడంలేదు; రేపేమనబోతారో తెలియదు. వాళ్లు అవుననేది, కాదనేది మనల్నుబట్టికూడావుండవచ్చు. మద్దానువాళ్ళు అనుకున్నవని చల్లగా చేసేసుకుంటున్నారు. పారిశ్రామికంగానే కాదు, అన్నివిషయాల్లో వారు శిఖరాగ్రం చేరుకున్నారు. వచ్చేవన్ని తామే సంపాదించుకోవాలని వారి ఆశ. వారిమాట చెల్లుతున్నది. వారికోర్కెలు నెరవేరుతున్నవి. వారికలాంటి నాయకత్వం వుంది. కేంద్రంలో వారికంత బలుకు బడివుంది. మనకో? మనకూవున్నారు నాయకులు. కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘానికి అత్యధిక మెజారిటీతో ఎన్నికైన, కీలకమైన స్థానంలగిన నాయకులున్నారు. కాంగ్రెస్ అధ్యక్షత వహించిన వాడున్నాడు; కార్యవర్గాన్ని అలంకరిస్తున్నవారున్నారు; కేంద్రమంత్రులుగా పనిచేస్తున్నవారున్నారు పాలకపక్ష ఉక్కు కాఖకు అధ్యర్యం వహించినవారున్నారు. ఎందరున్నా పిదోలోవంవుంది, ఎక్కడో లోవంవుంది, ఎవరిలోనో లోవంవుంది. లేకుంటే అందివచ్చిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అంతులేకుండా పోతుందా?

దేనికైనా ఆందోళనఅవసరం. ఆందోళన లేనిదే పనిసి కాచడంలేదు. ఆందోళన కూడా శాంతియుతమైనది దాలడంలేదు; సౌమ్యమైనమార్గం, చట్టబద్ధమైన మార్గం పనికిరావడంలేదు. ప్రజల కోర్కెలను ప్రభుత్వం గుర్తించాలంటే అరాచక చర్యలు అనివార్యమా అనే పరిస్థితి ప్రభుత్వం కల్పిస్తున్నది. సత్యాగ్రహాలు, నమ్మెలు, దోపిడిలు, దహనాలు, రైళ్లు పడగొట్టడాలు, కాల్పులు లేకుండా ఏసమస్య పరిష్కారమైదో చెప్పండి? ప్రభుత్వం అంతదాకా వూరకుంటుంది; పరిస్థితిచేస్తిలో లొంగుబాటవుతుంది. ప్రభుత్వ ఈఅసానర్థ వైఖరివల్ల దేశంలో ఒకచెడుసాంప్రదాయం నెలకొంటున్నది; వేళ్ళు పాతుకొంటున్నది. దీనివల్ల మున్ముందు ఎలాంటి దారుణ పరిణామాలను చూడవలసివస్తుందో చెప్పలేము.

విశాఖ ఉక్కుఫ్యాక్టరీకోసం పదిరోజుల నుండి శ్రీ అమృతరావుగారు ప్రాయోపవేశదీక్ష కొనసాగిస్తున్నారంటే, ఇంతకు తక్కువైన ఆందోళనవిధీ ప్రభుత్వదృష్టికి పోదనే అభిప్రాయం కలగడమేకారణం. విశాఖఫ్యాక్టరీకోసంఆందోళనఅవసరమే. ఇంకా పెద్దఆందోళనకూడా అవసరం కావచ్చు. రాష్ట్రవ్యాపితమైన ఆందోళన కూడా అవసరంకావచ్చు. కాని దానికి ఇది సమయంకాదు. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీకి పోయినప్పుడల్లా ఈవిషయంలో కేంద్రప్రభుత్వాధినేతలను కదలిందివస్తున్నారు. నాయకులు మన రాష్ట్రానికి వచ్చినవుడు వారి మనసుకు నాటుకొనేటట్లు చెప్తున్నారు. విశాఖ ఫ్యాక్టరీ వచ్చితీరుతుందని, ఈ విషయంలో నవంబరులో ప్రకటన వెలువడగలదని బ్రహ్మానందరెడ్డిగారు మొన్ననే చెప్పారు. అందువల్ల మరికొంతకాలం ఓపికవడదాం. ముఖ్యమంత్రి మాటపుద గౌరవంవుంచుదాం. వారికి కేంద్రంచేత అంగీకరింపజేయడం సాధ్యంకానప్పుడు, వారూ అశక్తులైనప్పుడు కర్తవ్యాన్ని గూర్చి ఆలోచించుకుందాం. రాబోయేది ఎన్నికలుకాబట్టి, వారు మనవద్దకు రాకతప్పదు. అందువల్ల ఆమృతరావుగారు ప్రాయోపవేశాన్ని కొనసాగించడం తగదు. అనలు ఇలాంటినమస్యలకు నిరాహారదీక్షలవంటివద్ధతులు మంచిదికాదని మా అభిప్రాయం. దీటికిమాటికి, చిన్న దానికి పెద్ద దానికి నిరాహారదీక్షలకు పూనుకోవడంవల్ల, ఆ అస్త్రం అవలక్షమైపోతున్నదని, శక్తిహీనమైపోతున్నదని, విలువలేనిదైపోతున్నదని మా అభిప్రాయం. గాంధేయుడైన అమృతరావుగారు ఈ సూక్ష్మాన్నిగూడా గమనించవలసివుంటుంది.

పొరారో ఇంకా అమలుజరగలేదు. అందువల్ల విశాఖకు తొందరపెట్టలేము, దబ్బుకొరత తీవ్రంగావుంది. అదీ కాదనలేము. కాని ఐదవ ఉక్కుఫ్యాక్టరీ నెలకొల్పేటప్పుడు ఆంధ్రకు అన్యాయంచేయవద్దని మాత్రం కేంద్రప్రభుత్వాన్ని ఇప్పుడు కోరుతున్నాము.

— —

ఘోరం! దారుణం!!

ఇంతవరకు జరుగుతున్న రైలుప్రమాదాలు వేరు; మొన్న మాంఘీర్ సమీపంలో లఖిసరాయ్‌స్టేషన్‌లో జరిగిన ప్రమాదం వేరు. రైలు పడిపోవడం, కొందరు దావడం మామూలు. కాని మొన్నజరిగింది అసాధారణమైనది, ఘోరమైనది, దారుణమైనది.

ఏదో దశరావుత్సవానికి పోవుటకు కొన్ని వేలమంది జనం లఖిసెరాయ్‌స్టేషన్‌లో నిల్చివున్న ఒక ప్యాసింజరు బండిని ప్లాట్‌ఫారంమీదనుండి కాకుండ, తప్పు మార్గాన, రైల్వేలైనుమీదనుండి ఎక్కుటకు ప్రయత్నిస్తుండినారట. ఇంతలో మిధిల ఎక్స్‌ప్రెస్ అతివేగంగా వారిమీద నుండి దూసుకుపోయింది; 32 మంది చచ్చారు; ఎన్ని వందలమంది గాయపడినారో తెలియదు. అర్ధరాత్రి, గాడాంధకారం, ఎక్స్‌ప్రెస్ వస్తున్నదనితెలియదు; వస్తున్నా కనవడదు; అన్నిటికంటే ఆయాత్రీకులంతా వరద్యానంలో వున్నారు; వుత్తవుణ్యానికి ప్రాణాలు కోల్పోయారు. ఈవార్త హృదయాలను కలచివేసింది.

ఇది ఎవరితప్పు అనే ప్రశ్నలేదు. యాత్రీకులనే పొరపాటు. వారంతా వల్లజనం, అమాయకులు,అతురతకొద్దీ అడ్డదుడ్డంగా రైలు ఎక్కుటకు ప్రయత్నిస్తున్నవారు. వారు ఒకరుకాదు, యిద్దరు కాదు, వందలు వేలమంది. ఎంతదూరంనుండైనా వచ్చేరైలుకు ఆగుంపు కనవడకుండా వుండేవీలులేదు; స్టేషన్‌అధికారులకు వీరి రద్దీ తెలియకుండావుండే అవకాశంలేదు. స్టేషన్‌మాస్టరు యాత్రీకులు రైలుమీద నుండి వైదొలగేవరకు ఎక్స్‌ప్రెస్‌ను ఆపివుండవచ్చు;లేక ఎక్స్‌ప్రెస్ డ్రైవరు జనాన్నిదూది నిలిపివుండవచ్చు. కాని యిరువురూ ఆ ప్రయత్నం చేయలేదు; చేయాలనుకోలేదు. ఉద్యోగ ధర్మంగా కాకపోయినా, మానవకారుణ్యాభావంతో నైనా వీరు యీ చర్యలు తీసుకొనివుండవచ్చు. కాని వారికి ఆ సద్బుద్ధి కలుగలేదు; వీరి జీవానికి అమాయకులైన స్త్రీలు, వురుషులు, పిల్లలు యెందరో ఆహుతైనారు. వారి కుటుంబాలు అల్లాడిపోతున్నవి.

కేవలం ఒక సంఘాన్ని నియమించి విచారణ జరిపిస్తే ప్రయోజనంలేదు. చనిపోయినవారికి, క్షతగాత్రులకు పరిహారం చెల్లించినంతమాత్రాన సరిపోదు. ఈ ప్రమాదం భారత రైల్వేశాఖకు తీరని కళంకం; మాయనిమచ్చ. సమర్థుడైన మంత్రి శ్రీ పాటిల్ రాజీనామా యివ్వబనిలేదు; వారు ఈ దుస్సంఘటన విషయంలో తీసుకునేచర్య, భవిష్యత్తులో యిలాంటి ఘోరప్రమాదాలను నివారించేదిగా వుండాలె; నివార్యమైన ప్రమాదాల విషయంలోకూడా వుపేక్షవహించే రైల్వేవుద్యోగులకు గుండెదడ కల్గించేదిగా వుండాల వారు వీపుచేయబోతారో మాద్దాం.

లఖిసెరాయ్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులకు; వారి కుటుంబాలకు మా సానుభూతి తెలియజేస్తున్నాము.

— —

పంజాబ్, హరియానా ముఖ్యమంత్రులు

నవంబరు 1 తేది అవతరించబోతున్న పంజాబ్, హరియానా రాష్ట్రాలకు ముఖ్యమంత్రులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

పంజాబ్‌కు శ్రీ గియాని గురుముఖ్ సింగ్ ముసాఫిర్; హరియానాకు శ్రీ బి. డి. శర్మ యెన్నుకోబడినారు.

కొత్తరాష్ట్రాలకు ఈ ఏకగ్రీవ ఎన్నిక ఒక శుభసూచకమే.

— —

ఎన్నికల వార్తావళి

★ మేనిఫెస్టోల మోజులోపడి ఓట్లువేసే జనం వున్నారా?

★ కేరళలో జరిగిన సర్దుబాటు బెంగాల్‌లో బెడిసికొట్టింది!

పార్టీల మేనిఫెస్టోలమీసి ఓట్లువడేసే జనం మనదేశంలో వున్నారా? అవిధంగా పార్టీల కారతమ్యాలను వేరుచేసి లెక్కా దార ప్రకారం కొరిచేస్తాయిక మనదేశ జనాధాయింకా రాలేదు. కనుక ఎన్నికల ముందు "పార్టీల మేనిఫెస్టోలు" అనేవి కేవలం సాంకేతిక దిష్టిబొమ్మలుగానే వుండిపోవల్సివస్తున్నవి. అందువల్ల కెవ్వకమ్యూనిస్టుపార్టీవారు విడుదలచేసిన మేనిఫెస్టోను దుర్భిణీలోపెట్టి చర్చించాల్సిన అవసరం లేదు. అందరూ అనుకొన్నట్లుగానే కెవ్వకమ్యూనిస్టుపార్టీ తన సహజ సినాదాలనే విన్పించింది.

ఇండో చైనాలు సఖ్యతగా వుండాలని; అసియా ఐండ స్వాతంత్ర్యంద్వష్టా ఇండియా చైనాలు తమ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని; అట్లనే ఇండియా పాకిస్తాన్‌లు స్నేహంగా మెలగాలని; ఇండియా చైనాలమధ్య వొక సదవగాహన యేర్పడి వొక 'యాంటీ అమెరికన్ వ్యాంట్' వంటిది యేర్పడాలని అపార్టీ తన ఎన్నికల ప్రణాళికలో కోరింది.

చైనాతో సఖ్యతగా వుండాలంటే అర్థం ఏమిటొమరి? ఇప్పుడు వారితో విరోధంగా వుండాలని ఎవరనుకొంటారు? అనలు విరోధానికి కారకులెవరు? 'యాంటీ అమెరికన్ వ్రంట్' అని లేవదీయడానికి అమెరికా చేసిన పాపమేమిటి? చైనా-రష్యాలు చేసిన పుణ్యమేమిటి? ఏమైనా ఎన్నికల మానిఫెస్టోలో తన నిజమైనరంగును దాచిపుచ్చకుండా 'చైనాభక్తి'ని బయటపడేసినందుకు కె. క. పా. వారిని అభినందించాల్సి వుంటుంది. ప్రజాస్వామ్యంలో ఏపార్టీ నమ్మకాలు ఆపార్టీవేగదా. ప్రశ్నించడానికి మనం ఎవరం? కాని హర్షించేది, గర్హించేది ప్రజలు. కాముకన్న యితరుల నందర్నీ అమెరికా పిజంట్లకిందవే లెక్కగట్టింది ఈ చైనాపిజంటు!

కేరళలో ఏడు ప్రతిపక్షపార్టీలవారు కల్సి కూడబలుక్కుని వొక ఐక్య సంఘటనగా యేర్పడి సీట్లు పంచుకోవడం దాదాపుగా జరిగిపోయింది. కొంచెం బెడగం ఎక్కువగానేవున్న కెవ్వకమ్యూనిస్టులు యితర పార్టీలతో సర్దుబాట్లు చేసుకోవడం కనకు లాభసాటి బేరమనే అనుకొన్నది. ముందు 65 సీట్లకు బేరంపెట్టి, కడకు 62 సీట్లకు వొప్పుకున్నది.

7 పార్టీలవారూ ఎర్నాకులం హోటల్లో కలిసి సీట్లవంవకం చేసుకొన్న వివరాలివి. కేరళ అసెంబ్లీ స్థానాలు మొత్తం 133. అందులో యివ్వడు 125 సీట్లకు సంబంధించిందిమాత్రమే నిర్ణయాలు చేసుకుని మిగతా 8 సీట్లనుగురించి తర్వాత నిర్ణయించుకోవచ్చునని వాయిదా వేసుకొన్నారు. అట్లనే 18 లోకసభ సీట్లనుగురించికూడా తర్వాతే (నవంబరు 12 తేదిన) నిర్ణయించుకోవచ్చుననుకొన్నారు. కెవ్వక. పార్టీ-62 సీట్లు; కై. క. పా.-24; సం. సో. పా.-25; ముస్లింలీగ్-15; రి. సో. పా.-3; మిగతా చిల్లరపార్టీలు-2 ఇవీ సీట్ల పంపకాల వివరాలు.

ఇక 'కేరళ కాంగ్రెస్' పార్టీవారు ఎటూగాకుండా మధ్యలో వూగులాడుతున్నారు. ఇక అనలు కాంగ్రెస్‌వారున్నారు. ఈ అనలు కాంగ్రెస్‌వారిని వొడగొట్టాలనే పిల్ల వధకం అంతా!

—కొరవ 12 పేజీలో

PHILIPS

ఫిలిప్స్ ***

***"బహదూరు"

ట్రాన్సిస్టర్ రేడియో

రూ. 125 మాత్రము

ఇతర టార్సులు యక్స్‌ట్రా



సంగీతము – వార్తలు ఎచ్చటున్నా వినండి ఫిలిప్స్ దూరాన్ని చేరదీస్తుంది.

సాయినాథ్ అండ్ కో, నెల్లూరు

Tel :: 78.

ఏకలక్ష్యంతో, భిన్నపద్ధతులతో జరిగిన మూడు సభలు

ఢిల్లీసభ సమాలోచనలు ప్రపంచ రాజకీయాలను ప్రభావితం చేయగలవు

ఉత్కృష్ట మానవధర్మవాది, అలీన విధానబ్రహ్మ, మనకత్యంత నన్నిహితుడు అయిన మార్షల్ టిటో మహోశయునికి దేశమంతా స్వాగతం పల్కింది. అరబ్ రిపబ్లిక్‌నేత, సూయజ్ మహావీరనాయకుడు కాయిని అయనతోపాటుగా అత్యాదరంతో మన ప్రజలంతా ఆహ్వానించారు. వీరుభయులు మన ప్రధానితో కలిసి 'ప్రపంచ ప్రదక్షిణం'చేసి మంచిచెడ్డలు వితర్కించి, ముగ్గురు కలిసి మున్ముందు గావించవలసిన ప్రాపంచిక కార్యకలాపంపై కూడ బలుకుకుంటారు.

మన రాజ్యాలుమూడు కూడలివంటి ప్రదేశాలలో వున్నవి. భౌగోళికంగా, రాజకీయంగా ఇవి ప్రధానమైన క్షేత్రాలను అవరించివున్నవి. వీటి ప్రాధాన్యం మిలిటరీ శక్తిలోగాదు; ఆర్థిక స్తోమతలోగాదు. అగ్రరాజ్యాలముందు ఆ అంశాలలో యివి చాల బడుగురాజ్యాలనవలసినదే. ఐనప్పటికిని వీటి కొన్ని నైతిక మూల్యములకివి అటువట్టులై వున్నవిగనుక వీటి కలయిక – దీర్ఘాలోచనలు ప్రపంచ రాజకీయాలను ప్రభావితం చేయగలవు. అవిధంగా మన యీ సభకు ప్రాధాన్యం ఎంతోవున్నది.

వీటిలో ఈ నైతిక మూల్యములు?

ఒకటి: ఒక కోవకు చెందివుండి, అకోవయందు మార్పు లేకుండానే స్వతంత్ర దృక్పథాన్ని అవలంబించి, సంస్కారంతో కూడిన ప్రవర్తన గలదని ప్రసిద్ధికెక్కినది టిటోసీమ.

రెండు: పెద్ద-చిన్న రాజ్యాల దొంగ పోటును ఒంటరిగా ఎదిరించి, ముఖ్యమైన ఒక జలరాశిగల రాదారిని చేబట్టి సమర్థవంతంగా నడిపిస్తూ అంతర్జాతీయఖ్యాతిని గడించినది నాజర్‌సీమ. అంతేగాదు, సోవియట్ రష్యాతో పొత్తుగల్గివుండికూడా ఆ సీమ 'స్వదేశీరహస్యాన్ని' నిర్దాక్షిణ్యంగా అణదివేసి, కేవలం దాతీయమైన, స్వల్పమైన సోషలిస్టు పంథాను అవలంబించినది.

మూడు: ఇది మనసంగతి. వరసగా అనేక జనరల్ ఎన్నికలను జయప్రదంగా జరిపింది, కుడి-ఎడమలను తూకానే నడిపించుకుంటూ ప్రజాస్వామిక సోషలిజం అనే మార్గానికి ఆప్యాసియా లో అదర్శక్షేత్రంగా, కీ. శే. నెహ్రూ నాయకత్వాన, మనసీమ రూపొందడానికి నిరంతరాయంగా ప్రయత్నించింది. అలీన విధానం మన ప్రావిడెంటీది. నేటికీ ఈ రెండంశాలను మన వరిపాలకులు జాగ్రత్తగా కాపాడుకుంటూనే వస్తున్నారు.

ఇందులో టిటో సీమ మనకు మరింత సమీపంగా వస్తున్నది. వరిపాలకులుగా యుగొస్లావియా కమ్యూనిస్టులు రాణించారు; ఇకపైన వారు దేశానికి నాయకులుగా, హితైషులుగామాత్రమే వుండవలెనని సంకల్పించారు. కమ్యూ

ప్రజాశక్తి లోక్‌సంచారి

నిజంలో యింత సంస్కరణ వస్తుందని యెవ్వరనుకోలేదు. ఒక యుగొస్లావియా నేత, జీలాస్ నామధేయుడు కొత్తవర్గాలందయిందని కమ్యూనిస్టు నామాన్ని దిత్తింది లోకానికి చూపినాడు. అయన తొందరపడినాడని విజ్ఞులైన సహచరులు భావించారు. అయన భావాలను సాదరంగా టిటో బృందం అప్పుడు మన్నించలేదు. కాని, ప్రస్తుతం యుగొస్లావియా అమలుజరిపే విశాల ప్రజాపథకం నెగ్గితే జీలాస్ ఎత్తిచూపిన కొత్తవర్గాల దృశ్యంలో మాత్రు రాకతవ్వదు.

టిటో వైఖరికిదు నేడో రేపో, ఎర్రటి ప్రపంచంలో ప్రజాస్వామిక విప్లవం ఏదో విధాన రాకతప్పదు. టిటో దారినిబట్టి నడిస్తే ఆ విప్లవం సౌమ్యతమంగా నడుస్తుంది.

టిటోవలె అరబ్బీ ప్రపంచంలో నాజర్ రూపొందిన పిదప టర్కీ-ఈరాన్ సీమలతోకలిసి కుట్రపన్ని కాశ్మీర్‌పై కొత్త ఎత్తుగడతో రావలెనని ప్రయత్నించే యానయంలో, ఇస్లామిక్ బ్లాక్ అనగా ముస్లిం రాజ్యాలమూకను యేర్పాటు జేయడానికి గట్టిగా నిరాకరించిన అరబ్ రిపబ్లిక్ నియంత మన సీమలో విడిదిసేయడం ఎంతటి ప్రాముఖ్యంగల విషయమో యోచించండి.

ఈ మనమాడు రాజ్యాలు విభిన్నమైన వద్ధతులద్వారా ఏకలక్ష్యాన్ని సాధిస్తున్నవి. ఇదికూడా గమనింపదగిన విషయం. ఎవరి వద్ధతులు వారివే. ఒకర్నొకరు అదరింపు బెదరింపుతూ, లక్ష్యాన్ని విస్మరించకుండా, కలసికట్టుగా పోతున్నారు.

ఈ కలిసికట్టు నడకవలన లోకానికేమి ప్రయోజనమంటారా? నీటానికి, ఇదే లోకానికివ్వడు శాంతిభిక్ష పెట్టేది. ఎందుకంటే అగ్రరాజ్యాలనేవి ఒక రాగానకలవు మానేట్టులేవు ఈ అలీన విధానం ప్రబలి నైతికంగా లోకంలో ఉన్నాయి ప్రబలితే, అగ్రరాజ్యాలు కొమ్మదిగి రాకతప్పదు.

అగ్రరాజ్యాలలో ఏది ఏవిధమైన విజ్ఞప్తి చేసినా లోకం నంశయించే ఈ నమయంలో, అలీన విధాన ప్రభావం ఇంతోటికంగా పెంపుజెంది, ఒక నవ్యమైన మార్గానుసరణకు లోకమంతా అంగీకరించే వంతా ఒకటి తయారు కాగలదు.

స్వతంత్రమైన మార్గాన్ని లోకానికి నిర్భయంగా చూపగలశక్తి ఒకటి లోకానికవసరం. ఆ అవసరాన్ని ఈ రాజ్యత్రయం పూర్తి చేయవచ్చునుకాని ఒక మడతపేటి అడ్డం వస్తుంది.

ఈ రాజ్యాలనీతి అలీనమైనదేగాని, పిటి మొగ్గు ఎటుదిరిగీ ఎర్రటి సీమలవైపు వుంటుందనే అపవాదు లేకపోలేదు. ఇది కేవలం అపోహకావచ్చును. అయినా దీనిని తొలగించేకృషి ముఖ్యం.

• • •

మన ఈనభ జరిగే నమయంలోనే మణిలానభ జరుగుతున్నది అది 'అమెరికన్' రాజ్యాల చర్చావేదిక.

మాస్కోలో 'రష్యన్' రాజ్యాలవేదిక మరొకటి చర్చలు సాగిస్తున్నది.

ఐతే సంపూర్ణంగా మణిలా రాజ్యాలన్నీ అమెరికా ఆధీనాలుకావు; మాస్కో లో కూడిన రాజ్యాలూ అంతే.

ఉదా: చైనాను ఖండించడానికి మిగిలిన ఎర్రటి రాజ్యాలతోబాటు రుమేనియా సిద్ధంకాలేదు. ఇదివరకు పోలాండు సైతం అప్పే వుండెనుగాని, దువ్వగా – దువ్వగా యివ్వటికి చైనా విషయంలో పోలాండ్ రష్యాదారి త్రొక్కింది.

అవట్లా వుండనీయండి. ఈమూడు నభలలో నమావాంశం ఒకటి వున్నది: పిలిస్తాం.

ఇందులో ముగ్గురిలక్ష్యం ఒకటే. పద్ధతులు భిన్నం. ఎట్లంటారా?

తన స్తోమతను, బలగాన్ని మరొక

—కొరవ 12వ పేజీలో

భారం... భారం...

దేశద్రిమ్మరి

* విద్యార్థుల హితైషులు. ఈ దుష్ప రిణామం రాకుండాచూడాలె!
* సాక్షాత్తు పెద్దలనేవారు చేసేపనీ?
* ఈ రాజ్యంలో లాభం పొందనలసిన వాడెవడు? పొందేవాడెవడు?

విద్యార్థులకిది పరీక్షానమయం. వారితో చల్లగా, మిల్లగా మాట్లాడి, మున్ముందు కదలక-మెదలక కదువరులనేవారు పాఠశాలల్లో, కళాశాలల్లో వుండేటట్లు పెద్దలంతాకలిసి ప్లాన్‌వేస్తున్నారు. ఇట్టి విషమ పరిస్థితి విద్యార్థుల, విద్యార్థినుల న్యాయంకశాపరాధం.

ప్రధానమంత్రి, వైస్‌ఛాన్సలర్లువగైరాల వద్దకువెళ్ళి కారుణ్యాన్ని అర్థిస్తే ప్రయోజనంవుండే పరిస్థితిదాటింది. పోలీస్ జనరల్ లంతాకలిసి విద్యార్థుల అల్లరిసి, దానిని ప్రోత్సహించే దాతులవారిసి, దానినిఆపలేని విద్యాలయాధికారులను–అందరి పరిస్థితిని పరిశీలించి తగుచర్య తీసుకునే వరకూవచ్చింది. ఐతే-గియితే, వైస్‌ఛాన్సలర్లు-పోలీస్‌పెద్దలు రాజీపడతారు. ఉభయులుకలిసి విద్యార్థుల నెదుర్కుంటారు.

విద్యాలయాలలో (విశ్వవిద్యాలయాలతో అరంభించి) సెక్యూరిటీఫోర్స్ వుంటుందట–రైశ్వేలోవున్నట్లు! దీని భావమేమో చదువరులైన మన యువజనులకు బోధపడిందా?

కావున, విద్యార్థులలోని దావుకులు, నాయకులు, బుద్ధిమంతులు, ధీశాలురుకలిసి న్యాయంగా క్రమశిక్షణతో వునుకునే పథకం వేసుకుని, కమవే ఈవిద్యాలయాలనే భావనతో మెలిగితే వారికి, దేశానికి మేలవుతుంది.

లేనట్లయితే పోలీస్‌స్టేషన్లలో కె. డి. లిస్టులోకి విద్యార్థులలో అనేకమంది ఎక్కకతవ్వదు. కె. డి (K.D.) అనగా Known Defaulter. లోగడ తప్పు జేసినట్లుతెలిసినవ్యక్తి. ఆంగ్లంలో ఈవర్ణన వీమంతభయంకరంగాలేదు.కానితెలుగులో, దేశభాషలలో కె. డి. అని వలికేనంకి, దానికొక వివరీతార్థం స్ఫురిస్తుంది. పెద్ద నిందావాచకం అవుతున్నది.

అందువలన, విద్యార్థుల హితైషులుగా నందరించేవారంతా ఇట్టి దుష్పరిణామం రాకుండా చూడవలెను. ఈప్రయత్నంలో అందరం వారికి తోడ్పడవలెను. ఎందుకంటే మనపిల్లలు చెడ్డవారనిపించుకుంటే మనకు గౌరవమా?

భావిపౌరులకీగతి వట్టడం దేశగౌరవానికి శోభాయమానమా?

కావున అంతాకలిసి పెందలకడనే మేల్కొనండి!

• • •

ఆగౌరవ అట్టాపుంటే, ఈపరిణామం గమనించండి. మనం పీడితశకు ప్రయాణిస్తున్నామో? సోషలిజం అనిబపిస్తే అన్ని దోషాలనూ అది మప్పివేస్తుందా!

అహింసా పరమోధర్మః అని బుద్ధుని తర్వాత ప్రవచించిన మహాత్ముని దేశంలో పెద్దలనబడేవారి దృష్టాంతాన్ననుసరించి (ఇది రాష్ట్రపతి వాక్యం) పిన్నలైనవారు అవరిమితమైన హింసాకాండకు పూనుకుంటే దానినేవిధంగా ఎదుర్కొనడమనే ఆలోచనలుజరిగి కడకు పరిస్థితి పోలీస్ పెద్దలవరమైపోయిన నంగతి యింతకు ముందేగదా చర్చించినాము!

ఇప్పుడు పెద్దనబడేవారుకాదు, పెద్దలే సాక్షాత్తూ చేసేపనిచూడండి. నిరాడంబరం వైభవవిరోధం మహాత్ముని ప్రబోధం. దానినికూడా మనం గంగలో కలుపుతున్నాము.

మన వైభవవిరోధి సూచించిన కార్యక్రమాన్ని వీసీమ అధికారపూర్వకంగా

—కొరవ 11 వ పేజీలో

కొడవలూరు గ్రామ పంచాయతి
టెండరు నోటీసు

ఈ దిగువ వుదహరించబడిన వంచాయతి పనులకు సీలు చేయబడిన టెండర్లు 4-11-66 తేదిన సాయంత్రము 4 గంటల వరకు పంచాయతి ఆఫీసులో యెగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే తీసుకొనబడును. అదేరోజున సాయంత్రము 4-30 గంటలకు నదరు టెండర్లు హాజరైన టెండర్లదారుల సమక్షములో తెరువబడును. ప్రతి టెండరుదారు నమోదుపరచిన డిపాజిట్టును ఆఫీసులో చెల్లింది రశీదు పొంది టెండరుకు జతపరచవలెను. యితర విషయములు పంచాయతి ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

పనివివరము:	యెస్టిమేటు మొత్తము	కట్టవలసిన డిపాజిట్టు
(1) ఈశ్వర దేవాలయం వద్దనుండి లోను మిల్లు వరకు మట్టిరోడ్డు వేయుట.	రూ. 5000/-	రూ. 250/-
(2) యానాదినంగంలోని బావికి ర్రైనేజికట్టుట	రూ. 700/-	రూ. 35/-
(3) వి. ఎం. గారిరోడ్డుకు మెటలింగు వేయుట	రూ. 4000/-	రూ. 200/-
(4) వి. ఎం. గారి పీడికి తారురోడ్డు వేయుట	రూ. 2500/-	రూ. 125/-

—యం. వెంకటేశ్వరులు,
యెగ్జిక్యూటివ్ ఆఫీసరు - గ్రామపంచాయతి - కొడవలూరు.

కాకినాడ మునసబు మేజస్ట్రేటువారి కోర్టులో

O. S. No. 116 of 1953. E. P. No. 27 of 1966.

నిమ్మకాయల చంద్రమ్మ ... ... —వాది.

బోగి తాతయ్య వగైరాలు ఐదుమంది - చంద్రపు లోవరాజు - సాకిడ - కాకినాడ. —వ్యతిరేకులు.

ఈ నెంబరు డిక్రీదారీయున్నూ, O. S. నెం. 140/53 రు డిక్రీదారీయున్నూ రాబట్టుకొనుటకుగాను తామినుదారు తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తులు పై కోర్టువారివల్ల 15-11-66 తేది పగలు 11 గంటల లగాయతు యాలము చేయబడును. కావలసినవారు వచ్చి పాడుకోవచ్చును. వివరములు వాది అడ్వకేటుగారి ఆఫీసులో తెల్సుకోవచ్చును.

షెడ్యూలు:- తూర్పు గోదావరిజిల్లా, కాకినాడ తాలూకా, శలపాక గ్రామము తాలూకు తిరాయితీ వల్లం భూములు వివరము:-

(1) సర్వే నెం. 161/1 రు పూరా యు 3-40 సెంట్లు.
(2) సర్వే నెం. 152/1 రు పూరా యు 3-56 సెంట్లు.

తణుకువాడ గ్రామం తాలూకు భూముల వివరము.

(3) సర్వే నెం. 318/1-A రు యు 2-73 సెంట్లు.
(4) సర్వే నెం. 318/2 రు యు 0-83 సెంట్లు.
(5) సర్వే నెం. 317 రు యు 2-78 సెంట్లు.
(6) సర్వే నెం. 316 రు యు 4-62 సెంట్లు.

—మొత్తం యు 17-92 సెంట్లు. అందలి యావత్తు ఫలవృక్షములు వగైరాలు సహా యీయాలము కాబడును.

వాదిమ్మతు రూ. 17,920/- లు. అమీవాకిమ్మతు యా. 6285/- లు.

—మండవిల్లి సత్యనారాయణ - వాది అడ్వకేటు.



రైతు లోకం

కోడిలాభం కోటిలాభం-

ఈ గృహిణి రోజుకు 60 రూపాయలు సంపాదిస్తుంది!

కొన్ని నెలల్రింద నేను క్రొత్తఢిల్లీలో ఒక గృహిణిని కలుసుకున్నాను. ఆమె తన ఇంటిపెరట్లో కోళ్లను పెంచుతున్నది. అవిధంగా ఆమె రోజుకు అరవైరూపాయలు సంపాదిస్తున్నది. అంటే నెలకు 1800 రూపాయలు!!

ఆ గృహిణి పేరు శ్రీమతి దుర్గా మాళవ్యా. ఆమె-"అధికసంఖ్యలో కోళ్లను పెంచడం ఏమంత సులభంకాదు. అయినా నేను యిందుకోసం పడ్డకష్టానికి తగిన ఫలితం లభించింది. మామూలుగా వేసవిలో నా కోళ్ళనుండి రోజుకు 60 రూపాయల రాబడి వస్తుంది. శీతాకాలంలో రోజుకు 80 రూపాయలు వస్తాయి!" అన్నారామె-తన యింటివెనకవున్న కోళ్ళ గృహంలో-ఈగలు రాకుండా మందును చల్లుతూ-

దుర్గా మాళవ్యా మూడేళ్ళక్రింద కోళ్లను పెంచడం ప్రారంభించింది. అప్పుడామెవద్ద కొన్నికోళ్ళే వుండేవి. క్రమంగా ఆ కోళ్ళ సంఖ్య పెరిగింది. ఇప్పుడామెవద్ద 2000 కోళ్ళున్నాయి. గ్రుడ్లకోసం 600 పెట్టలు, కోడిపిల్లలకోసం 200 పెట్టలు-కాక కోడిపిల్లలు-అన్నీకలిసి 2000 వున్నాయి.

ఆ కోళ్ళగృహమంతా దాలాశుభ్రంగా కనుపించింది. కనుకనే ఆమె కోళ్ళ పెంపకం యింత లాభసాటిగావుంది. కోళ్ళ గూళ్ళన్నీకూడా బాగా గాలి వెలుతురూ కలిగి విశాలంగావున్నాయి. కోళ్ల తిరగడానికి, కూచోడానికి, తిండితినడానికి, నీరు త్రాగడానికి యేర్పాట్లున్నాయి.

శ్రీమతి మాళవ్యా "డీప్ లిట్టర్" పద్ధతిని అనుసరిస్తుంది. ఆరు నెలలకొకసారి ఆమె "లిట్టర్" నిమిత్తం వేసిన ఊక వగైరానంతా మారుస్తుంది. ఈ కోళ్ళ గూళ్ళలో క్రిమికీటకాలేవీ చేరకుండా ఆమె రోజూ మందు చల్లుతుంది.

రాణెట్ (కొక్కెడి) తెగులు, కోళ్ళ మహారి-రాకుండా తన కోళ్ళన్నిటికీ టీకాలువేయించింది శ్రీమతి మాళవ్యా- "ఒక్కోకోడికి టీకాలు వేయించడానికి కేవలం తొమ్మిది పైసలు ఖర్చవుతుంది. అలాంటప్పుడు టీకాలు వేయించకపోవడం తెలివితక్కువ"-అంటుంది ఆమె.

సరయిన ఆహారమూ, శాస్త్రీయమైన పోషణ బలే మంచి ఫలితాల నిచ్చాయి. ఒక కోళ్ళ శాస్త్రజ్ఞుడు చెప్పినప్రకారం దుర్గా మాళవ్యా తన కోళ్ళకు ఆహారం పెడుతుంది. కోళ్ళకు జబ్బులేమీరాకుండా వుండాలని ఆమె వాటితిండిలో 'యాంటి బయాటిక్' మందులను కలుపుతుంది. కోళ్ళ గూళ్ళచుట్టుపక్కల ఆమె ఆకుకూరల మొక్కలను పెంచుతుంది. ఈ ఆకుకూరలు కోళ్ళ తిండికి వుపయోగిస్తాయి. కోళ్ళ పెంటంతా యీ ఆకుకూరల

—కొరవ 8 వ పేజీలో

ఆదవాని సబ్ జడ్జిగారి కోర్టులో

O. S. No. 8 of 1965. E. P. No. 10 of 1966.

కె. గోవిందరెడ్డి - సాకిన - కౌతాళము - ఆదవాని తాలూకా —వాది.

మల్లికార్జునరెడ్డి S/o నరసరెడ్డి - యల్లార్తి - ఆలూరుతాలూకా— జె. డెట్టరు.

వేలము ప్రకటన:- పై నెంబరులోని డిక్రీహోల్డరు తనయొక్క డిక్రీ మొత్తము రాబట్టుకొనుటకు ప్రతివాది యొక్క స్థావరాస్తులు సదరు షెడ్యూలు దాఖలా యింటిని పై కోర్టువారు 5-12-66 తేదిన పగలు 11 గంటలకు బహిరంగముగా యీలము వేయబడును. వలయువారు వచ్చి యీలములో పాల్గొనవచ్చును.

షెడ్యూలు:- కర్నూలు రి. డి. ఆలూరు సబ్ రి. డి. కు చేరిన యల్లార్తి గ్రామములోని ప్రతివాది యొక్క భూములు వివరము:-

వ. నెం.	స. నె.	విస్తీర్ణం	తరము.	వివరము.
(3)	405	య 5-50 ట్లు,	రు. 9-31 పై.	గవర్నమెంటుమెట్ట.
(4)	406	య 9-61 ట్లు,	రు. 16-25 పై.	డిటో
(5)	407	య 3-20 ట్లు,	రు. 5-37 పై.	డిటో
(6)	408	య 4-62 ట్లు,	రు. 7-81 పై.	డిటో

—ఆర్. యం. మరెగౌడ - వాది అడ్వకేటు - ఆదవాని.

'బంద్' లు : కమ్యూనిస్టుల వ్యూహాలు

వారికికావలసింది ధరలు తగ్గడంకాదు- దేశంలో సంక్షోభం, కల్లోలం!

శ్రీ జి. సి. కొండయ్యా
ఎం. ఎల్. ఏ.

(గతవారం శేషం)

కమ్యూనిస్టుపార్టీలు ఏ దేశంలోవున్నా వాటిధ్యేయం, విశ్వాసం ఒక్కటే. ఇదో అంతర్జాతీయవుద్యమం. దీనికి ఒక తత్వశాస్త్రం, సిద్ధాంతం, ఆదర్శం, కార్యక్రమం వున్నవి. ఇదిరహస్యమేమీకాదు. 'ఏ'నుండి 'జడ్'వరకు వారి సారస్వతంలో ప్రతిమాటా ఈ ధ్యేయమును ధ్వనింపచేస్తుంటుంది. కమ్యూనిస్టుపార్టీ అధికారమునకు వస్తే తప్ప మానవజాతికి విముక్తిలేదని ఆపార్టీ నమ్మకం. ఇది వూహకాదుసుమా, నమ్మకం! కమ్యూనిస్టుపార్టీ అధికారమునకురావడంఅంటే - శ్రామికవర్గం అధికారమునకురావడం అని వారు అర్థంచెప్పుతారు. అధికారమునకురావడానికి ఏమార్గం అనుసరించినా తప్పులేదని నమ్మటమే కాకుండా, అధికారం హింసాయుతవిప్లవం ద్వారానే సాధ్యమవుతుందని వారు సిద్ధాంతీకరించారు. మానవసమాజమంతా వర్గరహితంచేసేబాధ్యత చరిత్ర తమపై వుంచినదని; కావున తమ వుద్యమానికి సరిహద్దులు, ఒకదేశంఅంటూ వుండవని, వారి సిద్ధాంతం, ధ్యేయం. విశాలప్రపంచంలోని మానవజాతిఅంతా ఒకటేనని వారు విశ్వసిస్తున్నారు.

అధికారమునకు ఏట్టిపద్ధతులు అనుసరిస్తారో వూహిత వ్యాఖ్యానాలు చెయ్యనక్కరలేకుండానే అర్థశతాబ్దచరిత్రలో వారు వివిధదేశాలలో ఏట్టిపద్ధతులు అనుసరించారో అందరికీతెలిసేవున్నది. అధికారమునకు వచ్చినతర్వాత ఏట్టివరిపాలనను నెలకొల్పుతారో అనే విషయం రహస్యమూకాదు; వివాదరహితం కూడాను. చైనానుండి జకోస్లోవాకియావరకూ కమ్యూనిస్టుల అధ్వర్యంలో నెలకొన్నప్రభుత్వాలే యిందుకు సాక్ష్యం. అన్ని కమ్యూనిస్టుదేశాలలోనూ కమ్యూనిస్టుపార్టీ నియంతృత్వం నెలకొన్నవిషయం, వారి సిద్ధాంత విశ్వాసంప్రకారం రాజ్యంచేసేహక్కు ఆ ఒక్కపార్టీ గుత్తహక్కేకాకుండా, ప్రశ్నించే అవకాశం కూడా ప్రజలకు లేకుండా చెయ్యటం రహస్యమేమీకాదు. అల్లాగే సోషలిజం, సమష్టిఅనుభవంపేరుతో సమాజసంపదసర్వస్వం ప్రభుత్వం స్వాధీనముచేసుకుని, పార్టీ సంపదకు గుత్తయజమాని అయిపోవడం, ఇదంతా మానవ విముక్తికొరకు చరిత్ర తమచేత చేయిస్తుందని వారునమ్మటం వూహాజనితంకాదు, నగ్నసత్యం. ఈ ఆశయాలను అధికారమునకువచ్చినదేశాలలో అమలు జరిపారు. తాము అధికారమునకువస్తే ఏమి జరుగుతుందో వారి చరిత్ర, చహారా నగ్నంగా, చర్విత చర్వణంగా చిత్రిస్తూంది.

భారతదేశంలో కమ్యూనిస్టుపార్టీకి మువ్వదిసంవత్సరాలకు పైబడిన చరిత్ర వున్నది. స్వాతంత్ర్య పోరాటంలోనూ, తర్వాత నేటివరకూ అంతర్జాతీయ కమ్యూనిస్టువుద్యమంలో ఇదో ఖచ్చితమైన భాగమని రుజువుచేసుకొనను అనేక క్లిష్టసమయాలలో అది అనుసరించినవైఖరి విస్పష్టంచేసింది. 1935 లో, 1942 లో, 1948 నుండి 1951 వరకూ, తర్వాత మార్పులులాంటివి ఎన్నయినా వుదహరించవచ్చు. కమ్యూనిస్టుపార్టీ పాలసీ-అంటే వ్యూహం, ఎత్తుగడలమార్పులు దేశకాల అవసరాలపై ఆధారపడవు. రష్యా విదేశాంగవిధాన అవసరాల దృష్ట్యా (ప్రపంచ కమ్యూనిస్టువుద్యమంలో చీలి కలువచ్చి మాస్కో - పెకింగ్‌లు రెండు ముఖాలుగా తయారయ్యాయి) మారుతుండనేది భారతదేశంలో మార్పులు చెందిన కమ్యూనిస్టుపార్టీ పంథాను, తరచూ మారుతుండే రష్యా విదేశాంగ విధానమార్పులతో పోల్చితే సులువుగా వ్యక్తమవుతుంది. రష్యా-చైనాల తగాదాల తర్వాత రెండయిన కమ్యూనిస్టుపార్టీల పాలసీలను ఐక్యదర్శంచేసుకొనను మితవాదపార్టీ పాలసీని రష్యా విదేశాంగ విధానంతోను, అతివాదపార్టీ పాలసీని చైనా విదేశాంగవిధానంతో పోల్చితే విషయము స్పష్టంగా వెల్లడవుతుంది. ఇంతేందుకు- మితవాద, అతివాదపార్టీల పత్రికలు, ప్రచురణలుపరిశీలిస్తే, వారి వాదోపవాదాలు పరిశీలిస్తే ఈవిషయాలు వాటికవి బయటపడుతాయి.

చైనా దురాక్రమణతర్వాత పరిస్థితి మరింత బహిరంగంగా బయటపడ్డది. కమ్యూనిస్టులు అధికారమునకువచ్చిన దేశాల సహాయంతో కమ్యూనిస్టేతరదేశాలను స్వాధీనంచేసుకొనను ఎట్టివైఖరి అనుసరించాలి అనేది వైరుధ్యానికి ముఖ్యకారణంఅయింది. అంతర్గతంగా కమ్యూనిస్టులు బలహీనంగావున్నదేశాలలోనూ, ఆ దేశాలలోవుండే ప్రభుత్వాలు అమెరికా-కమ్యూనిస్టుదేశాల సంఘర్షణలో తటస్థ వైఖరి వహిస్తున్నప్పుడు ఆదేశాలలో అంతర్గతంగా ఆయుధవిప్లవాన్ని తలపెట్టడం గాని లేక కమ్యూనిస్టుదేశాలు సరిహద్దుల పేరితో యుద్ధానికి తలపడడంగాని, ఈ దశలో- అంటే అమెరికా బలంగావున్న దశలో లాభంకన్నా నష్టం కలిగిస్తుందని తటస్థదేశాలు భయపడి స్వరక్షణకు అమెరికాతో చేరిపోయి అంతర్జాతీయ కమ్యూనిజానికే ముప్పుతెస్తాయని, కావున ఇట్టి దేశాలలో అధికారంలోవున్నపార్టీల వైరుధ్యాలను, ప్రజాస్వామ్యపార్టీలమధ్య అధికారంకొరకు చెలరేగే పెనుగులాటలను వినియోగించుకుని ఐక్యసంఘటనలద్వారా పెద్దదేవ చిన్నదేవను దిగమింగు విధానంతో బలాన్నివుంజుకొని అంత్యపోరాటమునకు సిద్ధంకావాలనేది రష్యా విధానము. మితవాద కమ్యూనిస్టుపాలసీ అక్షరాలా దీని కాపీమాత్రమే. చైనా వైఖరి దీనికి విరుద్ధమయింది. కమ్యూనిస్టుదేశాలు సరిహద్దులలోవున్న దేశాలలో అనుకూలమైనప్రభుత్వాలు లేనప్పుడు ఆ దేశాలలో కమ్యూనిస్టుపార్టీలు కొంత బలం కలిగివున్నా, విప్లవాకసమయంలో వారికి తోడ్పడటం, ప్రపంచ ప్రజావిముక్తికి కమ్యూనిస్టుదేశాలు సోదర కమ్యూనిస్టుపార్టీకి తోడ్పడడం అనివార్యమని చైనా నమ్ముతూంది. ఈ పోరాటం యుద్ధంగా మారినా పరవాలేదనేది దానిఅభిప్రాయం. ఇ దే వైఖరి ని చైనా అనుసరిస్తుందనేది చరిత్ర చెప్తూతూంది.

ఈ వైరుధ్యాల ఆధారంతోనే భారతదేశంలో కమ్యూనిస్టుపార్టీ రెండుకావడం, అతివాదపార్టీ బహిరంగంగానే చైనావాదం సరిఅయినదని నిత్యం ప్రబోధించడం రహస్యంకాదు. భారతదేశంలో నేడున్న ప్రభుత్వాన్ని పడగొట్టడం తక్షణ కార్యక్రమంక్రింద ఈపార్టీ ప్రకటిస్తూంది. మితవాదపార్టీకూడా ఇందిరాగాంధీప్రభుత్వాన్ని తొలగించాలనేవైఖరి తీసుకుంటుంది. ఏ పార్టీ అధికారమునకురావాలన్నా నేడున్న ప్రభుత్వంపోకుంటే రాలేదు. ఈ కోరికలో తప్పుకూడాలేదు. చట్టసమ్మతంగా, శాంతియుతపద్ధతులలో ప్రభుత్వాన్ని మార్చుకొనను జనరల్ఎన్నికలున్నాయి. ప్రజాభిప్రాయంవుంటే అంతకన్నా అవకాశం ఏముకావాలి?

నేడు దేశంలో జరుగుతున్న సంఘటనలకు, ఇట్టి చట్టసమ్మత రాజకీయవిధానానికి సంబంధమే కనుపించదు. ప్రజలు వారి దైనందినయిబ్బందులను వెల్లడించుకొనను శాంతియుతపద్ధతులలో ప్రదర్శనలు, సమ్మెలు, సత్యాగ్రహాలు జరపడం తప్పులేదు. ప్రజాస్వామ్యంలో ఈ హక్కులు గుర్తించబడ్డాయి. కాని ఈ చట్టసమ్మత పౌరహక్కులను వినియోగించుకొని ప్రజాస్వామ్యమునే దెబ్బతీయను నియంతృత్వశక్తులు ప్రయత్నించడం చరిత్రలో క్రొత్తకాదు. ఇదే నేడు దేశాన్ని ఎదిరిస్తున్న సమస్య.

కమ్యూనిస్టుపార్టీధ్యేయం, కార్యక్రమం ఇతర రాజకీయపార్టీలకు తెలియదనికాదు. కాని కమ్యూనిస్టుపార్టీసృష్టించే రాజకీయ వాతావరణంనుండి బయటపడలేక అందులో తగులుకొంటున్నాయి. కమ్యూనిస్టుపార్టీ విదేశంలో ఏ సమస్యపైనా దానికది వంటరిగా ఒకవుద్యమం నడిపి

— కొరవ 8 వ పేజీలో

పోలిథీన్ సంచులు

పెండ్లిండ్లు - ప్యాకింగులు వగైరాలకు పనికివచ్చు సంచులు; పోలిథీన్ కాగితము - పోలిథీన్ ట్యూబులు, కార్రుగేటెడ్ రోల్సుబాక్సులు అన్ని సైజులలో; కోరినమందంలో ఎంతైనా సరఫరా చేయగలం.

శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్,

ఆల్లూరు — (నెల్లూరుజిల్లా)

ఫ్యాక్టరీ : ఇండస్ట్రియల్ ఎస్టేట్,

నెల్లూరు

టెలిఫోన్ :: 563.



- 33 ఏళ్లుగా ఆదర్శంగా పనిజేస్తున్న వెంకటగిరి పూర్వవిద్యార్థిసంఘం
- పొదలకూరు సమితిలో జూలైనుండి జీతాలురాని వుపాధ్యాయులున్నారా?
- మహమ్మదాపురం సీతమ్మ దోపిడి
- బసిరెడ్డిపాళెంలో పిడుగుపడి ఒకవృద్ధుడు, ఒకబాలుని దుర్మరణం
- జిల్లా గ్రామసేవకుల సమావేశం
- 'దక్షిణాది శాంతినికేతన్-వాకాడు'

వెంకటగిరి విద్యార్థిసంఘం

పూర్వ విద్యార్థినంఘ 33 వ వార్షికో త్సవం ఆర్. వి. ఎం. హైస్కూలు ఆవర ణంలో వైభవోపేతంగా జరిగింది. శ్రీ జి. వెంకటరామయ్యగారు అధ్యక్షత వహిం చారు. కార్యదర్శి నంఘ కార్యకలాపా లను నివేదిస్తూ, గత నంవత్సరం నంఘం పక్షంగా 25 మం ది పేదవిద్యార్థులకు స్కాలర్‌షిప్పులు యివ్వబడినవని; శాశ్వత నిధికి విరాళాల సేకరణద్వారా రూ. 400 చేర్చబడినదని వివరించారు. ఈ నంఘం యొక్క నెల్లూరుబ్రాంచి పక్షంగా శ్రీ కె. శ్రీహరి రూ 200 ల చెక్కును నంఘనిధికి నమర్పించారు.

అనాటి సాయింకాలం జరిగిన బహి రంగసభకు కావలి కాలేజి రెక్చరు శ్రీ పి. శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. నాట్యావధాని శ్రీ ధారా రామనాధశాస్త్రి ఎం. ఎ. ఘనంగా నన్మానింపబడినారు. వినోద వేషధారణ, నంగీతపోటీలలో గెలు పొందినవారికి బహూమతి ప్రదానం గావిం చారు. శ్రీ రామనాధశాస్త్రి వా ట్యా వ ధానం చేశారు.

కొత్త నంవత్సరానికి నం ఘ కార్య దర్శులుగా శ్రీ జి. సీతారమణయ్య, శ్రీ ఎం. వెంకటస్వామిగారలు ఎన్ను కో బడినారు.

ఇన్నేళ్లుగా, అవిచ్ఛిన్నంగా, అదర్శ వంతంగా, ప్రనోజనకరంగా వనిజేస్తున్న పూర్వవిద్యార్థులనంఘం జిల్లాలో వెంకట గిరి ఒక్కటిగానే కనబడుతుంది. నంవత్స రానికొకసారి నమావేశం కావడం, కార్య వర్గాన్ని ఎన్నుకోవడం, మళ్ళీ అ నంఘం ఎక్కడుండేది అనుకోకపోవడం కాకుండా; పేద వి ద్యా ర్థు లకు విద్యావకాశాన్ని కల్గి స్తున్న ఈ నంఘం వునికి సా ర్థ క ము, చరితార్థమని చెప్పక తప్పదు. వెంకటగిరి పూర్వవిద్యార్థి నంఘ కార్యకర్తలను అభి నందిస్తూ; క్రీడలలో, నటనలో వెంకటగిరికి వున్న పేరును స్థా నా న్ని నిలబెట్టుటకు కూడా కృషి చేయవలసిందిగా కోరు తున్నాము.

గోగులపల్లె టపాల్

కోవూరు తాలూకాలో 5 వేల జనాభా, తొమ్మిదిమజరాలు గల పెద్దగా ౨ మం గోగులవల్లె.నాలుగుఎలిమింటరీపాఠశాలలు గల గ్రామం. పోస్టాఫీసువుంది. దాలా వృత్తరాలు, పత్రికలు వస్తుంటాయి. కాని అల్లాడు నుండి తపాలు తెచ్చేరన్నరే తాబులు బద్దాడా చేయవలసిరావడంవల్ల అలస్యమైపోతున్నది. అందువల్ల ప్రత్యే కంగా ఒక డెలివరీపిఱంటును నియమించి వలసిందిగా పోస్టల్ అధికారులను కోరు తున్నాము.

—కీర్తి రామయ్య
నర్‌వంద్

పొదలకూరు టీచర్లు

పొదలకూరు నమితిలోని ఉపాధ్యాయు లలో కొందరికి జు లై నుం డి, కొందరికి ఆగస్టునుండి జీతాలు రాలేదట. ద న రా వండుగకూడా వ స్తు ల తో గడవవలసి వచ్చిందని భ యస్తు డైన ఒక వుపాధ్యా యుడు నంతకం లేకుండా వ్రాస్తున్నాడు.

రమణారెడ్డిగారూ! జులైనుండి జీతాలు రాని వుపాధ్యాయులుంటేది నిజమా? కాస్త విచారించండి!

మహమ్మదాపురం చోరీ

20 వ తేది రాత్రి వూరిమధ్యలోవున్న కోదండరామస్వామి దేవాలయం శలువు తాళం వగులగొట్టి; సీతాదేవిని నిలువు దోపిడిచేశారు. 15 బంగారు తాళిబొట్లు, పెండ టిరీటం, పెండి హస్తం, బంగారు పతకం, రాళ్లబొట్టు చోరుగనస్తమైనవి. ఉదయం స్వీపరుపోయేటప్పటికి తలుపులు తీసివుండగా, దొంగతనం క ను గొ న బడింది. పొలిస్ రిపోర్టు జరిగివున్నది.

—నర్‌వంద్.

బసిరెడ్డిపాళెం చావులు

క ందు కూరు తాలూకా బసిరెడ్డి పాళెంలో 22 వ తేది పగలు పిడుగువడి కన్నెబి నారవరెడ్డి(55), నరాల బోడయ్య (13) దుర్మరణంపాలయ్యారు. వీరిద్దరు వామిలో గడ్డిపెరుకుతుండగా యీ దుర్ఘం ఘటన జరిగింది. ఈ ప్రదేశానికి కొంత దూరంలోవుండిన తమ్మినేని కొండారెడ్డి పిడుగుపాటుకు స్పృహతప్ప పడిపోయి, తర్వాత తేరుకున్నారు. కాని ఇతని శరీ రంలో కొంతభాగం కమిలిపోయింది.

—ఓ. వి.

గ్రామసేవకులు

నెల్లూరుజిల్లా విశేష సెలవ్‌వర్కర్సు మరియు గ్రామసేవికల నర్వనభ్య నమా వేశం శ్రీ కె. నారాయణస్వామి అధ్యక్ష తన ఆత్మకూరులో జరిగింది. నంఘం గ్రామసేవకులదైనా, నమావేశం మాత్రం నెల్లూరువట్టణంలో జ రి గిం ది . మేము మాత్రం ఈవార్తను పల్లెల శీర్షికక్రిందనే ఇస్తున్నాము.

డిసెంబరులో జిల్లాసెమినార్ జరుపు టకు నిర్ణయింపబడింది. నూత్తనంవత్స రానికి కె. నారాయణస్వామి అధ్యక్షుడుగ, శ్రీమతి ఎం. రత్నమ్మ ఉపాధ్యక్షురాలుగా, సిహెచ్. బయిదేవదాను వ్యవధాన కార్యదర్శి వి. లక్ష్మయ్య నంయుక్త కార్యదర్శిగ, వి. అచ్యుత్యనాయుడు కోశాధికారిగ; ఎన్. వ్యపాదరావు, పి. మాణిక్యమ్మ, ఎన్. వెంకటేశ్వర్లు, అర్. రుస్తుంసింగ్, ఎం. నుబ్బారావు, ఎం. బగన్మోహిని, వి. పీరబ్రహ్మం, కె. ఎలమంద కార్యవర్గ నభ్యులుగ ఎన్నుకోబడినారు. ఎం. నర సింహం, ఎన్. కె. మహ్మదాలి, వై. చెంగ మణి గారలు అడిట్‌పార్టీగా నియమితు లైనారు.

కార్యదర్శి శ్రీ బయిదేవదానం వంద వాలతో నమావేశం ముగిసిందట.

' ' '

గ్రామసేవకుల వ్యవస్థ అనేది ఇప్పుడు పరమదండగగా వున్నది. గ్రామసేవకుడు చేయదగిన వంలేదు; చేస్తున్నవని అంతకు ముందేలేదు. అందువల్లనే గ్రామసేవకు డంటే గ్రామస్థులలో పీమాత్రం మంది అభిప్రాయంలేదు. వీరికి తగినవనికల్పించి ఆ వ్యవస్థను సార్థకం చేయడమో, లేక దాన్ని రద్దుచేయడమో మందిదనే అభి ప్రాయం ముక్తకంఠంతో వినబడుతుంది.

—కొరవ 10 వ పేజీలో

నృత్య చిరంజీవులు గీత, రేఖ



23 వ తేది నెల్లూరులో నృత్యప్రదర్శనాలనిచ్చి ప్రేక్షకుల ప్రశంసలను పొందిన కుమారి గీత, కుమారి రేఖ. ఈబాలికలిరువురూ శ్రీ పి. శేషావలంగారికుమార్తెలు.



శ్రీ పి. సి. నుబ్బారెడ్డిగారు 12 వ తేది గూడూరును విచ్చేసినప్పుడు 'భవాని' నుందరయ్య ఆల్బాహార విందుచేశారు. చిత్రంలో పి. సి. కి ఎడమవైపు వున్నవారు శ్రీ నుందరయ్య, శ్రీ వేమారెడ్డి శ్రీనివాసులురెడ్డి.



సెబాష్! చంద్రశేఖరరెడ్డి

విదియనాడు కనపడని చం ద్రు డు, తదియనాడు కనపడకపోతాడా అన్నట్లు అరునెలల క్రిందట జరిగవలసినది యివ్వాడు జరిగింది. నెల్లూరుజిల్లా కాంగ్రెను పార్టీ కార్యదర్శులుగావున్న శ్రీయుత వులి వెంకటరెడ్డి, యల్. వి. కృష్ణారెడ్డి మొద లగువారు కా ర్యా ద ర్శు ల పదవులలో వుంటూ, మహత్వనంస్థకు తీరని ద్రోహం చేస్తున్న వీరిని, యిన్నిరోజులు నహించి, ఓర్చు వహించి జిల్లాకాంగ్రెను అధ్యక్షులు వున్నంతకు అనంతృప్తిగావున్నా, యివు డైనా యీ నముచితమైనచర్య తీసుకొన్నం దుకు వారిని హృదయపూర్వకముగా అభి నందించవలసి వున్నది.

ప్రజాస్వామిక యుగంలో విమర్శించే హక్కు ప్రతిఒక్కరికి వున్నది, కాని పార్టీ నిబంధనలకు లోబడిమాత్రమే. పార్టీ అంత ర్గత విషయాలు చర్చలద్వారా పరిష్క రించుకోవాలిగాని బహిరంగ చర్చలకు దిగరాదనేది ఏ పార్టీ మనుగడకైనా మూలసిద్ధాంతం. అటు యూత్ కాని, ఇటు కాంగ్రెస్‌కాని, ఒక "యూత్ కాంగ్రెస్" ఎల్లవేళలా జిల్లాకాంగ్రెస్ అ ధ్య క్షు ల్ని, ప్రదేశ్ కాంగ్రెస్ అ ధ్య క్షు ల్ని, తుదకు ముఖ్యమంత్రిని దుయ్యబట్టే వుద్యమం జరి గేది జిల్లాకాంగ్రెస్ సెక్రటరీ యల్. వి. కృష్ణారెడ్డి అధ్వర్యంలోనే. ఇంతటి క్రమ శిక్షణారాహిత్యాన్ని, శ్రీ పెద్దిరెడ్డి తిమ్మా రెడ్డిగారు ప్ర దే శ్ కాం గ్రెస్ అధ్య క్షులుగా వున్నప్పుడుకూడా ఎం దు కు సహించారో అని ప్రజలు విస్తుపోతూ వున్నారు. ప్రజాస్వామ్యంలో బలం వున్న వారు వ ద వి లో వుంటారు. ఈ కార్య దర్శుల వర్గానికే బలంవుంటే జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుణ్ణి త ప్ప ణ మే దించివేయవచ్చు. అంతేగాని, వ్యక్తిగత దూషణవల్ల, పెద రింపులవలన, గోబెల్స్ ప్రచారంవలన ఫలితం శూన్యం. మెజారిటీ నిర్ణయాలకు సైనారిటీ కట్టుబడాలనే సామాన్యసూత్రాన్ని పాటించని పీరు ప్రజాస్వామ్యసూత్రాలు వల్లించటం సిగ్గుచేటు. జిల్లాకాంగ్రెసు దొరి కాశే కాదుమారైనాయనే నరికొత్త సినిమా లేవదీసారు. అనలు జాతీయ అనేది ఒకటి వుంటేగదా. అనంతనంతీవరెడ్డి ల్యాండావతం చోటల్లో పూర్తుని వ్యాపినదేగదా. ఎన్ని డైనా పిరి హయాంలో ప్రదేశ్ కమిటీకి ఒకజాతీయ అనేది వంపినారా? మొదటి తాలూకా మొత్తంలో మగటిమి కలిగిన కాంగ్రెనోవాది లేడని కృష్ణాజిల్లానుంచి పి. సి. సి. సభ్యునిగా జె. రాఘవకృష్ణారెడ్డిని ది గు మ తి చే సిన పిదప జాతీయాల గురించి, అక్రమ నభ్యులగురించి వాపో

సమైక్యతా కార్యక్రమానికి పూనుకోండి!

కాంగ్రెస్ అభ్యర్థిత్వాలకు ముమ్మరంగా వచ్చిన దరఖాస్తులు పెట్టడంచూస్తే, ఈ సారి కాంగ్రెస్‌కు మెజారిటీ రాదేమోనని శంకించేవారికికూడా ధైర్యం కలుగు తున్నది.

అభ్యర్థుల నిర్ణయానికి యిం కా నెల రోజుల వ్యవధివుంది. నియోజకవర్గాలలో పర్యటించటకు యీ వ్యవధిచాలు, దర ఖాస్తులుపేసిన అభ్యర్థులు టిక్కెట్టుకోసం పడిగావులుకాయడమంటే, గ్రామాలలో పార్టీ ప్రచారానికి యీ కాలాన్ని వినియో గించడం మంచిది. దరఖాస్తుదారులందరూ అయా నియోజకవర్గాలలో వుమ్మడి కార్య క్రమాన్ని చేపట్టి, గ్రామాలకుపోయి, ఒకే వేదికమీద ఎవరికి టిక్కెటు యిచ్చినా కాంగ్రెస్‌ను గెలిపించవలసిందిగా ప్రచా రించడం బాగుంటుంది. అంతేగాక ఎవ రికి టిక్కెటు లభించినా కాంగ్రెస్ విజ యానికి కృషిచేస్తామనికూడా బహిరంగ సభల్లో ప్రకటించడంఅవసరం. రాష్ట్రంలో నేడున్న వాతావరణంలో యిలాంటి ప్రచా రం కాంగ్రెస్‌విజయానికి ఎంతో దోహదం చేయగలదు. కావున దరఖాస్తుదారు లందరూ యీ నమైక్యతా కార్యక్రమానికి పూనుకోవలెనని రాష్ట్ర కాంగ్రెస్ ఆదేశింప వలెను. ఈ కార్యక్రమంలో నహకరించని వారికి యిబ్బందికరస్థితుల్లోను టిక్కెటు యివ్వ బడవని నిష్కర్షచేయవలెను.

చేస్తవారిపేట —చప్పిడి వెంగయ్య.
ఎల్ ఎల్. బి.
నమితి అధ్యక్షులు.

కమీషనరు

గత నంవత్సరములో శ్రీ ఏ. పి.

—కొరవ 11 పేజీలో

"నవ్యకళాభారతి" సంగీత-నృత్య పాఠశాల

17/159, తిప్పరాజువారివీధి,

నెల్లూరు

ఇచ్చట కర్ణాటక గాత్రం, భరత నాట్యం మరియు వీణ, ఫిడేలు, వాద్యసంగీతములో శిక్షణ యివ్వబడును. గవర్నమెంటు పరీక్షలకు పంపబడును.

ప్రిన్సిపాల్:
ద్వారం సత్యనారాయణమూర్తి,
B. A. B. L.

సైకిలు పోయింది

ఈక్రింది గుర్తులుగల నా సైకిల్ పోయింది. గుర్తులు:- ఇండియార్యాలీ, 22" ఎత్తు, రంగు నలుపు బిల్‌క్యాప్ సీటుగలది. స్టీల్ క్యారియర్, పావులర్స్ ఫుల్‌చైన్‌గార్డు ఆచూకి తెలిపినవారికి తగిన బహుమతి ఇవ్వబడును.

జక్కా నరసింహారెడ్డి
II B. Sc.
V. R. College, Nellore.

Nellore Municipality
Auction Sale Notice

*

It is hereby notified that the Public Health Lorry A.P.N. 431 (Studebaker type, 1949 model and Horse Power 36.4, 6 cylinders) will be sold in public auction in the Municipal Office at 11-00 a.m. on 4—11—66. The participants in the Public sale will have to pay a deposit amount of Rs. 300/- before the commencement of the sale.

Further particulars can be had from the Municipal Public Health Office between 10-30 a. m. and 5-00 p. m on any working day.

—S. M. MURTHUZA,
Secretary & Special Officer.

బాపట్ల డి॥ ము॥ కోర్టులో

So. 126 of 64. I. A. 2410 of 65

గల్లి ఆదిశేషు & నన్సు —పిటీషనర్లు.

వల్లభోలు కోటేశ్వరరావు - అనంతపురం

... —రెస్పాండెంటు.

ఈ నెంబరు దావాను రెస్టోరు చేయించమని కోరుచూ దాఖలుచేసిన పైనెంబరు పిటీషను నీకు నోటీసునిమిత్తం 1-11-66 తేదీకి వాయిదా వేయబడినది. గాన సదరు తేదిన పగలు 11 గంటలకు పై కోర్టువారి యెదుట స్వయముగాగాని - వకీలుద్వారాగాని హాజరై నీకు గల ఆక్షేపణలు తెల్పుకొననియెడల నీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.

—మాచిరాజు శ్రీహరికోటేశ్వరరావు.
పిటిషనర్ల న్యాయవాది.

Please Speak
To Your

Photo Ethiraj
Phone: 616
Nellore.

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

భూపేష్‌గుప్త

రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు, రైట్ కమ్యూనిస్టు అయిన శ్రీ భూపేష్‌గుప్తగారు నిన్న గురువారం రాత్రి సెంట్రల్ బ్యాంకు ఆవరణలో నెల్లూరు రైట్ కమ్యూనిస్టులు యేర్పాటు చేసినసభలో బ్రహ్మాండంగా వుపన్యసించారు. కామ్రేడ్ రామకోటయ్య అధ్యక్షత వహించారు.

గోరా

దైవవిరోధి, నాస్తికుడు, సర్వోదయ నిరాడంబర నాయకులు అయిన శ్రీ గోరా, రేపుఅంటే 29 తేది, శనివారం సాయంత్రం 6 గంటలకు టౌన్ హాల్లో జరిగే పార్టీ రహిత ప్రజాస్వామ్య మహాసభలో వుపన్యసిస్తారని, వి. ఆర్. కాలేజి లెక్చరర్ డాక్టర్ డి. శేషాచలం అధ్యక్షత వహిస్తారని, కత్తుల రమణయ్య వగైరాలంతా కూడా వుపన్యసిస్తారని రాడికల్‌హ్యూమనిస్టు పద్యముంపేర విడుదలైన కొరకరపత్రం చెప్తున్నది. ఈ పార్టీ రహితులది కూడా ఒక పార్టీగా కనపడుతున్నది చూడబోతే!

కోర్టుతీర్పులు

ఆ మధ్య 'సిటీమోసెస్'లో జరిగిన గుడ్డలచోరీకి సంబంధించి షేక్ రంతూ (కడప), షేక్‌బాషర్ (నెమళ్ళదిన్నె)అనే యిద్దరకు నెల్లూరు మున్సిఫ్ మాజిస్ట్రేటు శ్రీ రంగాచారిగారు చెరి ఆరు నెలలు జైలుశిక్ష విధిస్తూ ఇటీవల తీర్పుచెప్పారు.

' ' '

—తరువాయి 7 వ పేజీలో

ఎలక్షన్ ముచ్చట్లు....

కాంగ్రెస్‌లోని రెండువర్గాలు రెండు లిస్టులు తయారుచేసి పంపుతున్నవి. ఒకటి అధికారవర్గంవారిది, అంటే చంద్రశేఖర రెడ్డి వర్గం వారిది. రెండవది ఆనం సంజీవ రెడ్డిగారి పోటీ కాంగ్రెస్‌ది. ప్రదేశ్ కాంగ్రెస్‌సంఘం అధికారవర్గం వారిది పరిగణనకు తీసుకోవలసిందేకాని; కార్యవర్గాన్ని ధిక్కరించి, క్రమశిక్షణకు విరుద్ధంగా పోటీగా తయారైనవారు పంపిన దాన్ని ఎట్లా పరిశీలిస్తుంది? ప్రదేశ్ ఎలక్షన్ కమిటీలో సయోధ్య సభ్యులెవరైనా, ఈ పోటీ కాంగ్రెస్ ప్రతిపాదనలను ప్రస్తావనకుతెస్తే పరిశీలన జరుపవలసిందేకాని; పోటీ కాంగ్రెస్ లిస్టును ప్రదేశ్ కాంగ్రెస్ గుర్తించబోదనే రాజకీయ పరిశీలకులు అనుకొంటున్నారు.

' ' '

ఇతరజిల్లాలకు, మన జిల్లాకు ఈ అభ్యర్థుల సూచనలో ఒక పెద్దతేడావుంది. నెల్లూరు ఎప్పుడూ ఎందులోనూ అతిగా వ్యవహరించేది కాదుగదా! ఆ సాంప్రదాయం పోకుండా ఇరువర్గాలవారు సూచనలు చేసినట్లుంది. ఇతరజిల్లాల్లో ఆవర్గం వారు పెత్తనంలోవుంటే ఈ వర్గం ముఖ్యులకు; ఈవర్గంవారు పెత్తనంలోవుంటే ఆవర్గం ముఖ్యులకు టిక్కెట్లు నిరాకరించడం జరిగింది. కాని ఇక్కడమాత్రం ఇరువర్గాలలో ముఖ్యులనుకునే పి. సి., చెంచురామానాయుడు, బి. సి. కొండయ్య, ఆనం సంజీవరెడ్డి, రేబాల దశరథరామరెడ్డి వగైరాలకు స్థానాలివ్వబడినాయి. ఈ మాత్రం సముచిత దృష్టిని ప్రదర్శించినందుకు ఇరువురిని అభినందిస్తున్నాము.

ఇరువర్గాలవారు సూచించిన అభ్యర్థుల జాబితా ఇదీ:-

నియోజకవర్గం.	అధికార కాంగ్రెస్.	పోటీకాంగ్రెస్.
1. దర్శి	డి. వి. రమణారెడ్డి	గోరంట్ల శ్రీరాములు
	రావిపాటి మహానంద	
	కుమారరాజా	
2. పొదిలి	కాటూరు నారాయణస్వామి	గాయం కృష్ణారెడ్డి
	కుమారరాజా	
3. కనిగిరి	షేకు మౌలాసాహెబు	పులి వెంకటరెడ్డి
4. కందుకూరు	ఎమ్. చెంచురామానాయుడు	ఎమ్. చెంచురామానాయుడు
5. కొండపి	దాగంటి రోశయ్యనాయుడు	దివి పిచ్చయ్యచౌదరి
6. కావలి	గొట్టిపాటి కొండపనాయుడు	ఒంతేరు వరదారెడ్డి
	బి. జయరాం	
7. ఉదయగిరి	ఆనం సంజీవరెడ్డి	
	బి. వి. చలమారెడ్డి	కోవి రామయ్యచౌదరి
	ఎస్. రతాక్ అలి	
	ఎ. అంజనేయులురెడ్డి	
8. ఆత్మకూరు	బి. సి. కొండయ్య	ఆనం సంజీవరెడ్డి
9. అల్లూరు	రేబాల దశరథరామరెడ్డి	పప్పేరు విమలాదేవి
10. కోవూరు	వేమారెడ్డి వెంకురెడ్డి	రేబాల దశరథరామరెడ్డి
11. నెల్లూరు	పి. సి. సుబ్బారెడ్డి	బి. సి. కొండయ్య
	వెన్నెలకంటి రాఘవయ్య	
12. సర్వేపల్లి	ఆర్. దేవదానం	జోగి శంకరరావు
13. గూడూరు	పి. సిద్ధయ్యనాయుడు	వేమారెడ్డి శ్రీనివాసులురెడ్డి
	పి. గోపాలకృష్ణారెడ్డి	సి. సి. ఆర్. గోపాలరెడ్డి
	ఎమ్. శ్రీనివాసులురెడ్డి	
14. రాపూరు	బెజ్జిపాటి రామరెడ్డి	పి. సి. సుబ్బారెడ్డి
15. వెంకటగిరి	ఓరేపల్లి వెంకటసుబ్బయ్య	అల్లం కృష్ణయ్య
16. సూళ్ళూరుపేట	పిట్ల వెంకటసుబ్బయ్య	ఎం. మునుస్వామి
పార్లమెంటు.		
17. కావలి	బెజవాడ గోపాలరెడ్డి	బెజవాడ గోపాలరెడ్డి
18. నెల్లూరు (రిజర్వుడు)	కోదాలత్తిన చిన్నయ్య	
	ఆర్. దేవదానం	బి. అంజనప్ప
	డి. కామాక్షయ్య	

ఈ రెండు జాబితాలు పరిశీలిస్తే - అధికార వర్గంవారు ప్రస్తుతపు సభ్యులకు నలుగురికి సున్నచుడితే; పోటీకాంగ్రెసువారు అయిదుమందిని తీసివేశారు.

అధికారవర్గంవారు ఒక ముస్లింకు, అన్ని పరీక్షలకు నెగ్గిన ఒక కాంగ్రెసు ముస్లిముకు, గతపర్యాయము పోటీచేసి ఓటమి పొందిన ఒకముస్లింకు అవకాశం కల్పిస్తే; స్త్రీ అంటే ఇందిరమ్మ మోజు పడుతుంది కాబోలునని, కేవలం స్త్రీ అనే కారణంగా పోటీకాంగ్రెసువారు ఒక స్త్రీ పేరు సూచించారు.

మూడు హరిజన స్థానాలకు అధికార వర్గంవారు ముగ్గురినీ కొత్తవారిని ప్రతిపాదిస్తే; పోటీ కాంగ్రెసువారు ఇద్దరు పదేళ్ళుండిన పాతవారిని, ఒక కొత్త వారిని సూచించారు.

అధికారవర్గంవారు నలుగురు పాత సభ్యులకు స్థానబలనం కల్గిస్తే; పోటీ కాంగ్రెసువారు తీసివేసినవారుపోగా తక్కిన వారికి స్థానభద్రతే కల్గించారు..

' ' '

అధికారవర్గంవారు తొమ్మిది స్థానాలకు ఒక్కొకపేరు సూచించగా; పోటీ కాంగ్రెస్‌వారు ఒక్క గూడూరుకుతప్ప తక్కిన పదిహేను స్థానాలకు ఒక్కపేరుమాత్రమే సూచించగలిగారు.

గూడూరులో సిద్ధయ్యనాయుణ్ణి క్రోసివేయగలిగిన పోటీ కాంగ్రెస్‌వారు; శ్రీ వేమారెడ్డి శ్రీనివాసులురెడ్డిగారిపేరొక్కటే సూచించలేకపోయారు. పైగా తాము సి. సి. ఆర్. గోపాలరెడ్డి వంటి యువకులకు స్థానం కల్పించామని స్వాతిశయాన్ని ప్రకటించుకున్నారు. ఇక్కడ వీరు ఎవరిని సమర్థిస్తున్నారో వేమారెడ్డి శ్రీనివాసులు రెడ్డిగారికి తప్ప మనకు తెలిసేట్టులేదు.

' ' '

అధికారవర్గంవారు ఒక్కోస్థానానికి అంతమంది పేర్లను సూచించడం ఏమి బాగలేదు. ముఖ్యంగా ఉదయగిరి నియోజకవర్గానికి నాలుగుపేర్లెందుకు? రటాకాలి, అంజనేయరెడ్డి పేర్లు సూచించడం అనవసరము. చలమారెడ్డిగారు స్వతంత్రపార్టీయుడని ఆక్షేపణ. స్వతంత్రపార్టీ స్థానంలో ఆపార్టీని బలహీనపరచి, ఒక ముఖ్యుణ్ణి కాంగ్రెస్‌లోకి లాగడం రాజకీయంగా వివేకవంతమైనచర్య కాదనగలమా? కోవి రామయ్యచౌదరిగారు ఇప్పుడు కాంగ్రెస్ వాదికావచ్చు; కాని, 2962 ఎన్నికల్లో పోటీచేసినప్పుడు గోపాలరెడ్డిగారిని ఓడించిన ప్రజాపార్టీయుడుకాదా? 1962 లో కోవి రామయ్యచౌదరి అభ్యర్థిత్వం ఆక్షేపణీయమైనదైతే, ఇప్పుడు చలమారెడ్డి అభ్యర్థిత్వమూ ఆక్షేపణీయమైనదవుతుంది. రామయ్య అభ్యర్థిత్వం సమర్థనీయమంటే చలమారెడ్డిని ఆక్షేపించే వీలులేదు.

ఉదయగిరి ఆనం సంజీవరెడ్డికి తగిన స్థానం. ఆత్మకూరు తగినది కాదనికాదు. సర్దుబాటనేది మంచిదని అభిప్రాయపడేట్టుంటేనే ఈసూచన.

' ' '

రాపూరులో వారు పి. సి. ని, వీరు బెజ్జిపాటి రామిరెడ్డిని సూచించారు. అంటే ఒకనాటి గురుశిష్యులు ఈనాటి భిన్న అభ్యర్థుల య్యారన్నమాట. రాపూరులో పి. సి.కి వ్యతిరేకంగా దరఖాస్తుపడడమే ఎక్కువ; అందులో బెజ్జిపాటివేయుడం మరీమరీగొప్ప.అపూపిరిలేని మనిషిలో ఇంతధైర్యం, పట్టుదల ఎక్కడనుండివచ్చాయో ఆశ్చర్యం. రామరెడ్డి అభ్యర్థిత్వం ఒక ధర్మసూత్ర ధ్యేయంతో కూడినది; పదవీకాంక్షతో వేసిందికాదు.

రామిరెడ్డి పదవిని కోరినా తప్పులేదు. అకుంఠితమైన కాంగ్రెస్ శక్తి, సేవ వారిది. మచ్చలేనివ్యక్తి. అలాంటి వ్యక్తి కాంగ్రెస్ టిక్కెట్ కోరడంలో తప్పేముంది?

' ' '

సర్వేపల్లిలో జోగి శంకరరావును కాంగ్రెస్‌వాది అనడం ప్రజలను ఫూల్సును చేయడమే. అప్లికేషన్ వేసేరోజు హైస్కూలు అటెండరు వుద్యోగానికి రాజీనామా ఇచ్చినవ్యక్తి. రాజకీయాలూ తెలియదు, కాంగ్రెసూ తెలియదు; రామిరెడ్డి దశరథరామిరెడ్డిగారు తనచేత దరఖాస్తు వేయించాడనేది మాత్రం తెలుసు! వీరి అభ్యర్థిత్వానికి ఆ గ్రామాలలోనే వ్యతిరేకత వుంది. శంకరరావు అభ్యర్థి అయితే మేము పోటీచేస్తాం అని ఇప్పటికి ఇద్దరు ముందుకు వచ్చారు.

అధికారవర్గంవారు దానంగారిని సూచించారు. దానం ఇప్పుడు హరిజనుడే. విద్యార్థి దశనుండి రాజకీయాలలో మెలగినవాడు; విద్యార్థి కాంగ్రెస్‌లో పనిచేసినవాడు; ఆనం సంజీవరెడ్డిగారి సహచరుడుగా వున్నవాడు; నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్‌లో కాంగ్రెస్ సభ్యుడుగా సేవ చేసినవాడు. ఇతనికి శాసనసభ్యత్వంకంటే పార్లమెంటు యివ్వడం మంచిది. పార్లమెంటు కానప్పుడు శాసనసభకు అర్హుడైన అభ్యర్థి.

' ' '

నెల్లూరుకు పి. సి. పద్మితీరాలు; గెలిచితీరాల. హృదయపూర్వకంగా,చిత్తశుద్ధితో, సదుద్దేశ్యంతో వెలిబుస్తున్న ఆకాంక్ష ఇది.



14 తేది దివంగతులైన
శ్రీ అత్తివరపు వెంకటరామరెడ్డి

—

వై. సి. రెడ్డి

(మొదటిపేజీతారువ)

కన్నమ్మలో నిర్బంధింప బడడంవల్ల, మాకు వార్తపంపినవ్యక్తి దాన్ని అరెస్టుగాఅపోహపడి వ్రాసివుండవచ్చు. అంతేకాని వాస్తవంగా అరెస్టులేదు.

అరెస్టుచేశారనే నిరాధారపు వార్తను ప్రకటించవలసివచ్చినందుకు; శ్రీ వై. సి. రెడ్డిగారికి బాధకల్గించవలసివచ్చినందుకు ఎంతో చింతిస్తున్నాము. వైసి. రెడ్డిగారికి చూవిదారాన్ని తెలుపుకుంటున్నాము.

ఇక డైమండ్లవిషయం: కన్నమ్మవారు సర్చిచేసినప్పుడు వై. సి. రెడ్డిగారివద్ద ఒక డైమండుకాపోలు వుండినదని; దాన్ని స్వాధీనంచేసుకొని పంపివేసినట్లుతెలిసింది. వై. సి. రెడ్డిగారు తెచ్చుకున్న ఇతరవస్తువులమీద డ్యూటీ విధించి, అది వారిచే యిచ్చివేయడంకూడా జరిగిందట. ఇది మామూలువిషయమే. —సం. జ. రై

—

సమ్మె

ఉక్కుఫ్యాక్టరీకోసం అమృతరావు చేస్తున్న ప్రాయోపవేశానికి సానుభూతిగా యీరోజు వి. ఆర్. కాలేజి, హైస్కూలు; మధ్యాహ్నంనుండి వుమన్స్ కాలేజి విద్యార్థులు సమ్మె చేశారు. రేపటినుండి సమ్మె కొనసాగడమేగాకుండా నిరాహారదీక్షకుకూడా పూనుకుంటారేమో!

పోటీ కాంగ్రెస్

(మొదటిపేజీకొరవ)

తర్వాత మిటింగునోటీసు చేరలేదనే వాదంలో వనలేదు. ఇంకొక అక్షేపణ-మిటింగునోటీసు కార్డును గేటువద్ద మాపమన్నారనేది. దానికి చంద్రశేఖరరెడ్డి గారు ఒక సంజాయిషీ ఇస్తారు. వాతావరణం వుద్రిక్తంగా వుందికాబట్టి, ఎవరంటే వారు లోపలికివచ్చి గలభాచేస్తారనే భయ నంటేహాలు వారిలో వుండినట్లుంది. అందువల్ల గేట్లో కార్డుచూపాలనే వద్ధతిని అనునరించినట్లుంది. ఇది అనవనరము, అవాంఛనీయము అనుకున్నా; కార్యవర్గ నభ్యుడుగా వున్నవాణ్ణి నమావేశములో పాల్గొనకుండా ఎవరు వ్యతిరేకించగలుగుతారు? ఎందుకు వ్యతిరేకిస్తారు? వ్యతిరేకిస్తే వూరుకుంటారా? ఈ ఆక్షేపణా కుంటిగానే కనవడుతుంది.

కార్యదర్శుల ముగ్గుర్ని వూడబెరికారనే కోవంతోనో; లేక వరిస్థితి ఎటుండి ఎటొస్తుందో, వైనుండి ఏమైనా నలహా వస్తుందో ఏమో, ఎందుకైనా మంచిదని కాబోలు, కార్యదర్శి శ్రీ వులి వెంకటరెడ్డి గారి పేరుతో కార్యవర్గ నభ్యులకు ఒక పిలువు యివ్వబడింది. ఆ పిలువు నోటీసులు అందజేయడంద్వారాకాదు, వ్రతికా వ్యాకటనద్వారా; అవ్యాకటనకూడా దినపత్రికలద్వారాకాదు, అన్నిస్థానిక వత్రికల ద్వారా కూడాకాదు, కేవలం ఒకే ఒక తమ వత్రికద్వారా! అదికూడా కార్యవర్గ నమావేశానికి రమ్మనికాదు- 'కార్యవర్గ నభ్యులు వచ్చి కలుసుకోవలసిందని.' అధ్యక్షుని నమ్మతి లేకుండా కార్యవర్గాన్ని పిలవడం నిబంధనలకు విరుద్ధం కాబట్టి వ్యక్తిగతంగా కలుసుకోమనే పేరుతో కార్యవర్గంలోని తమ వర్గీయుల నమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. ఆ పిలువులో తమ వ్యతిరేకుల పేర్లుకూడా వుదహరించారు. ఎక్కడ కలుసుకోవలసింది అందులో లేదు. 24 తేది కార్యవర్గ నమావేశాన్ని గూర్చి చంద్రశేఖరరెడ్డి గారు వత్రికావ్యకటన చేశారని వాపృకుంటూ కార్యవర్గ నభ్యులు చాలా మందికి నోటీసులు అందలేదని, అధ్యక్షుని వ్యవహరన అనుమానాస్పదంగా వున్నదని, కాబట్టి అవిషయాన్ని చర్చించుటకు కలుసుకోవలసిందిగా వులి వెంకటరెడ్డిగారు ఆ వ్యకటనలో కోరారు. వత్రికావ్యకటన ద్వారా వచ్చికలుసుకోమని కోరే వెంకటరెడ్డిగారు, చంద్రశేఖరరెడ్డిగారి వ్యకటన ఆధారంగా పోయి 24 తేది కార్యవర్గంలో పాల్గున వచ్చుగదా!

24 తేది చంద్రశేఖరరెడ్డి పిలిచిన కార్యవర్గంలో పాల్గొన దలదామని శ్రీ అనం నంజీవరెడ్డిగారు 22 తేది మాట చెప్పారు. కార్యవర్గంలో పాల్గొని, తామునూచించే అభ్యర్థుల జాబితాను తమ నభ్యులందరిచేత సంతకాలు చేయించి ఇచ్చిరాగలమని వారు చెప్పారు. కాని 23 తేది ఉదయానికల్లా వారిలో మార్పు కనవడింది. మధ్యలో ఏమి జరిగిందో ఏమో తెలియదు. ఎటూ తమకు మెజారిటీ వుండదు కాబట్టి పాల్గొనడం ఎందుకనుకున్నారో; అవ్యోనాలు చేరని నభ్యులను లోపలికి రానివ్వరని నందేహపడినారో; లేక హైదరాబాదునుండి నందేశమేమైనా వచ్చిందో ఏమో తెలియదు. మంది తంత్రజ్ఞుడని, రాజకీయాలలో తొందరపడేవాడు కాదని మాటోట్టుచే భావింపబడే శ్రీ అనం నంజీవరెడ్డి మొత్తానికి పొరపాటువడ్డాడు; మా అభిప్రాయంలో పెద్ద తప్పు చేశాడు. తమ పక్షంగా 15 మంది నభ్యులు వున్నది వాస్తవమైతే (తమ కార్యవర్గ నమావేశానికి వచ్చినవారు 15 మంది అని వారు ప్రానుకుంటున్నారు) వారు దర్జాగా అధికార కార్యవర్గ నమావేశంలో పాల్గొని వుండవచ్చు. అధికారవర్గం వారిని ఇరుకున పెట్టి వుండవచ్చు. జిల్లాకాంగ్రెస్ కార్యవర్గ నమావేశంలో పాల్గొని, వారిదోరణి తమకు గిట్టలేదనే నెవంచూపి, బయటకు పోయి, వేరే నమావేశమై తాము చేయాలనుకున్నది చేసుకునివున్నా చూచేవారికి నబబుగా కనవడేది. అదీగాక అభ్యర్థుల నిపారసుకు నంబంధించి మెజారిటీ మైనారిటీ ప్రశ్నలేదు. ప్రతినిత్యుడు వ్యక్తిగతంగా తన ప్రతిపాదనలను వేరువేరుగా నైనాచేసి వుండవచ్చు. ఆ విషయం నంజీవరెడ్డికి తెలుసు; చెప్పాడుకూడా. కాని ఆ విధానాన్నికూడా అనునరించలేదు.

ఇంతా విపరీతమైన వివయము; మరీ తెరుగుబాటు ధోరణిని నున్నష్టంచేసే విషయము, జనరల్‌బాడీ పేరుతో అప్పటికప్పుడు జరవడం! జనరల్‌బాడీ నమావేశానికి పదిహేనురోజుల వ్యవధిఅయినా వుండాల. అదీ అధ్యక్షుని అనుమతితో పిలవబడాల. వులి వెంకటరెడ్డిగారు కార్యవర్గ నభ్యులను పిలుస్తూ ప్రకటించిందే 20 తేది. అందులో జనరల్‌బాడీ ప్రస్తావనేలేదు. అలాంటప్పుడు 23 తేది కార్యవర్గ నమావేశాన్ని అరువుకొని, మధ్యాహ్నం జనరల్‌బాడీ నమావేశమంటూ జరపడం, తీర్మానాలు చేయడం యెంత అన్యాయంగావుందో చూడండి! యీనాటికి కూడా అనం నంజీవరెడ్డిగారు కాంగ్రెస్ కార్యవర్గమన్నా, జనరల్‌బాడీ అన్నా ఒక్కవ్యక్తి వ్యవహారంగా (One man's show) పరిగణిస్తున్నారంటే ఏమనుకోవాల?

మొత్తానికి నయోధ్యీయులు-అంటే వీ. సి. వర్గీయులు-జిల్లాలో పోటీ కాంగ్రెస్‌ను స్థాపించారు. ఈ పోటీ కాంగ్రెస్ అభ్యర్థుల ప్రతిపాదనవరకే వరిమితమవుతుందో; లేక ఎన్నికల్లోకూడా వికబాట్ట హానంచేసి, అతర్వాతకూడా కొనసాగుతుందో చూడవలసివుంటుంది.

దొందూ దొందే!

అధికారవర్గంవారు అనం నంజీవరెడ్డిని ఒకవంక మూడేళ్లు కాంగ్రెస్‌నుండి తొలగిస్తూ, ఇంకోవంక అభ్యర్థిగానూచించారు.

పోటీకాంగ్రెస్‌వారు జి.సి. కొండయ్యను రెండేళ్లు నస్పెండుచేస్తూ, అభ్యర్థిగా నిపారసుచేశారు.

దొందూ దొందేకదూ!

పోటీకాంగ్రెస్ తీర్మానాలు, చర్యలు

అనం నంజీవరెడ్డిగారి పోటీకాంగ్రెస్ అభ్యర్థులను నూచించడమేకాకుండ; మరికొన్ని కార్యక్రమాలనుకూడ నిర్వర్తించింది.

జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడైన చంద్రశేఖరరెడ్డి అధికార మర్వినియోగంచేశాడట. నిజమైన కార్యవర్గనభ్యులకు నోటీసులు వంపలేదట. కార్యవర్గాన్ని పెంచుకున్నాడట. తనవర్గ శ్రేయస్సుకోనం కాంగ్రెస్ వ్యతిరేకశక్తులతో నంబంధాలు పెట్టుకుంటున్నాడట. చంద్రశేఖరరెడ్డిగారి అవారోగ్యకర, అప్రజాస్వామిక ధోరణిని అరికట్టుటకు, వారిని అధ్యక్షస్థానంనుండి తొలగిస్తూ ఒకతీర్మానం 'ఏకగ్రీవంగా' ఆమోదింపబడిందట. ఈ తీర్మానాన్ని ఎం. హరిశ్చంద్రారెడ్డిగారు ప్రతిపాదించగా, ఈవూరు కుమారస్వామిరెడ్డిగారు బలపరచారట. చంద్రశేఖరరెడ్డిగారి స్థానంలో అధ్యక్షుడుగా కావలినమితి అధ్యక్షుడు శ్రీ వేమిరెడ్డిగారిని ఎన్నుకున్నారట. వీరి పేరును శ్రీ ఎల్. వి. కృష్ణారెడ్డిగారు ప్రతిపాదించగా, శ్రీ వై. రామకృష్ణారెడ్డి గారు బలపరచారట. అయ్యవారెడ్డిగారిని అభినందిస్తూ హరిశ్చంద్రారెడ్డి, ఎల్వీ కృష్ణారెడ్డి, అబ్దుల్ ఖాదర్, కుమారస్వామిరెడ్డి వగైరాలంతా మాట్లాడారట. అయ్యవారెడ్డి గారు అభినందనలకు కృతజ్ఞతతెల్పారట. ఈనమావేశానికి శ్రీవత్తెన వీరనరసింహాలు నాయుడుగారు అధ్యక్షత వహించారట.

ఈ జనరల్‌బాడీ నమావేశం తర్వాత మళ్ళీ ఈ పోటీకాంగ్రెస్ కార్యవర్గంవారు నమావేశమై- 24 తేది అధికార జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ నమావేశానికి హాజరైనారని-వారి స్వంతమాటలలో "దష్ట విరుద్ధమైన జి. కాం. కార్యవర్గాన్ని నమావేశ వరచగూడదన్న హెచ్చరికను వుల్లంఘించినందున"- శ్రీయుతులు నల్లవరెడ్డి చంద్రశేఖరరెడ్డి, జి. సి. కొండయ్య, పి. సిద్దయ్య నాయుడు, గోపాలకృష్ణయాచేంద్ర, కోడూరు శ్రీనివాసులరెడ్డి, బొమ్మా శేషరెడ్డి, గణవర్తి మార్కండేయనాయుడు, చిన్ని వెంకటనుబయ్య, కోరాబత్తిన చిన్న య్యగారలను కాంగ్రెస్‌నుండి మూడేళ్ల పాటు తొలగిస్తూ తీర్మానించిందట.

ఎంత వెకిలిగా, పిల్లతనంగా వుందో చూడారా వీరి వ్యవహారం! అనలు వీళ్లు జనరల్‌బాడీ అంటూ పిలవడానికిలేదు; పిలవలేదుకూడా. నంజీవరెడ్డిగారు, దారిన పోయే నలుగుర్నిపిల్చి కూర్చొనపెట్టుకొని, వ్రాసేవాళ్ళున్నారని, వ్రైవుచేసేవాళ్ళున్నారని, వంపేవారున్నారని, ప్రకటించేవారున్నారని - మళక్కి నమావేశంపేరుతో, మళక్కి తీర్మానాలుచేస్తే ఎవరైనా ఎట్లానమర్థిస్తారు? ఎవరు హర్షిస్తారు?

నిజమైన జనరల్‌బాడీ నమావేశమైతే అధ్యక్షునిమీద అవిశ్వానతీర్మానం వ్యతిపాదించవచ్చు. కాని అలాంటితీర్మానాన్నికూడా వ్రదేశ్ కాంగ్రెను అనుమతిలేనిదే వ్యవేశపెట్టకూడదు. పోనీ ఆ నిబంధననుకూడా వుల్లంఘించి చంద్రశేఖరరెడ్డిని వూడబెరికి పారేశారనుకుందాము. కాని కొత్త అధ్యక్షుణ్ణి ఎన్నుకోడానికి నోటీసు పనిలేదా? వ్యత్యేక నమావేశం అవనరంలేదా? చంద్రశేఖరరెడ్డిని తొలగించిన వెంటనే అయ్యవారెడ్డిని ఎన్నుకోవడమేనా! తప్పు చేయడానికైనా వద్ధతిలేదా?

చంద్రశేఖరరెడ్డి ముగ్గురు కార్యదర్శులను తొలగించడం అనుచితం కాదా అనే వ్రశ్న ఒకటుంది. అడుగదగిన వ్రశ్నే ఇది. చంద్రశేఖరరెడ్డి తీసుకున్న చర్య నంపూర్ణవక్షంగా వుచితంగా కనవడకపోవచ్చుకాని, నిబంధనా విరుద్ధమైనది కాదు. కార్యదర్శులు అధ్యక్షుడు నియమించుకోవలసినవారు. అధ్యక్షుడు నియమించుకోవడమంటే, తనకు విశ్వానముున్న వారిని తీసుకోవడమన్నమాట. తన కార్యదర్శులు నిత్యం తనకు విరుద్ధంగా వ్రవర్తిస్తూ, నిందిస్తూ, దుష్వ్రచారం చేస్తుంటే, అధ్యక్షుడనుకునేవాడు ఏమిచేయాలి? ఏమి చేస్తాడు? నిబంధనాబద్ధంగా, తన అధికారాలకు లోబడి చర్యతీసుకోవడం హద్దు మీరడమవుతుందా? కాంగ్రెస్ నిబంధనావళిలో కార్యదర్శిని కాంగ్రెస్ కార్యవర్గ నభ్యులనుండి అధ్యక్షుడు తీసుకోవాలని వుందికాని, జనరల్‌బాడీ యెన్నుకోవాలని లేదు. అదీగాక కార్యవర్గ నభ్యులను 7 కు తగ్గకుండా 15 కు మించకుండా ఎన్నుకోవాలనివుందికాని, 26 మందిని ఎన్నుకోవాలనిలేదు. అందువల్ల అధ్యక్షుడు తన అధికారాలను అతిక్రమించాడని చెప్పలేరు. కార్యదర్శులకుకాని, కేరవారి వర్గీయులకుగాని అధ్యక్షునిమీద ఫిర్యాదులుంటే రాష్ట్రకాంగ్రెస్‌కు తెలువుకోవాలి; చేతైతే అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుని వద్దకు రాయబారం పోవాలి. అది నరైన వద్ధతి. అధ్యక్షుణ్ణి పీఠంలోపెట్టి, చర్యతీసుకున్నాడని వాపోతే లాభంలేదు.

మామటుకుమేము తగినంత కారణమున్నా, కార్యదర్శులను తీసేసినవుండరూడదని భావించేవాళ్లం. వర్గరాజకీయాలకు, ధర్మవన్నాలకు పొత్తు కుదరదనుకోండి!

అధికారవర్గీయుల చర్య

జిల్లాకాంగ్రెస్ కార్యవర్గం శ్రీ నల్లవరెడ్డి దంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన 24 తేది మధ్యాహ్నం 3 గంటలకు మునిసిపల్ టి. వి లో నమావేశమైంది. తలుపులు బిగించుకొని చర్చలుజరిపారు. నమావేశానికి వ్రత్యేకాహ్వానితుడైన మంత్రి శ్రీ చెంచురామానాయుడుగారు వచ్చి వ్రత్యక్షంలో మకాంచేసి వుండినారుకాని నమావేశంలో పాల్గొనలేదు. టి. వి. వ్రాంగణం చిమ్మచీకట్లుగుయిలతో నిండిపోయింది. పోలీస్‌కూడా వ్రత్యక్షమవుందనుకున్నాడు కాని, అటువునరం కలుగలేదు.

వివిధ నియోజకవర్గాలకు అభ్యర్థులను నూచించడమే కాకుండా; పోటీ కాంగ్రెస్ కార్యకలాపాలను నిరసిస్తూ, అనం నంజీవరెడ్డితో నహా 16 మందిని కాంగ్రెసునుండి తొలగిస్తూ ఒక తీర్మానం చేసింది. వ్యత్యర్థివర్గంగా వ్యవహరించడంలో, వత్రికా వ్యకటనలు చేయడంలో, పోటీనమావేశాలు జరవడంలో కార్యదర్శులు ముగ్గురూ అనునరిస్తున్న కాంగ్రెస్ విధ్వన్నకరవైఖరిని వివరిస్తూ; 23 తేది అనం నంజీవరెడ్డిగారి గృహంలో పోటీ కార్యవర్గనమావేశం జరిగి, అభ్యర్థులను నూచించడం; బోగస్ నభ్యులతో జనరల్ బాడీ అంటూ జరిపి చంద్రశేఖరరెడ్డిని తొలగించడాన్ని వ్యక్తావిస్తూ, నంస్థ వ్యతిష్టను గంగలోకలిపే ఈ అరాజక చర్యలను నహించడం వ్యమాదకరమని భావిస్తూ, చర్యతీసుకుంటున్నట్లు తీర్మానించింది.

కాంగ్రెస్ నుండి 2 వీళ్లు తొలగించబడినవారు: బత్తెన వీరనరసింహాలు నాయుడు, ఎల్. వి. కృష్ణారెడ్డి, ఎల్. వి. కృష్ణయ్య, పి. వెంకటరెడ్డి, ఒంపేరు వరదారెడ్డి, వుట్టా బలరామిరెడ్డి, వాగారెడ్డి హరిశ్చంద్రారెడ్డి, అనం నంజీవరెడ్డి, కోటి రామయ్యచౌదరి, అల్లం కృష్ణయ్య, పి. వెంకటస్వామిరెడ్డి, ఈవూరు కుమారస్వామిరెడ్డి, వై. రామకృష్ణారెడ్డి, వేమిరెడ్డి అయ్యవారెడ్డి.

వాళ్ళు తీసేసినవాళ్లను, వీళ్ళు తొలగించినవాళ్లను తీసేస్తే; జిల్లాలో మిగిలిన కాంగ్రెస్‌వాదులెవరు అని పామానుడు వ్రశ్నిస్తున్నాడు. ఏమిచేస్తారో చెప్పండి!

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీకొరవ)

అమధ్య 'నిర్మలకావే' వర్యుల్వారి యింటిపిందవడి పబ్బవగలు రాత్రుద్వివానాగలాచేసిన కేసుకు నంబంధించి కరేటి రామయ్య, కళ్యాణి బట్టిరెడ్డి, మురారి నరసింహాలు, గజ్జల నుందరం, బత్తుపాటి పెంచలయ్య అనే అయిదుగురకు మూడు నెల్లనుండి అరేసినెలలు వైలుశిక్షవిధిస్తూ మునిసిఫ్ మేజిస్ట్రేటు శ్రీ నుబ్బారావుగారు తీర్పుచెప్పాడు.

కలువాయి కలరా

కలువాయికి మూడు మైళ్ల దూరంలో వున్న మాదన్నగారివల్లెలో కలరా వుధ్ధతంగా వున్నదట. దాదాపు 10, 12 మందికి పోకి యిప్పటికి 4 గురు మరణించారట. కొత్త నష్ట అన్నంతినడం మూలంగా యీవ్యాధి పోకివుండవచ్చునని గ్రామస్తులు భావిస్తున్నాడు. డాక్టరువాడు, ఆరోగ్యశాఖవాడు దీనిని అంతు వట్టాలె.

Loan application of Nellore Municipality

(G. O. Ms. No. 851 M dated 15-9 66)

(Government Memo No. 2733-1/66-2, M dated 9-9-66)

The loan application of Nellore Municipality for an amount of Rs. 30,000/- (Thirty thousand) from the state fund during 1966-67 for the purchase of Tractor and Trailer is published. Objection from the public if any, to be preferred to Government and Nellore Municipality simultaneiously will be received within one week from the date of publication.

Loan Application

1. Name of the Lacal Body:	Nellore Municipality
2. Name of the Work:	To purchase the Tractor & Trailer.
3. The amount of the loan propposed to borrow:	Rs. 30,000/-
4. The funds on the security of which it is proposed to borrow:	General Funds of Nellore Municipality.
5. The law under which the loan is paid is levied recovered or held:	Andhra Pradesh Municipality Act. 1965.
6. The date within which the money is to be borrowed and when it is proposed to raise loan in instalments is to be taken of raised and the years in which it is intended to take or raise the other instalments:	Before 31st March 1967
7. Rate of interest at which it is proposed to borrow:	As fixed by the Goverunment.
8. The term of years for which the money to be borrowed and the method by which it is to be repaid:	In 25 Annual instalments

—Sd. S. M. MURTHUZA,
Secretary & Special Officer.

ఆయుర్వేద వైద్యము
అస్థ్మా - ఫిట్సు - నత్తి -
ఫోలియో వ్యాధులకు
★ ★ ★
డాక్టర్ సి. సి. కె. రెడ్డి
(ఆయుర్వేద)
16/368, రామలింగాపురము,
నెల్లూరు.

కందుకూరు మునసబు
మేజస్ట్రేటువారి కోర్టులో
ఇ. పి. నెం. 30/1966 రు.

కావలి అనలు నెం. 248/1949 రు.

షేకు మస్తానువీలి ... —వాది.
షేకు కిలాకుసాహెబు వగైరాలు
... —ప్రతివాదులు.

పై నెంబరున ఇందుక్రింద వివరించిన షెడ్యూలుఆస్తిని ఈకోర్టులో 14-11-66 తేదిన యాలము వేయబోవుచున్నారు. గనుక కానువారు వాయిదానాడు ఈ కోర్టులో పాట పెట్టుకొనవచ్చును.

షెడ్యూలు:-

(1) నెల్లూరు జిల్లా, కందుకూరు తాలూకాలోని కరేడు గ్రామములో నెం. 789 రు వట్టా దాఖలా కోరు మెట్ట నర్వే నెం. 384 రు, యు 8-37 ట్లులో ఈ ప్రతివాదికి హక్కుగల యు 2-25 ట్లుకు హద్దులు:- [తూ] తూనం రుక్మిణమ్మభూమి మరియు నయ్యద్ మస్తాఖాసాహెబుభూమి [ద] రైల్వేవారి స్థలము [వ] దబ్బుగొట్టు వీరరాఘవయ్య కాలాకుభూమి మరియు రైల్వేగవర్నమెంటువారి స్థలం[వు] షేకు బిసిగిషాసాహెబు నపోటాతోట. ఈ హద్దులలోని భూమి యు 2-25 ట్లు. ఇందులోని నానాజాతి వృక్షముల క్రయం రూ. 150/- లు. అమినా క్రయం రూ. 200/- లు. కోర్టు వారి క్రయం రూ. 550/- లు.

(2) దిబ్బో గ్రామములో నె. 617 రు వట్టా దాఖలా మెట్ట నర్వే నె. 1220 రు, యు 7-08 ట్లులో ఈ ప్రతివాదికి హక్కుగల మహారు యు 0-69 ట్లకు హద్దులు:- [తూ] పాటూరి యల్లమంద - అ. నుబ్బయ్యగార్ల తాయింటు మామిడి తోట [ద] షేకు మస్తానువీలి అనగా (వాది) కాలాకు భూమి [వ] రైల్వేగవర్నమెంటువారి కాలీస్థలం [వ] దగ్గుమాటి కృష్ణారెడ్డి కాలాకు భూమి. ఈ హద్దులలోని భూమి యు 0-69 సెంట్లభూమిలో షేకు దినకాలేషాసాహెబ్, షేకు రంతుమియ్యా సాహెబుగారలు వేసివున్న చవుకమొక్కలలో వారిపాలిభాగం పోను మిగత 1-వ ప్రతివాదికి హక్కుగల నగదాగం చవుకమొక్కలచెట్లు, నానాజాతి వృక్షముల భూమి. కలసి క్రయం వాది క్రయం రూ. 150/- లు. అమినా క్రయం రూ. 200/- లు. కోర్టు వారి క్రయం రూ. 500/- లు.

(3) దిబ్బో గ్రామములో వాగర్తి మెట్ట నె. 583 రు పట్టా దాఖలా నర్వే నె. 50 రు, యు 10-86 ట్లులో ఈ వాదికి, 1-వ ప్రతివాదికి హక్కుగల యు 2-16 ట్లులో 1-వ ప్రతివాదికి హక్కుగల యు 1-08 ట్లు భూమి క్రయం వాదిక్రయం రు. 20/- లు. అమినాక్రయం రు. 25/- లు. కోర్టువారి క్రయం రు. 200/- లు.

— పి. వి. బి. కృష్ణమూర్తి,
డి. హో. అడ్వకేటు.

పసిరికలు -
- కామెర్లు
భయపడవసిలేదు
•
డాక్టరు సి. రామయ్యంగారు.
రంగరాయపురం—నెల్లూరు

బండ్‌లు - కమ్యూనిస్టుల వ్యూహాలు

(4 పేజీ కొరవ)

అయించలేదు. అది కష్టంకూడా. అంతే కాదు-కమ్యూనిస్టుపార్టీ దాని ధ్యేయాన్ని ఏవొద్యమంలోనూ ప్రకటించదు. తాత్కాలికంగా ప్రజలను నిత్యం వేధించే సమస్యలపై ప్రజలనుసంఘటితపరచడానికి ప్రయత్నిస్తుంది. ఇతరపార్టీలు ఇట్టి తాత్కాలిక విషయాలను వట్టించుకోకుండావుండలేవు. ఇది కమ్యూనిస్టులకుతెలుసును కాబట్టి ఇట్టి సమస్యలపై ఐక్యసంఘటన, అధికధరల వ్యతిరేకఉద్యమాలాంటివి స్థాపిస్తారు. కమ్యూనిస్టేతరపార్టీలు ఇట్టి వుద్యమాన్ని వ్యతిరేకిస్తే ప్రజలనుండి-అంటే కాంగ్రెసు వ్యతిరేకప్రజలనుండి తాత్కాలికబాధలతో అందోళనచెందుతూన్న ప్రజలనుండి దూరంకావచ్చునని, అందులోనూ ఎన్ని కలలాంటినమయాలలో ఇట్టిఅవకాశమును తిరస్కరించను పీ వ్యతిరేకమూ సాహసించడం సాధ్యంకాదని; ఒకవేళ కమ్యూనిస్టుల ఈ రాజకీయవంచనను ఇతరపక్షాలు అర్థంచేసుకుని ఐక్యసంఘటనలతో కలిసిరాను తిరస్కరిస్తే వారిని కాంగ్రెసు తొత్తుపార్టీలకింద, దొంగవ్యాపారుల స్నేహితులకింద చిత్రించి ప్రచారంచేస్తారుకావున ఈవలనుండి తప్పించుకొనడం అసాధ్యమని- వారి అభిప్రాయం. ఇల్లా ఒకసారి ఈ వలలో పడిపోయినతర్వాత రాజకీయంగా కమ్యూనిస్టులపాలసీని, వారి వ్యూహమును విమర్శించడం దుర్లభం అవుతుంది. ఆర్థిక, సాంఘిక సమస్యలపై ప్రారంభమయ్యే ఈవుద్యమంలో అతిదీవ్రత్తగా కమ్యూనిస్టు రాజకీయవిధానమును ప్రజలముందు పెడతారు.

అహోరధాన్యాల లోటు ఈ దేశానికి నేటిదికాదు. ధాతుకరువునుండి ఈదేశం కొరతతో బాధపడుతూంది. స్వరాజ్యం తరువాత సాధించిన అభివృద్ధి నూటికి నూరువంతులైనా - కొరత కొరతగానే వుంది. ఈ కొరత వ్యవసాయంతో తీరే వ్యవహారంలేదు.ఆల్లాగే కొరతఅధికంగావుంది, అభివృద్ధికి పెట్టుబడి అధికంగా పెట్టిన దేశములో ధరలపెరుగుదల ఒకక్రమం అయినప్పుడు - ఇది బండ్‌లతో అదుపులోకి రాదు. పోనీ కమ్యూనిస్టుల ఐక్యసంఘటనలు దినిపించే కార్యక్రమం అమలు జరిపితే లోటుతీరి, ధరలు అదుపులోకి రాగలవా అనేది నమీక్షిస్తే కనుపించే సత్యమేమిటి? అమెరికా - దాని మిత్రదేశాలనుండి ధాన్యం దిగుమతులను అవుచెయ్యమనేది వారికోరిక. అమెరికానుండి దిగుమతిచేసుకోబడేది ఆహారపదార్థాలుకాదని,విషమని వారివాదం. అమెరికా మినహా దాని మిత్రరాజ్యాలకు ధాన్యాదుల నరఫరాచేసేదేశం నేటి ప్రపంచంలో ఇంకొకటిలేనప్పుడు లోటును అనుభవించాలి. అంటే మూడు మాసాలపాటు మొత్తం దేశం తిండిలేకుండా వుండాలన్న మాట! అప్పటికి దేశంగతి ఏమవుతుందో వూహించడం కష్టంకాదుకాని అకలికి అల్లల్లాడే అభాగ్యవ్యథలను ఎంత అరాచకమునకైవాదింది రాజకీయ వ్యయోజనాలు సాధించడం కొందరికి తేలికవుతుంది. అంటే అకలి తీర్చలేముకాని అరాచకం నృష్టించవచ్చు. తగినంత ధాన్యం, న్యయుంనమృద్ధిని సాధించడం నిమిషాలలో - నెలలలో - సంవత్సరాలలోకూడా సాధ్యం అయ్యేపనికాదు. పదిహేను సంవత్సరాలు, మూడు పంచవర్ష ప్రణాళికలతో నూటికి నూరువంతుల అభివృద్ధిని సాధించినా అవసరాలకు చాలలేదని అందరికీ తెలిసిందే. న్యయుంనమృద్ధిని సాధించను కావలసిన నిబిడవనములు, విద్యుచ్ఛక్తి, భూమి మరమ్మత్తులు, ఎరువులు ఇంకేవో చాలినన్ని సాధించాలి. ఇందుకు వేలాది కోట్లరూపాయలు పెట్టుబడికాకుండా - ఇవి చేతికిరాను తగిన వ్యవధికావాలి.

ఏదేశరుణాలుమట్టుకోకూడదనేదికమ్యూనిస్టుల ఐక్యసంఘటననినాదాలతో ఒకటి. మనకు కాహత్తులేదు. ఇతరుల సహాయం. అది అమెరికానుండయితే ఆసలక్కరలేదు. రష్యా-చైనాలు మనకు తగినంత యివ్వలేవు. అంటే అర్థం - మనకు మనం త్వరలో అభివృద్ధికాను కాహత్తులేదు. కమ్యూనిస్టులకు యిష్టంలేని దేశాలనుండి మనకు సహాయం రాకూడదు. వలితం మరింతలోటు - కరువు. బహుశా వారి వాదంనెగ్గితే వారికి కావలసింది కలుగుతుంది. కరువునుండి కల్లోలం లేవదీయవచ్చు. తర్వాత కార్యక్రమం వారికి తెలిసిందేకదా! అవసరాలకు మించిన నరకు మార్కెట్టులోవుంచే వ్యవస్థవుస్తుంది. అంటే నిలిచేధరలు దిగజారుతాయి. అవసరాలకు తగిన నరకు లేనప్పుడు ఆర్థిక సంక్షోభం వస్తుంది. లేమిడి రకరకాలు-దగా, మోసం ధనాపేక్ష, స్వార్థం పురికొల్పి ధరలను విచరీతంగా పెంచుతుంది. జీతాలపైన, దినకూలీలపైనాఆధారపడి బ్రతికేవర్గాలకు ఈ వరిణామం చాలా కాఠారంగా తయారవుతుంది. కొనితినే వ్యవసాయ పట్టణాలలోనూ, పారిశ్రామిక కేంద్రాలలోనూ కేంద్రీకృతమైవుంటారు. దేశంలో ఈ కేంద్రాలు సాంఘిక-ఆర్థిక-రవాణా-రవాణా-పాలక-రాజకీయ కీలకస్థానాలు. ఇప్పటినుండి ప్రారంభమయ్యే ప్రవుద్యమమయినా చాలా చురుకుగా దేశంనలు మూలలకు వ్యాపిస్తుంది. ఒకరకంగా నిత్యజీవితాన్ని స్తంభింప చేస్తుంటుంది. వీరు జనాభాలో ఎన్నోవంతు? వీరి రాబడి, వనతులు-నూటికి 80 మంది గావున్న వల్లెప్రాంత ప్రజలతో పోల్చితే కనుపించేదేమిటి? అనేవి అప్రస్తుత మవుతాయి. కావున వీరిని అతిశీఘ్రగా ఆకర్షించే నినాదాలు ఐక్యసంఘటన వినిపిస్తుంది.

ధరలపెరుగుదల కొనితినేవారికి ఎంత బాధో చెవ్పనక్కరలేదు. ధరలు తగ్గాలనే కోరిక చాలానమంజసమైందే. కాని సాధించడంఎల్లాగా అనేదే సమస్య. రూపాయకు రెండుశేర్లబియ్యంఅంటే రైతుకు బాధాకరంగా వరిణమించవచ్చు.కారణం-నగానికినగం అతడిధర పడిపోతుంది. కాని కొనితినేవారినోరు వువ్వెత్తూరుతుంది. ప్రభుత్వము ధరలను సంపూర్ణంగా అదుపులో పెట్టాలంటే, తక్కువధరలకు అమ్మించాలంటే ఉత్పత్తిగిమొత్తం ప్రభుత్వం కొని అమ్మాలి. తక్కువధరలకు అమ్మాలంటే తక్కువధరలకు కొనాలి. మార్కెట్‌లో ఇతరసరుకులు, వ్యవసాయదారుకు కావలసినవి అధికధరలతోవున్న వ్యవధు ధాన్యం మార్కిట్టుధరకుకాకుండా, నిర్ణీత తక్కువధరకు రైతు యివ్వడు. కావున నిర్బంధంగా అకడిదగ్గరగుండాలి. అంటే వల్లెసీమలలో ప్రభుత్వవ్యతిరేకతను రెచ్చగొట్టను వరిస్థితి వరిపక్వంఅవుతుంది. అవ్వడు అధికధరల నిరోధక ఐక్యసంఘటన వల్లెలలో అవతరింది "రైతుకు గిట్టుబాటు ధర లేకుండా ధాన్యం రదల్చడాన్ని వ్యతిమబిందాలి"అనే వుద్యమానికి తయారవుతారు-వట్టణాలలో దవధరలు-వల్లెలలో అధికధరలూ ఎలా సాధ్యమో వారికక్కరలేదు! దీనికి మరోవరిష్కారంకూడ నూదిస్తున్నారు. నబ్‌సిడీ ఇవ్వయినా కొనితినే ప్రాంతాలలో తక్కువ ధరలకు అమ్మించాలని. ఇది కొంత వయమైన వరిష్కారమేకాని-దీర్ఘకాల వరిష్కారం కానేరదు. ఎందుకంటే ఎక్కువ ధరకు కొని తక్కువధరకు అమ్మడంలో వచ్చే నష్టమును ప్రభుత్వంభరించాలి. అంటే అర్థం-అభివృద్ధి కార్యాలకు వెచ్చించే ధనంలో కొతవెయ్యబమో-లేక అధికవన్నులు వెయ్యబమో తవ్వదు. ఈ వరిస్థితి చాలాకాలంసాగితే-అభివృద్ధిరుంటుబడి-వుత్పత్తి మరీలోపంది-వరిష్కారం సాధ్యంకాని సంక్షోభం కవ్వదు. లేక అధికవన్నులు వరుసన పెంచుతూ వెళ్ళితే భరించలేని వ్యథలు-అందులోనూ-పేద్దిమంది అర్ధనైజులు వర్గాలను పోషించను అధిక సంఖ్యాకులైన అనార్ధనైజులు వ్యథలు సహించలేక వ్యతిమబనకు తయారవుతారు. ఇవేవీ శాశ్వత వరిష్కారాలు కాకపోగా-వ్యతుక్య వ్యతిరేక వ్యతిమబనకు దారితీస్తాయి. ఐక్యసంఘటనోద్యమ నాయకులకు కావలసిందే ఇది. వీటన్నిటికన్నా బలమయిన నినాదం-పెరుగుతున్నధరలను బట్టి జీతాలు పెంచుతూపోవాలనేది చాలా నమంజనమయిన, న్యాయమైన కోర్కెయే కాకుండా - తక్షణ వరిష్కారమార్గంగా ధ్వనించి - వ్యభుత్వోద్యోగులు, వుపాధ్యాయులు-పారిశ్రామిక వనివారు-ఒకరేమిటి జీతాలపై ఆధారవడే వారందరిని ఆకర్షిస్తుంది. తక్షణ వరిష్కారమార్గంకూడాను. కాని-ఈకోరికయొందువల్లవుత్పన్నమయిందో వరీక్షిస్తే ఇది వరిష్కారమార్గం కాదు నరికదా మరింత చిక్కులకు దారితీస్తుంది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచుతూ వెళ్ళడం అంటే అభివృద్ధి కార్యాలకు వుద్దేశించిన ధనములో కొంత కోత తవ్వదు. పోని ఒక కోతతో ధరలు అగుతాయా అంటే అగే వ్యవస్థేలేదు. కావున పాలకు వగటున రెండుకోతలువేసి - జీతాలు పెంచుతూ రావాలి; అ మేరకు ధరలు పెరుగుతూ పోతుంటాయి. అంటే వ్యతుక్యకార్యక్రమం వన్నులవసూలుచేసుకొనడం-దాన్నిపాలక వర్గంలోనివారు వంచకం చేసుకొనడం కింద తయారయినవ్వడు- ఈ గొడవకు నంబంధంలేని 100-కి 80 మంది వ్యథలకు జీవితావనర ధాన్యాదులు వంచించే వ్యథలలో అభివృద్ధికి, అదికోత్పత్తికి ప్రోత్సాహం నశిస్తుంది. గ్రామసీమలలో అనంతృప్తి వ్యథలుతుందికావున - అధికంగా విదేశరుణాలు, లేకుంటే నోట్లముద్రణను అధికంచేయడం తవ్వనిసరి అవుతుంది. ఈ వరిస్థితి ధరలను మరీ అధికం చేస్తుంది. ఇట్లా దేశం ఒక ఆర్థిక విషచక్రంలోవడి తిరుగులేని తిరుగుబాటుకు తయారవుతుంది.

కావున యీవుద్యమాలు దేశ ఆర్థిక చిక్కులకు వరిష్కారమార్గాలు కాకపోగా, ఆర్థిక సంక్షోభమును, దుస్థితిని దగ్గరకు తెచ్చి కల్లోలానికి వరిస్థితిని వరిపక్వం చేస్తాయి. ఐక్యసంఘటన నాయకులకు ఇది తెలియందికాదుకాని వారికి కావలసిందే ఇది. ఇండోనేషియాలో కమ్యూనిస్టుల వత్తిడికి లొంగిపోయిన సుకర్నో వ్రభుత్వం ఇట్టి విధానాలనే అనుసరించి దేశం దివాలయి-తుదకు రక్తనదంతులలో తేలిఅడుతున్న విషయం చూస్తూనే వున్నాము. —— (నశేషం)

రైతులోకం

(4 వ పేజి కొరవ)

మొక్కలకు యిరువుగా వుపయోగపడుతుంది.

ఆమె ఇంత్కశర్ధ వహిస్తుంది కనుకనే 55 గ్రామాల బరువుండే గ్రుడ్ల నిస్తున్నాయి ఆమెకోళ్ళు.

"18 నెలల వయసు దాటాక యింక ఆకోడి లాభదాయకంకాదు. కనుక ఆ వయసువచ్చిన కోళ్ళను నేను తీసివేస్తాను. ఇట్లా తీసివేసిన వాటిస్థానే నా కోళ్ళు పెట్టిన గ్రుడ్లను పొదిగించి ఆ కోడిపిల్లలను పెంచుతాను"అని చెప్పింది మర్గామాలవ్యా. అందుకనే ఆమె కోట్ల రళకళలాడుతూ క్రొత్తగా కనుపించాయి.

"కోళ్ళసంఖ్యను 3000 కు పెంచదామని, ఒక ఇన్‌క్యు బేటర్ కొందామని అనుకుంటున్నాను. కోళ్ళు-అవి ఇవ్వగలిగినన్ని గ్రుడ్లు వాకివ్వాలి.మరినేనేమో వాటికి నేను పిల్చకరగల సౌకర్యాలన్ని పిల్చడుస్తాను-" అన్నది శ్రీమతి మాలవ్యా రిడువవ్వతో! —[ఎన్ ఐ. యు.]

పంచాంగం

వర్షహేతువు

అక్టోబరు 26 తేదీమొదలు నవంబరు 12 తేదీలోగా వర్షించుహేతువు.

స్వాతికార్తె

అక్టోబరు 24 తేదీవగలు గం. 2-14 నిమిషములు మొదలు నవంబరు 6 తేదీ రాత్రి గం. 9-26 నిమిషములవరకు స్వాతికార్తె. వూర్ణజలరాశి.

శని వక్రగతి

అక్టోబరు 31 తేదీమొదలు డిశంబరు 21 తేదీవరకు శని కుంభరాశియందు వక్రగతి సంచారము. ఇట్లు దేశీయ వరిస్థితులు ఆశనిపాతములు.

అక్టోబరు తిథులు

29 శని పూర్ణిమ మ. 1-51 గం.వ.
30 ఆది కృష్ణపాడ్యమి మ. 3-10 ,,
31 సోమ విదియ సా. 4-06 ,,

నవంబరు తిథులు

1 మంగళ తదియ సా. 4-36 ,,
2 బుధ చవితి సా. 4-35 ,,
3 గురు పంచమి సా. 4-06 ,,
4 శుక్ర షష్ఠి మ. 3-05 ,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

కుప్పు-బొల్లి
నర్వమేహపాదలకు దివ్యౌషధము.
రెడ్డి అండ్ కో., (Regd)
H. O.
గోపాలపురం - తూ. గో. జిల్లా.
బ్రాంచి:
ట్రంకురోడ్డు—నెల్లూరు.
పేలుమొదలియార్ వర్కుషావువక్కన

తెనాలి డి॥ ము॥ కోర్టులో
O. S. No. 235 of 1964.

E. P. No. 244 of 1966.

వుట్టూరు వెంకటసుబ్బమ్మ వగైరాలు
—వాదులు - డిక్రీహోల్డర్లు.


కొల్లి సూరారెడ్డి వగైరాలు
—ప్రతివాదు - జె. డెబ్టర్లు.

ఈ దిగువ నుదవరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వై కోర్టువారివలన 14-11-1966 తేదిన వగలు 11 గంటల లగాయతు యాలము చేయబడును.

షెడ్యూలు:-

గుంటూరు డి. తెనాలి సబ్ రి. వారి యిలాకా, తెనాలి మున్సివల్ 10-వ వార్డు 6-వ బ్లాకు:- (1) డి. నెం. 505/6 రు, యు 0-81 ట్లులో 542 వ. గ. స్థలము. నదరు స్థలంలోని 10½ డాబాకు హద్దులు:- [తూ] 2-వఅయిబం 69 అ. 6 అం. [ద] వేఱండ్ర చంద్రశేఖరరావు నడవస్థలం [వ] దామెర్ల పెదరాఘవయ్య వగైరాల స్థలము 65 అ. [ఉ] మున్సివల్ బజారు 73 అ. 6 అం. యీ హద్దుల మధ్య 542 వ. గ. స్థలం. నదరు స్థలములోని 10½ డాబా, తల్పులు, దర్వాజాలు నహా. (2) దిబ్బో దిబ్బో నము డి. తెనాలి మున్సివల్ 10-వవార్డు, 6-వబ్లాకు డి. నె. 505/6 రు లోని 196 4/9 వ.గ. స్థలంయు హద్దులు:- [తూ] గోవాడ బన్వంస్థలం 64 అ. 6 అం [ద] వేఱండ్ర చంద్రశేఖరరావు స్థలము 27 అ. 2 అం. [వ] 1-వఅయిబం డాబా వ్యవహారికోడ 64 అ. 6 అం. [ఉ] మున్సివలి బజారు 27 అ. 6 అం. యీ హద్దుల మధ్య 196 4/9 వ. గ. స్థలము.

—పండా కోటీశ్వరరావు.
డిక్రీహోల్డర్ల అడ్వకేటు.



* * * శార్వరి * * *

★ సినిమా రచయిత అవుతున్న సెక్సు నవలల 'లత'

★ అతిరహస్యానికి, ఉమర్‌ఖయాంకు గిడుతూరి సూర్యమే డైరెక్టరు

★ రచయితలు: సూర్యం ప్రణాళిక

★ ఇరవై ఏళ్ల తర్వాతకూడా రెండోసారి జి. వరలక్ష్మి మండోదరి!

★ జానకి అమ్మమ్మ అయింది– అయినా అమ్మాయి వేషాలువేస్తుంది!

★ సైరా–దిలీప్‌లకు మద్రాసుపైమక్కువ

జగమంతా ప్రేమమయం

ఇదేమీ విడ్డూరంకాదు నిజానికి. కాని మడికట్టుకొని, పగటివేళల్లో నీతి పాఠాలు వల్లించేవారికి విడ్డూరమేమరి. ఇటీవల అంతర్జాతీయ రచయితల సమావేశం జరిగినపుడు అలెక్సస్టువార్ట్ అనే రచయిత ఒక సదస్సుకు అధ్యక్షతవహించారు. అయితే బాధలేదు. ఆయన నూరుకుపైగా శృంగార నవలలువ్రాసినవ్యక్తి. వచ్చి సెక్సునవలలు వంద వ్రాయడమే అమ్మబాబోయ్ అనుకుంటాం. కార్టర్‌బ్రౌన్ సెక్సు మిస్టరీ నవలలు అంతకు తక్కువేంకాదు. స్టాన్లీ గార్డెనర్ డిటెక్టివ్‌లా అంతే.

ఇలా సెక్సు నవలలు, మిస్టరీ డిటెక్టివ్ నవలలువ్రాసేవారిని తెలుగుదేశంలో చిన్న చూపు చూస్తారు. ఇటీవల శ్రీమతి తెన్నేటి హేమలత అనే ఓ రచయిత్రిని కలుసుకున్నాను. ఆమె పేరుపొందిన శృంగార నవలలు వ్రాశారు. మడిగట్టుకున్న సాహితీవరులు అచ్చే! ఒట్టి వచ్చు బూతు నవలలు అన్నారు. ఆ బిరుదు యీ రచయితకూ లేకపోలేదు. ఆ 'లత' గారు యీనాడు సినిమా రచయిత్రి అయింది. అదీ డి. ఎల్. నారాయణ నిర్మించబోయే 'ఏకవీర'కు. శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి నవల 'ఏకవీర'. అందులో మరొకమారు హీరో ద్వయం శ్రీ అక్కినేని, నందమూరి నటించే చిత్రం.

మన నిర్మాతలు మంచి కథలులేవు అని గోలపెట్టేవారేగానీ, మంచివివ్రాస్తున్న వారిని గుర్తించే శక్తిలేనివారు చాలమంది. డి. ఎల్. తద్భిన్నం. అందుకే విజయవాడ రేడియోలో ఎనౌన్సర్‌గా వుండి, హనుమాన్‌పేటలో నవలలు వ్రాసుకునే 'లత'గార్ని కలుసుకుని 'ఏకవీర' రచన బాధ్యత ఆమెకు అప్పగించారు.

సినీ 'లత'గా సాహితీ 'లత'

ఒక్క పిక్చర్‌తో కళాకారుల అదృష్టం ఎలా బైటపడటో రచయితలకూ అంతే. 'లత'గారికి మరో ఛాన్సు వచ్చింది. ఆమె 'ఉమర్‌ఖయ్యాం' నవలను హైదరాబాదులో ఒక నిర్మాత చిత్రంగా రూపొందించబోతున్నారు. నిజంగా 'లత' శృంగార రచయిత్రి కావచ్చు. కాకపోతే ఉమర్ ఖయ్యాం వ్రాయడం సాధ్యంకాదు. సాకీ–ఉమర్‌ల అమరప్రేమను లోకోత్తరంగా చిత్రించాలంటే రచయిత్రికి లేదా రచయితకుగాని వస్తుతః శృంగారభావన కావాలి. రాసిక్యం కావాలి. కలంపట్టగల పటివారూ అలాంటిది వ్రాయలేరు. సాకీ–ఉమర్‌ల ప్రణయం...మదిర...మదిరాక్షి యనిదే. అంతేకాదు. అందులో తేలి తేలి స్వర్గసుఖాలు అనుభవించనిదే, యితరులకు అనుభవమీయడం దుస్తరం.

శ్రీ బి. యన్. రెడ్డిగారి 'రంగుల రాట్నం' తర్వాత చిత్రానికి రచన చేస్తారు శ్రీమతి లత. అంతే ఒక్కసారి దాదాపు మూడు చిత్రాల స్క్రిప్ట్ వర్క్ చేస్తారు. ఒకరకంగాచూస్తే యిది మహిళలయుగం అనిపిస్తోంది. ఇందిర ప్రధాని అయ్యాక 'ఆడ'టాలెంట్‌కు మరీ డిమాండ్ పెరిగి పోయింది.

ఎక్కడో విశాఖపట్నంలో సంసారం చేసుకునే ముప్పాల రంగనాయకమ్మను రంగంలోకి దింపారు అన్నపూర్ణా మధుసూదనరావుగారు. అలాగే యద్దనపూడి సులోచనారాణి, కోడూరి కౌసల్యాదేవి, పి శ్రీదేవి సినిమా స్టామర్ తీర్చుకున్నారు, తీర్చుకుంటున్నారు.

ఉమర్ ఖయాం–గిడుతూరి సూర్యం

సినిమారంగంలో అంతా విడ్డూరంగానే వుంటుంది. ఒక్కొక్కవ్వడు ఎవరు యెందుకు పతనమైపోతారో, ఎవరు ఎలా పైకి వస్తారో అర్థంకాదు. ఫేట్ దట్సాల్! గిడుతూరి సూర్యం 'సంగీతలక్ష్మి' డైరెక్టు చేశారు: ఏకొత్త పిక్చర్ విడుదలయినా, 'అప్పే యావరేజ్, బిలోయావరేజ్, డల్' అనడం మద్రాసులో సినీ వాలీలకు అలవాటు.

అలాగే 'సంగీతలక్ష్మి' విడుదలరాగానే దాంట్లో సంగీతమూలేదు, లక్ష్మి లేదు అన్నారు కొందరు. సం'గీతం' వున్నా, లేకున్నా, సూర్యం 'గీత' బాగుంది. నిర్మాతలను 'లక్ష్మి' వరించింది. కనీసం ఒక లక్ష లాభం వచ్చిందన్నారు దాని నిర్మా నిర్మాతలలో ఒకరు శ్రీ అమరా రామసుబ్బారావు.

అతిరహస్యం

ఏదో కారణాన, వారికీ సూర్యంగారికీ మనస్పర్థలు వచ్చాయి. పచ్చిగడ్డి భగ్గుమంది. సూర్యం పేరుచెబితే మండిపడ్డారు కూడా. అతేనేం సూర్యం గీత బాగుంది. ఆ నిర్మాతలలో ఒకరు విడిపోయి 'ప్రసన్నాంజనేయా పిక్చర్స్' సంస్థ బ్యానర్ వ్రాయించి 'అతిరహస్యం' మొదలు పెట్టారు. లక్ష రూపాయలు సంపాదించి పెట్టిన డైరెక్టర్‌ను చూస్తూచూస్తూ వదలుకో లేరుగా; అందుకే 'అతిరహస్యంగా' గిడుతూరినే డైరెక్టరుగా నియమించుకున్నారు. అదృష్టం కలిసిరావడమంటే అదే. 'ఉమర్‌ఖయ్యాం'నుకూడా సూర్యమే డైరెక్టు చేస్తారని, నిర్మాతలు మంతనాలు జరుపుతున్నారని తెలుస్తున్నది

మొన్న లతగారు మద్రాసు వచ్చినపుడే పాత స్నేహంతో యీ శీర్షిక నిర్వాహకుడు శార్వరి కలుసుకోవడం జరిగింది. అప్పుడే గిడుతూరి సూర్యంగార్ని కలుసుకోవడం జరిగింది. శ్రీ సూర్యం ఒక ప్రతిపాదన చేశారు. దాన్ని ఆచరణలో పెడతారు వున్నారో లేదో చూడాలి.

సూర్యం ప్రణాళిక

శ్రీ సూర్యం సహృదయంతో చెప్పిన మాట పుణ్యోగంమాని సినీ కథకులుగా రమ్మని వాకిచ్చిన సలహా. మంచిదే. కాని గ్యారంటీ ఏమిటి? ముగ్గురు, నలుగురు మంచి రచయితలు ఒక యూనిట్‌గా ఒక కంపెనీపెట్టి పనిచేస్తేమంచికథలకుకొరత వుండదు; ఏటా కనీసం మూడు, నాలుగు సినిమా కథలు మంచివి, కొత్తవి తయారు చేసుకోవచ్చు. ఒక్కొకరికీ నెలకు అయిదువందలిచ్చినా, ఏడాదికి ఇరవైవేలకు మించదు. కనీసం నాలుగు పిక్చర్లకు సరిపడే కథలు, డైలాగ్సు, పాటలు తయారవుతాయి. "గొప్పగొప్ప పిక్చర్సుచూచి, బోలెడు పుస్తకాలు చదివి, చిక్కనికథలు చేసుకోవచ్చు. నలుగురుకలిసి చేస్తారు కనక సంభాషణలు, పాటలు బిగువుగా వుంటాయి. అంతేగాని, ఏ అరవకథో, బెంగాలీకథో పది పదిహేను వేలుపోసి కొనడం, మరో డైలాగు రచయితకు పది పదిహేనువేలివ్వడం, పాటలు వ్రాసేవారికి మరో ఐదువేలివ్వడం, మొత్తంమీద పేపర్ వర్క్ పూర్తికావడానికి ఒక్కొక చిత్రానికే ముప్పయివేలు అవుతోంది. శ్రీ సూర్యం పథకం ప్రకారం నెలకు రచయితకు అయిదువందలిచ్చేపద్ధతిని ముగ్గురు చొప్పున ఒక్కొక కంపెనీ యేర్పాటు చేసుకుంటే, అయిదువేలకే మంచి స్క్రిప్ట్ తయారవుతుంది.

ఈ ప్రపోజల్ చేసి, ఆహ్వానించారు శ్రీ సూర్యం. ఐతే, తన నిర్మాత అందుకు అంగీకరించాలి. ఎందుకొచ్చిన శ్రమబాబూ, అనవచ్చు అతగాడు. సూర్యం పథకం అమలు జరిపితే తెలుగు సినీప్రపంచంలో కథా దారిద్ర్యం తీరిపోతుంది.

వెంటనే వచ్చి తన 'యూనిట్'లో చేరి పొమ్మని సలహాఇచ్చారు శ్రీ సూర్యం. కానీ వెళ్ళేధైర్యమేలేదునాకు. స్తోమతుగల నిర్మాత, లేదా బ్యానర్ విలువ, ఆర్థికబలం కల నిర్మాతలు, మనకు పదిమంది ఉన్నారు. వారు అలాంటి పనికిపూనుకుంటే, శార్వరి ఒక్కడేకాదు, మరోపాతిక ముప్పయిమంది, చేయితిరిగిన రచయితలు, కథకులు, నవలారచయితలు, గేయకారులు, ఈ రంగంలోకి దిగడానికి సిద్ధమే.

రచయిత్రుల పేరుగ్లామరులో నిర్మాతలు పడిపోతే చెప్పలేం. సినీతారల గ్లామర్‌లో నిర్మాతలు కొత్తవారు కొట్టుకుపోయినట్లు కొట్టుకుపోతే, గ్లామర్ రచనలు ఆస్థైకాలం ఉండవు. ఒక్క పిక్చర్‌తోనే మోహం మొత్తుతుంది. ఇటీవల రంగంలోకి, కాకా పట్టి దిగిన, 'కాకా' రచయితలు అయిదారుగురు ఇందుకు నిదర్శనం.

మండోదరి జి. వరలక్ష్మి రావణుడు ఎస్. వి. రంగారావు

దాదాపు ఇరవైఏళ్లక్రితం 'వాలి సుగ్రీవ'లో ననుకుంటాను జి. వరలక్ష్మి మండోదరి అయింది. అనాడు ఆమెరూపు, చూపు, వాడిగా, వాటంగావుండేవి. ఇరవైయేళ్ల తర్వాత జి. వరలక్ష్మి మళ్ళీ మండోదరిగా సాక్షాత్కరిస్తోంది. శ్రీ ఎస్. వి. రంగారావు రావణుడు. భేష్! అయితే వరలక్ష్మినే చూడాలి.

మండోదరి, రావణ పాత్రలకు రూపకల్పనచేసింది సినీస్రష్ట, మహాకవి శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి. ఆమెను దృష్టిలో పెట్టుకునే రచనచేశారట. చూతాం వారి ఆత్మ పరలోకంలో శాంతిస్తుందో ఘోషిస్తుందో!!!

షావుకారు జానకి నిజంగా అమ్మమ్మ అయింది

నిరుడో, అంతకుకొంచెంక్రితమో శ్రీమతి శంకరమంచి జానకి తన కుమార్తెకు వివాహం చేసింది. రెండవ కానుపు తిరి... అయింది. అయినా ఆమె అమ్మవేషాలు, క్కుండానే ఆ కొత్త ఇల్లాలు కన్నతల్లి అయింది... జానకి నిజంగా అమ్మమ్మ

—రెండవ 10 వ పేజీలో



ఎం. మోహనరావు — కంద్రిక

ప్ర: భార్యా రూపవతీ శత్రుః అన్నారు. మరి భర్తా రూపయుత శత్రుః అని యెందుకుఅనరు?

జ: ఇప్పుడు మీరుఅన్నారుగా, పరవాలేదు. భర్త రూపవంతుడు కావడంకన్న గుణవంతుడుకావడం ముఖ్యం స్త్రీకి. మనవారు రూపానికన్న గుణానికి ప్రాధాన్యం యిస్తారు. అంతఃసౌందర్యం,ఆత్మసౌందర్యంముఖ్యమని భారతీయుల అభిప్రాయం.

ప్ర: నేటి వైవాహికజీవితంలో స్త్రీ పాత్ర?

జ: పురుషునికి, స్త్రీకి ఆవిషయంలో ఒకే పాత్ర. ఒకేపాత్రలో ఇద్దరు సమంగా విందారగించాలి.

ఇ. సులోచనారాణి — కావలి

ప్ర: సినిమాలలోచేరవలెనని సరదాపడే స్త్రీలకు మీ సలహా?

జ: సరదాఒక్కటే చాలదుగా. యోగ్యత కావాలి, ఆపైన అదృష్టంవుండాలి, అవకాశంరావాలి.

నాగరాజు — నాయుడుపేట

ప్ర: చలనచిత్రములు సామాజికవ్యవస్థలో మార్పు కలగజేయుటకు దోహదకారి కాగలవా?

జ: కావాలిమరి. అంచనాలు సరిగా నెరవేరాలిగా. ప్రభుత్వప్రణాళికలే సరిగా నడవడంలేదు.

ఓ. చెంచయ్య — నెల్లూరు

ప్ర: సినిమానటుడు రమణమూర్తి ఏంచేస్తున్నాడు?

జ: జాతకంపైన పరిశోధన చేసుకుంటున్నాడు – ఎప్పటికి గ్రహబలం కాసి వస్తుందా అని.

వి. పట్టాభిరామిరెడ్డి, పూడిపర్తి

ప్ర. ఏమండీ, జమీన్‌రైతులో విమర్శించే బం. గో. రె. ఎవరండీ? మరి వచ్చిగా విమర్శిస్తారు, ఆయనబాగున్న దన్నచిత్రం ఇంతవరకులేదేమో!

జ: బం. గో. రె. మన పత్రికలో సహాయకులే. వారివిమర్శ సహేతుకంగా ఉంటుంది, నేను వారితో ఏకీభవిస్తాను. అమధ్య 'సర్వర్ సుందరం' బాగుందన్నారు, క్రితం సంచికలో 'మనసే మందిరం' బాగుందన్నారు! ప్రతిదీ బాగాలేదని ఎలా అంటాం.

ఎం. ఎం. బి. — పరిచేడు

ప్ర: ఈనాడు గొప్పవాళ్లమనుకునే రాజకీయ నాయకులు 'మేమూరైతులమే, రైతుబిడ్డలమే' అంటారు. వారికి వ్యవసాయమంటే తెలుసునా! మడి దున్నటం అంటే తెలుసునా?

జ: ఏం! మడిదున్నడం తెలిసినవారే రాజకీయ నాయకులు కావాలని లేదుగా, అయినా చాలామంది రాజకీయనాయకులు చేతులెత్తేరాపకేకానీ, వరిపాలన అంటే తెలిసినవారుకారుగా!

ఏ. ఆర్. రెడ్డి. కొత్తకోడూరు.

ప్ర: సెక్సుచిత్రాలువచ్చే ఈరోజుల్లో ముద్దు పెట్టుకునే అచారం ఎందుకులేదు?

జ: రహస్యంలో జరిగేపనులు బహిరంగంగా చేయరాదని మనపట్టం. అయినా ఆ రోజులా వస్తాయోమో!

తానా నాగయ్య — వాకాడు

ప్ర: బి. సరోజాదేవి తెలుగుసినిమాల్లో అంతగా నటించదే.లేదు కారణం!

జ: అమధ్య 'శకుంతల' వచ్చిందిగా. ఆమెను తీసుకుంటే పిక్చరు అదేగతి పడుతుందని భయంపట్టుకుంది. కొత్తనీరువస్తే పాతనీరు కొట్టుకుపోదా..

వోలేటి రాధాకృష్ణమూర్తి కనిగిరి

ప్ర: సినిమాలలో వ్యాపారస్తుల బ్లాక్ మార్కెట్ చూపిస్తారుగాని, ఆఫీసర్ల లంచగొండితనం చూపించరెంచేత?

జ: సెన్సార్ అధికారులూ ఆఫీసర్లేగా. చూస్తూచూస్తూ ప్రభుత్వం లోపాలు చెబుతారా! ఏ మంత్రిగారైనా లంచాలు కాంగ్రెసు నాయకులు మరిగారనీ, అవినీతి ప్రబలిందనీ చెపుతారా?

> గమనిక
>
> **ప్రశ్నలను**
>
> ఈ క్రింది చిరునామాకు పంపండి:
> యామినీదేవి,
> C/o శార్వరి,
> 12 బి. సుబ్బారెడ్డి స్ట్రీటు,
> వెస్టు మాంబళం,
> మద్రాసు-33

కె. ఎ. రమణభూషణ్ కావలి

ప్ర: రచయితగా ప్రజలకు మార్గదర్శకులు కావలసినవారు 'రొమాంటిక్' నవలలు వ్రాయడం న్యాయమంటారా? (బహుశా ఈ ప్రశ్నకు సమాధానం రాదనుకుంటాను).

జ: పొరపాటు. రచయిత ఎప్పుడూ మార్గదర్శకుడుకాదు. సమాజాన్ని ప్రతిబింబించేయడమే రచయిత బాధ్యత. అందుకే వాస్తవాన్ని యథాతథంగా చిత్రించగలగడం ఆయా రచయితల యిష్టంపై ఆధారపడివుంటుంది. సమాజం అందరు నీతిగా బ్రతికినరోజున, రచయిత, అవినీతిని చాటిచెప్పే రచన చేయడం తప్పు. దేశభక్తులము, ప్రజాప్రతినిధులమని చెప్పుకునేవారి తెరచాటు జీవితాలు ఎన్నో నిక్షంగా వున్నాయి.

కె. రమణకుమార్ — కావలి

ప్ర: ఒక కళాకారుని బ్రతికున్నప్పుడు గుర్తించదు లోకం. కారణం?

జ: అతను ప్రజలకన్న దూరంగా, భిన్నంగా బ్రతుకుతున్నాననీ;తాను,తనమనుగడ ప్రత్యేకం అనుకోవడం కాక; తానూ సామాన్యమానవుణ్నే ననుకొని, సాటివారి శ్రేయస్సుకోసం, లేదా వారిని ఆలంబనగా చేసికొని తన కళకు సంపూర్ణత సిద్ధింపచేసుకున్న ఏ 'కళ' కారుడైనా లోకంచేత గుర్తింపబడకుండాపోలేదు.

——

బండ్ల పెంచలయ్య,
సాతుమోపూరు పోస్టు - వయా
నెల్లూరు H. O. - నెల్లూరుజిల్లా.



మా అన్న బండ్ల పెంచలయ్యను అయన 29-9-66 తేది నుండి కనుబడుటలేదు. సుమారు 45 సంవత్సరముల వయస్సు, బొద్దుపాటి మనిషి, 5½ అడుగుల యెత్తు వుంటాడు. కనుపించినవారు పై అడ్రసుకు తెలిపిన యెడల మీ ఖర్చులు యిచ్చుటకు సిద్ధపడెదము. దయవుంచి తెలుపు ప్రార్ధన.

— ఇట్లు - బండ్ల శంకరయ్య.

అన్నా నీవుపోయినలగాయతు నిరార్య, బిడ్డలు, బంధు మిత్రాదులు దుఃఖములో మునిగియున్నారు. మరియు నీ చిన్నకుమారుడు రాత్రులు నాయనా-నాయనాఅంటూ వాపోవుచున్నాడు. గాన నీవు యెచ్చట వున్నను తప్పక యింటికి వచ్చేది.

మీ తమ్ముడు,
బండ్ల శంకరయ్య

FOR SALE

1. Well maintained Ferguson Tractor 52 Model with cultivator and pedlar in excellent show room Condition Rs. 9000/ or nearest offer.
2. Royal Dining Table (pure Rose Teak Wood) 10 Seats for Sale Prize Rs. 200/- No bargain.
3. Royal Marble Stone Dining table small in size 2 seats Prize Rs. 150/- no bargain
4. Second hand Rudge, Humber, Raleigh, Hercules Cycles (Assembled in India) for immediate sale prize between Rs. 100-130 only.
5. Nylon and bloom light furniture for quick sale prize each set not less than Rs 150/-

Visiting Hours 7a m. to 9a.m.

* * *

Allareddy Madhusudana Reddy
"Suresh Nivas"
W. 16., Door No. 559
Sankaragraharam,
NELLORE

రాజమండ్రి ప్రిన్సిపల్ మునసబ్
మేజస్ట్రేటువారి కోర్టులో
E. A. No. 261 of 1966.
O. S No. 74 of 1964.

కనగర్ల వెంకట్రామన్న — డిక్రీ హోల్డరు
వనుమర్తి వెంకట్రాజు — జె. డెట్టరు.

ఈ నెంబరు వ్యతివాదికి డిక్రీ బాపత్తు పరుపాదినట్టు నోటీసులు చేయించినను పుచ్చుకోకుండా తప్పించుకొను చున్నందున ఈ పేపరు పత్రికాద్వారా నోటీసు చేయమని అర్జరు చేసినందున 4-11-66 తేదిన అందుకు అక్షేపణలు వున్నయెడల పై కోర్టులో హాజరై వారి ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనిచో వారి వరో క్షమందు విచారించి తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలుపుకోవలెను.

— కె. వి. వి. విశ్వేశ్వరరావు.
డిక్రీ హోల్డరు అడ్వకేటు.

సోమవల్లి

(5 వ పేజీకొరవ)

అది పోసింది; ఈ నెంబు అర్హుడు ఈగా ఎన్నికైన శ్రీ నారాయణస్వామి గ్రూపు రాజకీయాలలో మునిగి తేలేవ్యక్తి అని; క్రమశిక్షణ పాటించవలసి అవసరం వుంది. అలాంటి అభిప్రాయం ప్రజల్లో కలిగడం గ్రామసేవకులందరికీ అవమానం కల్గించే విషయం. అసలు వీరు ఆశ్రమం కులో ఎన్ని సంవత్సరాలనుండివున్నారు? ఎందుకున్నారు? అని ప్రశ్నించేవారుకూడా లేకపోలేదు. నారాయణస్వామి ఇలాంటి విమర్శలకు, అపవాదులకు ఆస్కారం లేకుండా చూసుకోవడం మంచిది.

వాకాడు సంస్థ

శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారిచే నేదేయిబడి, వాకాడునంస్థలో విద్యాబుద్ధులు నేర్చుకొని, ఇవ్వడు పెద్ద వుద్యోగం చేసుకుంటున్న ఒక విద్యార్థి శ్రీ బాల కృష్ణారెడ్డికి ఒక జాబు వ్రాశాడు. అది చదివితే వాకాడు సంస్థలు ఎందరి జీవితాలకు వెలుగు చూపుతున్నది, ఎంత మహోత్కృష్టమైన, వుదాత్తమైన సేవచేస్తున్నది తెలుస్తుంది. అలేఖలోని కొన్ని భాగాలు నదవండి-

"నేను మీ సంస్థలో విద్యనభ్యసించిన అనాథ బాలుడు విద్యనభ్యసించి, దేవునికృపవలన ఆటుపై కొద్దిగా చదువుకొని నేడు చిన్న వుద్యోగం చేసుకుంటున్నాను.

"సాంఘికంగా ఆర్థికంగా వెనుకబడి వున్న అలాగ్యులైన వింత వ వసులను దయతో చేరదీసి, ఆదరించి, తల్లి-తండ్రి-దైవం అన్నీమీరేను, విద్యాదానంచేసి, మానవులుగా తయారుచేసిన వారిలో ఒకడినైన నేను ఎంతో ఋణపడివున్నాను. నా మాతృసంస్థ ఋణం తీర్చుకోడానికి ఆర్థిక స్తోమతగాని, శక్తిసామర్థ్యాలుగాని లేని నేను, నా సంస్థకు శాశ్వతంగా కృతజ్ఞుడుగా వుండదలచి; క్రమశిక్షణ, నత్ప్రవర్తన, మేధావంతుడైన ఒక పేదవిద్యార్థి విద్యాభ్యాస వినియోగార్థం ప్రతిసంవత్సరం రూ 50 లు ఇవ్వదలదాను. నా ఈ చిన్న విన్నపాన్ని మన్నించవలెనని ప్రార్థిస్తూ, మన్నించగలరని ఆశిస్తున్నాను.

".....నిశ్చల దీక్షకు నిస్వార్థ నిరాడంబరతలతో నిర్వించుంగాసేవచేస్తున్న దక్షిణ భారత శాంతినికేతనమైన నా మాతృసంస్థను అన్నివిధాల అభివృద్ధి పరచవలయునని భగవంతుని నిర్మల హృదయంతో ప్రార్థిస్తున్నాను."

ఈ విద్యార్థిపేరు ముద్దు చెంగయ్య, నంతపేలూరు.

వాకాడుసంస్థలకు, బాలకృష్ణారెడ్డిగారి సేవకు ఇంతకంటే నివాళి ఏముంది?

' ' '

నకలు, సాంఘిక కార్యక్రమాలకు అలవాటుపడిపోయిన వాకాడుసంస్థలు ఈసారి నవరాత్రి మహోత్సవాలను వైభవోపేతంగా, విశిష్టంగా జరిపారు. కలశ ప్రతిష్ఠాపన, గ్రామ దేవత నాగారపమ్మకు రోజొక అలంకరణ, బ్యాండువాద్యం, బాణసంచావేడుకలు, ప్రజా ట్రూపువారి హరికథాకాలక్షేపం, నాట్యాచార్య కళ్యాణి కుశినార్ బృందం అపురూపమైన 'కర్ణకం' కళిక నాట్యవదర్శనం, మహిషాసురుని 15 అడుగుల విగ్రహం దహనం.....ఈ మహోమంకార్యక్రమాలతో వాకాడు తొమ్మిదిరోజులపాటు ధగధగ మెరిసిపోయింది; నందడి కల్గించింది.

— ఒ. వి.

కల్లూరుగ్రామ సభ

పంచాయతీ గ్రామసభ 16 తేది జరిగింది. శ్రీ చమర్తి వెంకటసుబ్బరాజు అధ్యక్షత వహించారు. శ్రీ అంబి చెన్నవ్వరెడ్డిగారు గ్రామంగురించి గ్రామసేవకుల్ని ప్రతి బంధకంగా వున్నవారికి గ్రామస్థులందరు కలసి గుణపాఠం నేర్పాలని కోరారు. గ్రామాభివృద్ధికి కాసుచేసిన కృషిని వివరించి, చేయనున్న కార్యక్రమాలను వివరించారు. ప్రజలు హర్షధ్వానాలు చేశారు. శ్రీ వెంకటసుబ్బరాజు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న శ్రీ చెన్నవ్వరెడ్డికి ధన్యవాదములు చెప్పారు. పంచాయతీ ఆమోదయ్యలను చదివి; గ్రామ వనరాలను పేర్కొన్నారు. పంచాయతీకి వ్యంతకవనము, గ్రంథాలయము, వైద్యాలయము, వీధులకు రోడ్లు, మంచినీటి బావులు మున్నగు అవసరము, అవతు ఎప్పగ్రామానికి తక్షణావసరములని చెప్పారు. ఇటీవ వర్షాభావం సెలకొల్పాలనే సంకల్పాన్ని కూడా వెలిబుచ్చారు.

గ్రామసభలో దాదాపు 400 మంది గ్రామముఖ్యులు పాల్గొన్నారు.

— దరిశి వెంకురామయ్య

సూళ్ళూరుపేట వార్తలు

మతకాముడిలో 9-10-66 తేది జరిగిన కోట మునిరెడ్డి హత్యకు సంబంధించి కోట మాణిక్యంరెడ్డి, కోట వెంకటరెడ్డి లపై ఛార్జిషీటు దాఖలు చేయబడినట్లు తెలుస్తున్నది.

' ' '

22-6-66 తేది రాత్రి కాళంగి సుబ్బరామయ్య యింట్లో రూ 1265 ల విలువగల నగలు వగైరాలు దొంగ పోగా; ఆ సొత్తులతోసహా చేని పెంచలదాస్ అను నతడు 12 తేది అరెస్టు గావించబడినాడు. ఈ నేరంతో సంబంధమున్న తుపాకులు కిష్టయ్య అనువాడు వగరిలో వున్నాడట.

' ' '

సూళ్ళూరుపేట తాలూకాలో 170 గ్రామాలున్నాయి: జనాభా లక్షకు పైగా వుంది. మునసిఫ్ మేజిస్ట్రేటు కోర్టు ప్రత్యేకంగా లేకపోవడం ప్రజలకు కీరని అసౌకర్యాన్ని కల్గిస్తున్నది. ప్రభుత్వం సూళ్ళూరుపేటలో కూడా కోర్టు పెట్టడం అవసరము, న్యాయము. — మా. వి.

కలగొట్ల యువజనులు

కనిగిరి తాలూకా కలగొట్ల యువజన కాంగ్రెస్ సమావేశం శ్రీ జిల్లా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. పోతారి ఓబులరెడ్డి అధ్యక్షుడుగా, అలారి రాజేంద్రరావు కార్యదర్శిగా, డి. నరసయ్య కోశాధికారిగా ఎన్నుకోబడినారు. కోనేటిచాగురు ఆనకట్ట నిర్మించాలని; కలగట్లరోడ్డు నిర్మాణం ప్రారంభించాలని; విద్యుత్ వర్కుటి యంకొకరికివ్వాలని; పాలసొడి, మొక్కజొన్న సంఘం వారి యెదుట పందాలని తీర్మానించారు. — ఒ. వి.

నార్సరాజుపాళెం దోపీలు

నార్సరాజుపాళెంలో దొంగతనాలు రెక్కువయ్యాయి. పదిరోజులక్రితం పేక్ మాయా పోడాకొట్టుకు కన్నంవేసి గ్యాస్ సిలండరు తీసుకొనిపోయారు. 20 తేది రాత్రి బుంకరోడ్డుమీదవున్న షేక్ షబీరు బంకు తాళం పగులగొట్టి రూ 500 ల విలువగల సిగరెట్లు, రూ 50 లు రొక్కం తీసుకొనిపోయారు.

పోలీసు శ్రద్ధవహించకుంటే దోపీలు పెచ్చుపెరిగిపోగలవు. — గ్రామస్థుడు.

కొండపి సమితి

మాచవరంవగైరా వరిసాగుచేస్తేగ్రామాలకు ఈనాటివరకు రసాయనిక ఎరువుల సరఫరా కాలేదట. సమితిలో ఎరువులు లేకకాదు; పంపకం జరగక! వట్టాపి! ఏమిటిది? రేపు ఎన్నికల్లో నాయకులుగారికి ఈ గ్రామాలు ఓటు చేయాలనా, వ్యతిరేకించాలనా ప్రశ్నించుకోవాల్సి వుత్తున్నది ఈ ప్రశ్నక్షేత్రం? హృదయపూర్వకంగా అభిమానించేవారిని మారం చేసుకుంటే, త ర్వాత ఏమిచేస్తారు? ఇప్పటికైనా ఎరువులు వెంటనే పంపకం చేయ! ఇతర విషయాలలో కూడా శ్రద్ధవహించు.

ఉదయగిరి పోలీస్

ఉదయగిరి తాలూకాలో ఇటీవల చిన్న చిన్న దొంగతనాలు రాజుకుంటున్నాయి. తరుచుగాయి, నంగం ఎరుకుల వాళ్లమీద అనుమానం. ప్రజలలోని ఈ అలజడిని గమనించి ఉదయగిరి ఎస్. ఐ. శ్రీ ఎ.వి. రమణయ్య తన సిబ్బందితో అడవులన్నీ గాలించి 19 తేది వెంగంపల్లి అడవిలో కొండరిని సొత్తులతోకూడా పట్టుకున్నాడు. లక్ష్మీపురం, జావ్వగుంట గ్రామాల కన్నపు దోపిలలో పోయిన వెండి బంగారు వస్తువుల చారివద్ద దొరికినట్లు తెలుస్తున్నది. గుడ్డలుకూడా కొన్ని దొరికాయట.

దొంగలను పట్టుకోవడంలో ఇంత శ్రద్ధ చూపి, శ్రమపడిన శ్రీ రమణయ్య ఎంతో అభినందనీయుడు. — మల్లయ్య

చిత్ర జగత్

(9 వ పేజీ కొరవ)

క్కుండానే ఆ కొత్త ఇల్లాలు కన్నతల్లి అయింది .... కొంతకి నిజంగా అమ్మమ్మ అయింది. అయినా ఆమె అమ్మవేషాలు ఇంకా అమ్మాయివేషాలు వేస్తుంది, మెప్పిస్తుంది. ఎంతకిచెదని సౌందర్యం ఆమెది. ఆమె నిత్యయవ్వని. రాగసైరాబి.

సైరా దిలీప్ జంటకు మద్రాసుపై మక్కువ

అనుకున్నంతకాలం పట్టలేదు దిలీప్-సైరాలు పెళ్లాడడం, ఓ యింటివారు కావడం. మొన్న ఈ కొత్తజంట మద్రాసు వచ్చారు విజయావారి 'రామ్ శ్యామ్'లో దిలీప్ నాయకుడు. కనివారంనుండి షూటింగు జరగటంతో ఇక్కడకువచ్చారు. ఆ సందర్భంలో చెప్పారు. మద్రాసులో న్యంతయిల్లు పిర్పరచుకొని వుంటామని; హోటళ్లలో దిగడం, అక్కడ వాతావరణం సంసారానికి అనువుగా వుండదని సైరాబాను అభిప్రాయం.

అన్నట్లు సైరాబాను నటించే హిందీ సినిమాలు మద్రాసులో చాలవు షూటింగు జరుపుకొంటున్నాయి. ఎటుగుండి పాటికి పదిసార్లు నేను, ఆయన యిక్కడకు రాక తప్పదు. వచ్చి హోటల్లో వుండడం పింజారు. ఓ యిల్లు కొనేస్తేనరి. కొన్నాళ్లు బొంబాయిలో, కొన్నాళ్ళు యిక్కడ మద్రాసులో వుండవచ్చు అన్నది సైరా.

హనీమూన్‌కు జెహరాచెళ్లడం అన్నది అబద్ధమేనట. నరదాగా అన్నమాటను పత్రికలకు ఎక్కించారని, అయినా హనీమూన్ జరుపుకోడానికి మనదేశంలోనే అందమైన ప్రదేశాలు అనేకం వుండగా, యెక్కడకో వెళ్లడం దేనికి అన్నది సైరా. అయినా హనీమూన్‌లకు దేశాంతరం వెళ్ళే తీరిక ఎక్కడిది వారికి!

కంచుకోటలో కమలా చంద్రబాబు

అందంలోను, నటనలోను యెప్పుడూ అగ్రస్థాయిలోవుంటూ ఆనకాలకు ఆడుటు దాదని దాన కమలాదేవి టి. జి. లోగడ మాయాలోకం, గుణసుందరి కథ, కొడిలోజర్లు, వెలుగునీడలు, చిత్రాలలో నటించింది. ఆమెకు ఆమేసాటి అనిపించుకున్నది, అనాటికీ యీనాటికీ.

నాటకాలలో 'రాధాకృష్ణ'లో రాధగా, నక్కుబాయిగా, కోసవాగా అనమాన చాతుర్యం చూపేది. 'కృష్ణతులాభారం' నాటకాల్లో కృష్ణుడిపాత్ర ధరించేది. ఆమె డబ్బింగ్ చిత్రాలలో గొంతుక ఇంగుమని పిస్తుంది. అంతదాకా యెందుకు యీవల విడుదలైన భారత ఫిలిమ్సువారి 'భక్త పోతన'లో వద్మిని గొంతుకగా వినిపించింది కమలాదేవి కంఠమే.

'కంచుకోట'లో టి. జి. కమలాదేవి, కాంతకుమారితో డికొడతాగా నటిస్తున్నారు. కాంతకుమారికూడా యీ వేషంలో మనస్ఫూర్తిగా నివ్వు మెచ్చుకోదగ నటించిందనాలేరేదు. పిర్పర్కువార కర్నాల ఒక ప్రత్యేకతవున్నది. వయస్సు చాలినా గొంతులో ఇంపు తగ్గకపోవడం, కమలాదేవిలో యింకా మార్దవం, లావణ్యం చెక్కుచెదరలేదు.

ఈ రోజుల్లో సినీమారంగంలో నిగనిగలకు, నగలకు, వయ్యారాలకు, వయస్సుకు ప్రాముఖ్యం లభిస్తోందిగనక, కమలాదేవి వంటి టాలెంట్సు మరుగున వడిపోవడంలో ఆశ్చర్యంలేదు.

* * *

తెలుగువాళ్లకు, అంతే తెలుగు సినిమావాళ్లకు మతులు గతులు తప్పుతుంటాయి యెప్పుడూ. ఆరవంలో బాగా ఒక పిక్చర్ నడిస్తేచాలు, ఆ కంపెనీ చుట్టూరా తిరిగి, దేబిరించి, దాన్ని కొనుక్కుంటారు. తీరా దాన్ని మనంగా తీసినారంతో అడిలేదు. ఇటీవలవచ్చిన 'మనసాక్షు మనగాన్న' 'దొంగలొస్తున్నారు జాగ్రత్త' 'ఇల్లాలు' చూస్తే అదే అనిపిస్తోంది. మరలా అలాంటి సాహసమే చేయబోతున్నారు మధు పిక్చర్సువారు.

'మోటార్ సుందరం పిళ్ళై' అరవంలో బాగానేపోయింది. దానిని సంగ్రహించి తెలుగులో నిర్మించి, సెకండ్‌హాండ్ కథ కీ కాకు అనిపించుకోవడం ఎందుకు? దీనిలో శ్రీ నాగేశ్వరరావు హీరో అట. లోగడ 'కాదలిక్క నేరమిల్లై' తెలుగు 'ప్రేమించిచూడు'లో చూడాం! దీనిని హైదరాబాదులో మార్చిలో ప్రారంభిస్తారు.

ఈ లోగా మధు పిక్చర్సువారి చిత్రం మరొకటి తయారవుతోంది. దాదాపు కొమ్మిడిటీర్కు అయింది. నటీనటులు కృష్ణకుమారి, సుకన్య, సంధ్యారాణి, పుష్పకుమారి, జెలకం, సారథి, సత్యనారాయణ, రావి కొండలరావు, నెల్లూరు కాంతారావు, కృష్ణ-కాంతారావు.

ఎస్. వి. రంగారావు- ఎస్. వి. ఆర్. ఫిలిమ్స్

రావన్నా, కూడదన్నా 'నాదీ ఆడజన్మే' నిర్మాత శ్రీ ఎస్. వి. రంగారావుగారే. ఒకరో, ఆరో భాగస్తులు, వారు విడిపోవడం వేరుమాట. విపురేశనం శ్రీ రంగారావు న్యంతబ్యానర్ పెట్టేశారు. 'ఎస్. వి. ఆర్' మొదటిచిత్రం సాంఘికం తీస్తారు. అక్టోబరు 10 న పాట రికార్డింగు కూడా జరిగింది. దాశరధి తత్వాసిని శ్రీ టి. వి. రాజు సంగీతం కూర్చారు.

ఈ సాంఘికచిత్రానికి దర్శకుడు, నిర్మాత ఎస్. వి. రంగారావు. రచన: నరసరాజు. నటవర్గం: ఎస్. వి. రంగారావు, గుమ్మడి, జమున, రమణారెడ్డి, అంజలీదేవి, సూర్యకాంతం, రాజబాబు, రమాప్రభ.

అక్టోబరు 15 నుండి వీనస్ స్టూడియోలో షూటింగు ప్రారంభించారు.

ఆదుర్తి చిత్రాలు

ఆదుర్తి సుబ్బారావుగారి హిందీ మూగ మనసులు 'మిలన్' తుది సింగారింపులలో వుంది. జనవరిలో విడుదలకావచ్చు.

'విశాలనేత్రాలు'లో నటించేందుకు ఆపురూప సౌందర్యవతులకోసం ఆదుర్తి అహర్నిశం అన్వేషిస్తున్నారు. గణపతిశాస్త్రి, ఆత్రేయ, ఆదుర్తి - మున్సిపలికలు మొదలి, స్క్రిప్టు తయారుచేస్తున్నారట.

ఆదుర్తి దర్శకత్వంలో నిర్మాణంలో వున్న అన్నపూర్ణవారి 'పూలరంగడు' షూటింగు నవంబరు 4 తేది ప్రారంభమవుతుంది. నాగేశ్వరరావు, జమున, శోభనబాబు, విజయనిర్మల నటీనటులు.

శివారెడ్డి పద్యాలు

కాంగ్రేసు వర్కింగ్ కమిటి

పంపినాడు కార్డు, ప్రశిడెంటు కొనదార
చదువుకున్న, మనసు కుదటబర్చి
దాగినానుపొయ్యి దగ్గర్లొ మర్నాడు
యిల్లుజేరినాను యిరవైయైదు!

కలిసినానుపొయ్యి కాంగ్రేసుపార్టీలొ
మువ్వదేర్లవాడు, యివ్వడింక
గోకరాజినామ గుట్టుగాగూర్చుంట
పీదబట్ట తంట ఎందుకంట?

వట్టుకున్న కార్డు వరిషత్తు చేశ్నేన్ని,
నర్దుకున్న యబ్బొ నంజ్వారెడ్ని,
తిండిలోతుకవికి గండమ్ము దప్పింది
ఐత్తెముండి తిరిగి బయటబడ్డ!

వండితుండు నెహ్రూ వరలోకమునకేగి
ఆమహాత్మగాంధి అన్తదుంది,
కాల వద్దినాలు, కాంగ్రేసుపార్టికి
ఎన్నికప్పలొచ్చె యింతలొనె!

నష్టమేమిలేదు, నాల్గైదు నెలలుంది
ఎన్నికలకు ప్రైము అన్నలార!
అంతవఱకు యిట్లె అగదాట్టుబడతాము
దెబ్బలాడుతాము దేశవాళి!

ఎంతకాలమైందొ వీనాడు బుట్టిందొ
కల్పతరుహమ్ము కాంగిరేసు
కృంగుశేట్లు నరికి కూలదోస్తున్నారు
వంతులేసుకోని వఱలికొఱకు!

బెజవాడ గోపాలరెడ్డి

ఎన్నికల్లొ తిరిగి ఎంపీగ వస్తావు
వది వదారువేల ప్రైమెఱ్ఱి,
మళ్లి నీవు కేంద్రమంత్రిగాతోతావు
రేపొ మాపొ, నిజము, గోపలయ్య!

రెడ్డిజాతికెల్ల దొడ్డమాణిక్యమ్ము,
తెలుగునాయకులకు కొలతబద్ద
సాదుజాషి మిగుల మేధావి గోపాల
మాతిమంత్రివంటి మనిషిలేడు.

ఆంధ్రముఖ్యమంత్రి అస్వస్థత

ఆంధ్రముఖ్యమంత్రి అస్వస్థతిన్నాను
నడుమునొప్పి, వాడు నాటుమందు
వద్దినాలుపాటు ప్రైవత్యముండాలె
వళ్లుబట్టవచ్చు పద్ధిమందు!

ఆరోగ్యమె సొభాగ్యము,
వారము యింట్లోనెవుండు వంట్లోనెరిలా,
వూరూరుసీళ్ళు దగిలితె
బారకినదివల్లు, కాను బ్రహ్మారెడ్డి!

నెల్లూరుజిల్లా అభ్యర్థులు

ప్రైకమేండు యిపట అభ్యర్థులెవరైంది
చెళ్ళపట్ల వత్రిర్లొ రాల,
మనము పేరుపెడితె మధ్య బోష్యముతెప్రై
బ్రదుకులేదు కదికి బారబడితె!

కాంగిరేసునంస్థ కలగూరగంపైన,
మనసు కలవకున్న మాలొమాకు,
నేటి ఎన్నికల్లొ నెల్లూరుజిల్లాలొ
నందియంల మాదె ముందుచెయ్యి!

——

వారంవారం

(3 వ పేజి కొరవ)

అవలంబించినదో అదేశాదివతి మనకతిధిగా రాగా, మన వైభవాన్ని, అడంబరాన్ని ప్రదర్శించాము. అయనకూ ఆయన నచరికి (ఉభయులూ పెద్ద సోషలిస్టులే, మనకంటె గొప్ప సోషలిస్టులండోయ్, మళ్ళీ మాట్లాడితే!) రాష్ట్రపతిభవనంలో పూర్వం వైస్రాయిలుండిన నివాసస్థానాలను మనం శేటాయించాము. దానిని గూర్చి మనం గర్విస్తున్నాము!

అవును మనంచిలాసంలో తులతూగుతూ అతిధులకు నిరాడంబరంగా నివేశనాలిస్తే కుదురుతుందా?

రాజేంద్రబాబు రాష్ట్రపతిగావున్నప్పుడే ఎందుకీభవనంలో దరిద్రనారాయణ ప్రతినిధివుండడం? ఇంత తీతమెందుకు?-అని అయ్యవకాశ్ నాబి సోషలిస్టుపార్టి ఎన్ని కలప్రచారంలో వూరూరుతిరిగి ప్రచారం చేసి ప్రశ్నించినాడు. ఇప్పుడాయన మాట్లాడడంలేదు భర్తృహరిలోని అరంభశ్లోకం స్మరించుకుని ప్రయత్నం విరమించుకున్నాడేమో!

మన రాష్ట్రపతి అనకునివంటివాడు. అభవనవైభవం అతణ్ణిఅంటదని మేమెరుగుదుము. కాని, ఈ దేశంలోని రాష్ట్రపతి అవలంబించవలసిన ధర్మంగా ఆయన తక్షణం తన నివాసాన్ని ఒకచక్కని కుటీరం (కేవలం మట్టిగోడలదేగాదు కటీరమంటే; అంతకంటే మందికుటీరం నిర్మాణం కావచ్చును) లోకివిద్చి, రాష్ట్రపతి భవనాన్ని కేవలం కార్యాలయంగా ఎందుకు వుంచరాదు?

అవిధంగానే కేంద్ర - రాష్ట్రమంత్రులంతా ఎందుకుచేయరాదు? నిజంగా పీరియందు మహత్యముంటే, మహత్మొందుకండి?

' ' '

ఆ వింత సోషలిస్టిక్ పాటర్న్ మాభాగం- ఇక ఈ వింత చూడండి. మనమిప్పుడు ప్లానింగ్‌లో వున్నాము. అంటే, తమశక్తిని ప్రదర్శింది ఎవరికి పిలైనంత వారు గుంజుకోవలసిందేనా?

కాదు. కరాచీ కాంగ్రెస్‌లో 1931 లో మనంజేసిన తీర్మానానుసారం స్వరాజ్య ప్రాప్తి జరిగినతదుపరి సంచరించవలసియున్నది. సిద్ధాంతరీత్యా అది నమ్మతమే. కాని ఆచరణలో అంతా అగమ్యగోచరం.

అప్పటికీ ఇప్పటికీ ధరవరలశేడాననునరించి కసీనవుఆదాయం వంద, ఎక్కువలో ఎక్కువ ఆదాయం వెయ్యిరూపాయలుండడం సబబు. దేశంలోవున్న సామాన్య జనానికి సొభాగ్యం కావలెనని సంకల్పం. అదిశలో వెళ్ళేదీలేనిదీ నందేవాంలో వడిందిగనక ఎవరికిదొరికిందివారు జవురుకుంటున్నారు.

వర్తకులు, పెద్దరైతులు, గొప్పఅధినర్లు -పిరుజేసేశోషణ కొత్తదికాదు. వీరిని క్రమబద్ధంగా ప్రవర్తింపజేసేరాజ్యం ఇంకా రానున్నది. లాంతర్‌స్తంభానికి వేలగట్టబడిన దీర్ఘదిండారు వ్యాపారి ఎక్కడా ఒక్కడూ మనకింతవరకూ కన్పించలేదు.

కాగా, కార్మికులనబడేవారిలోనే పైపై తరగసులవారు కట్టుగట్టి పీరమై తమ తీతకర్యాలను పెంచుకుంటున్నారు. పైగా ఇంకా దాలదని గగ్గోలుపెడుతున్నారు. ధరవరలు కంట్రోల్ కానవుడు ఎంత పెందినా దాలదు, నిజమే అమాట.

కాని కార్మికనాయకులు, సోషలిస్టులు, కమ్యూనిస్టులు, ఇంకా ఏమేమో అనబడే వారంతా దేశంలోని జనసామాన్యంకోనం నినాదాలువేసి, బలవడివున్న కార్మిక వంమాలకు నాయకులై, ఆ వంమాలవారి ఆదాయాలను హెచ్చింపజేసి తమవరవతిని పెంచుకుని దేశంలో పంతరిస్తున్నారు.

మనదేశంలోని రైల్వే, కేంద్రప్రభుత్వం, విజర్వబ్యాంకు, బట్టలమిల్లులు, ఖాదీ కమిషన వగైరాల సంస్థలన్నింటిలో పని చేసేవారివేతనాలు మిగిలినవంస్థల పనివారల వేతనాలకంటె హెచ్చు. కాని, గడవిడ వారేచేయగలరు, అధికమైన తీత కర్యాలను ఎవ్వరికివ్వకుండాపొందుతూవుండగలరు.

ఇందుమూలాన మిగిలిన పనివారల కడుపుమాట ఎక్కువవుతుంది. ఒక LDC దిన్నగుమాస్తా లేక Chaprasi వ్యూహ్ శేంద్రంవారి కార్యాలయమైతే ఎక్కువతీతం, రాష్ట్రపుకార్యాలయమైతే తక్కువతీతం-ఎందుకిదేదం?

ఈవిదంగా ఎన్నో శేడాలున్నవి.

గొప్ప ఆపీసర్లు ప్రభుత్వంలోనుంది ప్రయివేట్ కంపెనీలకు వెళ్ళిపోతున్నారు. ఇటువంటి పరిస్థితిని రాకుండా చేయలేరా? ఎవ్వరికీ దామంకాగానే కావితవ్యడమేనా?

నన్నగాడికి జవాబు దొరకడంలేదు. బలిసినవాడు బెదిరించి కొట్టకతింటున్నాడు. ఆపీసర్లకు సర్కార్ కార్యకలాపంలో విశ్వాసంలేదు ఎట్లా మన సోషలిజం వృద్ధికివచ్చేది?

మాతాత్పర్యం బ్యాంపుల్లోవారికీ, కేంద్రాలయాలవారికీ తగినన్ని తీతకర్యాలివ్వవద్దనికాదు. ఇవ్వండి. అందరికీ ఇవ్వండి-ఒకవద్దతిలోఇవ్వండి.

మొట్టమొదటనే అనవసరమైన శేడాలు లేకుండా జేయండి. కేంద్రం-రాష్ట్రం ఎందులో సేవజేసినా నమానమైనసేవకు నమానమైన స్కేల్స్‌యివ్వండి. ఎక్కువ బదిలీలుండేవారికి బదిలీ అలవెన్సు ఎక్కువ జేయండి. దాలామటుకు దాలమందికి బదలీలెక్కువగా వుండనవసరంలేదు.

పొదువు పొదువు అనడమేగాని చేసి పిద్దిందెక్కడ? వట్టుదలతో, శ్రద్ధతోచేస్తే ఎన్నోప్రయాణాలు, బదలీలు మాన్సింది ఎంతో పొదువు జేయవచ్చును, అడిగే వాడేడి?

ఈరాజ్యంలో లాభం పొందవలసిన వాడెవడు?

రానున్న ఎన్నికలలో ఎవరన్నా ఈప్రశ్నలడిగితే బాగావుండును. వాని పివక్షాలకూ పీటిలో శ్రద్ధ లేదు. వీవో సిద్ధాంతరాద్ధాంతాలమీద వాదోపవాదాలు జరుగుతవి. ప్రజలకేదీ అర్థమై దావదు. అఖరున, తమపైకివచ్చిన వలుకుబడి లేక ప్రభావం ప్రకారం వోటింగ్ లాంఛనం పూర్తయిపోతుంది!

——

జనవాణి

(5 వ పేజి కొరవ)

సుబ్బారెడ్డి, శ్రీ చెంచురామానాయుడు గార్ల ఔదార్యమువల్ల లభ్యపడ్డ ప్రభుత్వ సహాయముతో నెల్లూరు నగరానికి క్రొత్త శోభ యవ్వనము వీర్పడినదని, మున్నెన్నడు పీ కమీషనరు చూపియెరుగని శ్రద్ధా సామర్థ్యములవల్ల శ్రీ మూర్తుతా హుస్సేనుగారు శాశ్వతకీర్తిని గడించి బంగారుకు సువాసనవలె పౌరుల మన్ననకు పాత్రులవుతున్నారని, (పాత) విజయనగర రాజవీధులవలె మూడింతలైన కీలక నగర వీధులు, క్రొత్త సొగసులను చేసికొన్న అశ్మకూరు బస్సుల నివేశము, ట్రంకురోడ్డు, వలయాకారపు కూడలి అరుసులు, విస్తరింపబడ్డ వంతెనలు, మొదలంట పెరికివేయబడిన అనవ్యపు వీధి ఆక్రమణలు, పట్టపగలె యెలుగెత్తి వునికిని చాటుకొనుచు దిరస్తావరములమనో నిబ్బరంతో పాడుకొన్నప్పటికి క్షణంలో అరక్షణంలో అదృశ్యము కావలసివచ్చిన లైసెన్సులేని కల్లుపాకలు, కండ్లు పొడిచినట్లు కనువడుచుండిన బంకులు, క్రొత్తగా నిర్మించబడ్డ కారు, లారీ స్టాండులు, యెద్దులశేనువద్ద నిశ్చయింపబడిన వంతెన, బోను విగ్రహమువద్ద కట్టబోవు ప్రయాణీకుల బనలు, స్వంత కొట్టాయి వనతులు, శరవేగముతో సాగిపోతుండే పొగర్ర క్రొయినేజి నివర్తనములు.

మున్సిపల్ ఆఫీసులోని కాకితాల కదలికకూడ శాపేలు నడకనుండి మందగమనానికి పెనిగివచ్చే. పై పొకర్యాంశకోడుమూల, వత్తేజాన్ పేటల వారికి నమీపంలో వుండగల శ్మశానవాటిక, అవకట్టువద్ద జీవల నూరింతలుగా పెరుగుతున్న తీర్థయాత్రావరులకు వెల్లువ పెన్న లో నహితము నురక్షితముగ స్నానముచేయగల (ప్రత్యేకముగా స్త్రీలకు) కటకటావనతి, నిర్దాక్షిణ్యముగ పెరికివేయబడ్డ గుడిసెల నివాసులకు నగర నమీపమున 10 నంవత్సరాలలో నెల వాయిదాలపైన చెల్లింపు కొనే వద్ధతితో మున్సిపాల్టియే కొని ఇయ్యగల చౌక ఇండ్లస్థలాలు (3 లక్షల ఖరీదుతో), విద్యార్థినుల కళాశాలకు, దర్గమిట్ట క్రొత్తనంస్థలకు, చౌకగాను వేగముగాను అందించగల రెండు మూడు మున్సిపల్ బస్సులు, మధ్యాహ్నము, రాత్రివూట కార్మికులకు కూడలి ప్రదేశాలలో తిరుగుతూ మున్సిపల్ వొకర్డద్వారా అందించగల చౌకమైన శుభ్రమైన ఆహార పొట్లాలు కాఫీ శేనేటివిర్పాటు, అవనర మలమూత్ర విసర్జనకు కావంసినన్ని పీది వనతులు, అన్నిమతాల దేవాలయాలకు ఉచిత సీటి, దీపపు ఇంటి పన్నులేని పొకర్యములు, కమీషనరుగారికి ఖ్యాతిని పొరులకు హోయిని కలిగించగలవు.

నాలుగు మూలలనుండి ప్రతిదినము దిగుమతిఅయ్యే పాలు, నేయి, నూనె, బియ్యము మట్టిగల్లో నిండిపోనున్న కల్తిని కఠినముగా అపివేయవలెను. శ్రద్ధాది పిత్ర కర్మలకు అనువుగా పీటిఒడ్డున రెండు వనతికాంలను నిర్మించవలెను. గంటలను తెలిపే సైరెక్, యానాది వగైరా వంమాలకు ఎక్కువకొఱాయిలు, దీవపు చిమ్ముడు వనతులు, మరికొన్ని వర్ధిష్ణు రేడియో, పార్కువనతులు, ఒకటి రెండు యూనాని అయుర్వేద వైద్యశాలలు నాగరీకమైన నెల్లూరికి ఇయ్యదగినవి.

ఓట్ల ఆధారముతో వీర్పడిన కొన్నిర్ల కన్న ప్రభుత్వ నియమితులైన కమీషనర్లే ఎక్కువ మేర్ల ను తక్కువ వ్యవధితో కల్పించగలరని ఋజువుచేసిన మార్గదా హుస్సేనుగారు ఈ సొకర్యములనుకూడ కల్గింది కీర్తిని పొందగలరని నమ్ముచున్నాను.

మమలో వుట్టి వుట్టలో నశించే రేటు పేయర్లనంహాలకన్న పొరవసతులను గురించి పీ రాజకీయ నంబంధాలలో చిక్కుకోని కోటరీకట్టులవంటి నంస్థలు పాటువడడం మందిది. కీ. శే. అన్నా స్వామయ్యరు, కొత్రా రామకృష్ణయ్యలవంటి పుర హితులు ఎల్లకాలం వుండరుకదా!

—వెన్నెలకంటి రాఘవయ్య

*

తక్కావి లోన్సు జి. ఓ.

తక్కావిలోన్లు, ల్యాండు ఇంప్రూవు మెంటుక్రింద లోన్లు 30-12-66 శేదీలోగా చెల్లించిన ఎడల అవరాధవు వడ్డీ 50 శాతం త్రోసివేయబడుతుందని వత్రికలలో వచ్చింది; ప్రభుత్వ కార్యాలయాలకు జి. ఓ. కూడా జారీ అయింది. రైతులు కాలాకాపీనులకుపోయి వివరం అడిగితే జి. ఓ. నరిగా అర్థం కావడంలేదని, బోర్డుకు వ్రాసి కనుక్కొంటామని చెప్పున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే తక్కావి లోనుక్రింద వీవేవి, ల్యాండు ఇంప్రూవుమెంటు క్రింద వీవి లోన్లు ఈ జి. ఓ. క్రిందకు వచ్చేది వివరణ జారిచేయడం అవసరం. లేకుంటే ప్రభుత్వం అనుమతించిన గడువు దాటిపోయి, ప్రభుత్వం రైతులకు కల్గించిన పొకర్యం నిష్ఫలమై పోగలదు.

మల్లాం —రాజు హనుమంతరావు

——

జిమ్మీ రైతు

నంవత్సరం చందా ... రు. 12-00
6 మానములకు ,, 7-00
అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

బల్లు అమ్మబడును

నెల్లూరు దాదివారిపిలో W 21/347 నెంబరు యిల్లు అమ్మబడును. 30 అంకణముల స్థలంలో 25 అంకణముల కట్టుబడి 5 అంకణములలో 2 కక్కసులు, 2 బాతురూములు, వంటషెడ్డు, బావి చాలా పొకర్యములు గలవు - వివరములకు:-

పి. శేషయ్య,
ప్లాంవుమెండరు - దండువారిపిది, నెల్లూరు.

ఒంగోలు డి॥ మున్సి॥ కోర్టులో

Tenali D. M. C. File:
Sc. 145 of 64. E. P. 247 of 66.

మర్రెడ్డి వెంకటరెడ్డి —డిక్రీహోల్డరు.
కనుబద్ది వెంకటసుబ్బారెడ్డి వగైరా —జెడ్డిమెంటు దెబర్లు.

జెడ్డిమెంటు దెబర్లు కాలాకు వేంకావలసిన సైరాస్తి వివరము:-

ఒంగోలు న. రి. యిలాకా, కొప్పోలు గ్రామంలోని వెం. 171 రు పట్టా దాలాలో సర్వే నెం. 385 రు, యు 3-57 సెంట్లులో పుమారు యు 0-60 ట్లకు హద్దులు:-[తూ] కాటివర్తి వెంకటసుబ్బారెడ్డి [ద] కింగం నేని అదిశేషయ్య వగైరాలు [వ] జెవాడ వెంకజేశ్వర్లు వగైరాలు [పు] కనుబద్ది వెంకటసుబ్బారెడ్డి వగైరాలు. యాలోని మెట్టకోరు తూమి పుమారు యు 0-60 ట్లు ఆసగా 24 కొర్లు.

వాది కిమ్మతు రూ. 100/- లు.
అమీనా కిమ్మతు రూ. 1000/- లు.
యాలమువాయిదా 5-12-66 శేది.
వర్డర్ హియరింగు 12-12-66 శేది.

—యిలిందర్ శెవసాంబమూర్తి.
డిక్రీహోల్డరు అడ్వకేటు.

కడప డి॥ మున్సి॥ కోర్టులో

O. S. No. 99 of 1966.

వల్లూరు పిచ్చయ్య —వాది.
మంగపట్నం సుబ్రమణ్యం తండ్రి పిచ్చయ్య రసూల్‌వల్లె - కడప ఆ॥ —ప్రతివాది.

ప్రతివాదికి:- నీ ప్రైన ప్రైవాది రూ. 657-56 ప్రై. రాబట్టుకొనుటకు ప్రై దావాను దాఖలు చేయగా నివు 7-11-66 శేదిన ప్రై కోర్టుమెదట హాజరై అజేవణ చెవ్వకోవచ్చును. అట్లు హాజరుకానియెడల నీప్రైన ఎక్‌పార్టీగా తీర్మానింపబడును.

—ఎ. రామచంద్రరావు—వకీలు.

బాపట్ల డి॥ మున్సి॥ కోర్టులో

M. C. C. C. O. S. 605 of 52.
E. P. 494 of 65

ఎం. ఎ. పార్థసారధిచెట్టి —వాది.
షేక్ పాతిమాబివగైరా —ప్రతివాదులు.

To: షేక్ పాతిమాబి - నాయనవల్లి.

ప్రై నెంబరులో ఇవ్వకాబడిన అస్తిని యాలం వేయించమని పిటిషనర్ దాఖలు చేయగా యాలము నోటీను నిమిత్తం 28-11-1966 శేదికి వాయిదా వేసినారు. గాన ఆ శేదిన ప్రై కోర్టులో హాజరై అజేవణలు తెలువుకొనవలెను. లేనిచో వరోక్షమున తీర్మానించబడును.

—యు. హయగ్రీవగుప్త,
వాది అడ్వకేటు.

కోపూరు మునసబు మేజప్వేకువారి కోర్టులో

I. A. 106 of 66. K. O. S. 153 of 62

మహమ్మద్ ముత్తహార్‌హుసేన్-పిటిషనర్

(1) వి. వి. యల్. నారాయణరావు వగయిరాలు —రెస్పాండెంట్లు.

(4) బోగి వెంకయ్య, వడుగుపాడు అనువారికి:- పిటిషనరు ఈ నెంబర్లు దావాను రెట్టోయచేయమని పిటిషన్‌పెట్టినందుకు మీకు నోటీను నిమిత్తం 31-10-66 శేదికి వాయిదా వేసినారు. నవరు శేదిన నీవు వగలు 10 గంటకు ప్రై కోర్టుమోజరై అజేవణలు తెలువుకోవలెను,

—యం. బాలసుబ్రహ్మణ్యం,
పిటిషనరు వకీలు.



ఒంగోలులో తాలూకా కిసాన్ సమ్మేళన మహాసభలో పువ్వన్నిస్తున్న శ్రీ నాగినేని వెంకయ్య. ఆచార్య రంగా, శ్రీ వి. రాజగోపాల నాయుడు ప్రభృతులు వేదికమీద కలరు.

ఎన్నికల వార్తావళి

(2 వ పేజీ తరువాయి)

కేరళలో సమైక్యంగా కాంగ్రెస్‌తో పోరాడాలని నిర్ణయించుకున్న యీ ప్రతిపక్షపార్టీలవారు-పశ్చిమ బెంగాల్‌కు వచ్చే సరికి వ్యవహారాలు ఎందువల్లనో చెడిసి కొట్టినట్లున్నాయి. గతవారంలోను, యీ వారంలోను ఐక్య సంప్రతింపులు జరిగినా యేక నిర్ణయానికేమీ రాలేకపోయారు. ఈ ప్రతిపక్షాలవారు, ముఖ్యంగా, లెఫ్టుకమ్యూనిస్టు ప్రమోద్‌దాస్‌గుప్తా, బంగ్లాకాంగ్రెస్ అజయ్‌ముఖర్జీలు బాహాటంగా విరోధించుకున్నారు. వాళ్లొకలిస్టును, వీళ్లొకలిస్టును రంగంలోకి వదిలారు. కడకు ఏలిస్టూ కుదిరినట్లులేదు.

లెఫ్టుకమ్యూనిస్టు పార్టీవారు తయారుచేసి ప్రచారంచేసిన లిస్టుచూడండి: తమకేమో 122 సీట్లు కేటాయించుకున్నారు. (ఇప్పుడు పశ్చిమబెంగాల్‌లో తమపార్టీకున్నసీట్లు 35); బంగ్లా కాంగ్రెస్‌కు 34 సీట్లు కేటాయించారు (ఇప్పుడు అసెంబ్లీలో వారిబలం 15); ఫార్వర్డ్ బ్లాకుకు 20 (ఇప్పటి వారి అసెంబ్లీ స్థానాలు 13); సం. సో. పా. వారికి అసెంబ్లీలో యిప్పుడు మూడు స్థానాలు మాత్రమేవుంటే వారికేమో 24 సీట్లు ఆహారాకరించారు. సోషలిస్టు యూనిటీ సెంటర్‌వారికి యిప్పుడు అసెంబ్లీలో యేవొక్కస్థానం లేకపోయినా వారికి 7 సీట్లు కేటాయించారు. ఇప్పుడు అసెంబ్లీలో పి. ఎస్. పి., సెంట్రిస్టు కమ్యూనిస్టులకు కొన్ని స్థానాలున్నా వాళ్లకు తమలిస్టులో స్థానాలే కల్పించలేదు.

ఈ తతంగం వెనుక లెఫ్టుకమ్యూనిస్టుంధ్యేయం వొకటి స్పష్టంగా కనపడుతుంది. సం. సో. పా. వారిని రైట్ కమ్యూనిస్టులతో కలవనీయకుండా వార్ని బుజ్జగించి నాలుగు సీట్లు ఎక్కువగానే యిచ్చారు. బీహార్, ఉత్తరప్రదేశ్‌వంటి చోట్ల యీ సం. సో. పా. వారి బలగం కాస్త గణనీయమేగదా! వారి ధ్యేయం కాంగ్రెస్ వ్యతిరేకశక్తుల ఏకీకరణకాదు; బంగ్లాకాంగ్రెస్, దాంగేయులను బెంగాల్ నుంచి తొలగించి, చిన్న అతివాదపక్షాలైన సం. సో. పా., సోషలిస్టు యూనిటీ సెంటర్‌లను ఎట్లనైనా బుజ్జగించి తమదే పైచేయిగా అనిపించుకొని బెంగాల్‌ను అతివాద కమ్యూనిస్టు రంగంగా చేయాలనేదే వారిపుద్దేశ్యం.

మొత్తానికి ఎట్లయితేనేం-బెంగాల్‌కు సంబంధించి ప్రతిపక్షాల్లో రెండు ఫ్రంట్‌లు వుండేటట్లున్నాయి. ఒకదానికి లెఫ్టుకమ్యూనిస్టులు అధ్వర్యం వహిస్తే, ఇంకొదానికి బంగ్లాకాంగ్రెస్ - రైట్‌కమ్యూనిస్టులు అధ్వర్యం వహించవచ్చునేమోననిపిస్తుంది.

• • •

రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి సుఖాడియా-రెవిన్యూమంత్రి కుంభరామ్ ఆర్యాగారలు రెండు లిస్టులువం పేటట్లువున్నారు.

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికల జాబితా విడుదలైంది. 168 సీట్లకుగాను 102 మంది కొత్తవారు. కొత్తవారంటే సరికొత్తకాదు, అంతకుముందు ఎన్నికల్లో వోడినవారు-అబావతు అన్నమాట. మొరార్జీదేశాయ్, కేంద్ర వాణిజ్య మంత్రి మనూభాయ్‌షా, డైభర్‌లాల్‌హాతీ ప్రదేశ్‌కమిటీ మీటింగ్‌కు హాజరయ్యారు. కాని మాజీకాంగ్రెస్ అధ్యక్షులు దేబర్‌గారు మాత్రం రాలేదు. దేబర్‌భాయ్ గుజరాత్ రాష్ట్రరాజకీయాల్లో నిరాసక్తులుగా వుంటున్నారు. గుజరాత్ రాష్ట్రంలోని 'సబర్‌కాంత' నియోజకవర్గంనుంచి గతంలో పార్లమెంటుకు ఎన్నికైన నందాగారుకూడా యీసారి అక్కడనుంచి పోటీచేయడంలేదు.

ఇద్దరు మాజీమంత్రులు తమకు టిక్కెట్లు యివ్వరు అసలు దరఖాస్తులే పెట్టుకోలేదు. ఒక్క విద్యామంత్రికి తప్ప మిగతా మంత్రులకు, ఉపమంత్రులకు టిక్కెట్లు యిచ్చారు. ఇక రాజాగైక్వాడ్‌కు తనుకోరిన నియోజకవర్గంగాక మరో నియోజకవర్గం చూపించారు. గైక్వాడుకూడా ముఖ్యమంత్రిత్వానికి ఎరవేసి వున్నాడట.

• • •

మధ్యప్రదేశ్‌లోకూడా ప్రదేశ్‌కాంగ్రెస్ జాబితా తయారైంది. అంతా ముఖ్యమంత్రి డి. పి. మిశ్రాగారిలిస్టే. అక్కడకూడా ఒక అసంతృప్తివర్గంవుంది. దేశ్‌లెహరా, తక్తమల్ జైన్‌గారలు యీ అసంతృప్తివర్గానికి అధ్వర్యం వహిస్తున్నారు. వీరుకూడా కేంద్రకాంగ్రెస్ ఎన్నికల సంఘానికి మరో లిస్టు సమర్పించబోతున్నారట. గ్వాలియర్ రాజమాతగారితో లైన్ సంప్రతింపులు జరిపి ఎట్లనైనా ఆమెకు లోకసభకు సీటు యిప్పించాలని చూస్తున్నారు. గ్వాలియర్‌కు సంబంధించి అంతా తన మనుషులే వుండాలని ఆమె పట్టుబడుతున్నదట. అది వీలుగాకుంటే కాంగ్రెస్‌కువ్యతిరేకంగా తన మనుషులను పెట్టి వోడించాలని చూస్తున్నదట. ఇదంతా సర్దుబాటు ఎట్లా అవుతుంది?

• • •

ఇక బరోడానుంచి ఆచార్య జె. బి. కృపలానీగారు పార్లమెంటుకు పోటీచేయనున్నారు. గుజరాత్ స్వతంత్రపార్టీ వారిని అక్కడనుంచి పోటీచేయవలసిందిగా ఆహ్వానించింది. దాదాపు అన్నిప్రతిపక్షాలు వారికి అనుకూలంగా చేయవచ్చునంటున్నారు. కృపలానీగారు గతంలో ఉత్తరప్రదేశ్ అమ్‌రోహానుంచిపోటీచేశారు. బరోడానుంచి గతంలో మహరాజ ఫతేసిన్హరావ్‌గైక్వాడ్ (కాంగ్రెస్) పోటీచేసి గెలిచారు. ఇప్పుడు వీరు అసెంబ్లీకి పోటీచేయనున్నారు.

లోకవృత్తం

(3 వ పేజీ తరువాయి)

సారి ప్రదర్శించి, రాజీకి సిద్ధమని ప్రకటించి, వియత్‌నాం శాంతిని సాధించడం జాన్‌సన్ సంకల్పం.

వియత్‌నాంసమస్య అనేదివుండగా రష్యా-అమెరికాలపొత్తు అసంభవం గనుకనూ, ఎర్రటిరాజ్యాలనేకం (తుక్కు చైనా తప్ప, 'అది అమెరికా సామ్రాజ్యవాదులకు సహాయకారి') ఉత్తరవియత్‌నాం అండన వున్నవిగనుకనూ, అమెరికా సామ్రాజ్యవాదుల దురాక్రమణకు గురియైన సీమ సంరక్షణార్థం మిలిటరీశక్తులు రష్యాలో తర్ఫీదవుతున్నవి గనుకనూ, వియత్‌నాంలో నుంచి వైదొలగి సమాధాన పడవలసిందని అమెరికాను హెచ్చరించదలచినాడు కోసిగిన్. అసలు వియత్‌నాంతో నిమిత్తం లేకుండా యితర త్రా మైత్రి రష్యాతో ఎట్లా సాధ్యపడుతుందని జాన్సన్ అభిప్రాయపడుతున్నాడో అర్థమేకావడంలేదని కోసిగిన్ సోదరుడు బ్రెజ్నెవ్ ఆశ్చర్యాన్ని ప్రకటించాడు.

ఆ రెండు దృక్పథాలమధ్య అందరికీ సమ్మతమైన మార్గం ఏదైనావుంటే పరిశీలించవలెనని మన సభవారి కోర్కె.

ఈ పంక్తులు పాఠకులకందేలోపుగా మూడు సభల తీర్మానాలు ప్రకటితమై పోతవి. చూదాం, ఇందరూకలిసి ఏం సాధిస్తారో?

• • •

ఇన్ని సభలకుగానూ సత్ఫలితం కొంతైనా రాదన్నదేమీకాదు. కారణమేమంటే, అమెరికా మళ్ళీ మళ్ళీ రష్యన్లను సమీపానికి పిల్చుకుంటున్నది రష్యా నాయకులు చైనా పద్ధతిని జోరుగా ఖండిస్తున్నారు. చైనా నాయకులతోమాత్రం తమకేమి ప్రత్యేక విరోధమా?-అన్నట్లు అమెరికా నాయకులు ప్రకటించారు.

ఐతే అగ్నివర్షాన్ని వియత్‌నాంలో అమెరికా ఆపలేదు. కొన్నిచోట్లపైగా మరింత ఎక్కువైనది. సమాధానానికి సిద్ధం అనే మాట ఉత్తర వియత్‌నాం నోటివెంటవస్తే, నిప్పులు చెరగవు. అంతే. ఇదీ అమెరికా వంతా.

మున్ముందు అమెరికా తన దళాలను వియత్‌నాంనుంచి తరలిస్తే చర్చలు జరుగుతాయని ఎదటివారు, అవతలినుంచి శాంతి చర్చలకు సంసిద్ధత కన్పిస్తే సైనికదళాల తరలింపు-శాంతిసభలు అన్నీ జరుగుతాయని అమెరికన్లు పట్టుబట్టినారు.

ఉభయులకూ సమ్మతమైన ఒక అంశంమాత్రం సిద్ధమైనది. వియత్‌నాం సమస్యను రాజకీయమార్గాన పరిష్కరించవలెను; మిలిటరీద్వారాకాదు.

ఇది చాలా ముఖ్యాంశం. మిగిలిన చిల్లరమల్లర విషయాలు ఏదో విధాన తీర్మానం కావచ్చును. ఇందులో మనసభ పాత్ర ముఖ్యమైనది కావచ్చును.

— —

హైదరాబాదు లేఖ

(మొదటిపేజీతరువాయి)

క్రమం ముగిసేవరకు ఆంధ్రదేశానికి తరచూ వస్తూవుంటానని సంజీవరెడ్డిగారు ప్రకటించారు. నేను హైదరాబాదు వచ్చినప్పుడల్లా అద్దెయిల్లు చూసుకోవలసివస్తున్నది. ఈసమస్యను ఈసారి పరిష్కారం చేసేయాలని చూస్తున్నాను. హౌసింగ్ బోర్డువారు ఇల్లు ఇస్తారేమోననుకుంటే, అది రాకుండాపోయింది-అన్నారాయన. (మామూలుగా అందరిలా దరఖాస్తుపెట్టుకొని తీసుకొనడంకాక ప్రతియింటికీ బోర్డు రూల్సుకు విరుద్ధంగా రూ 40,000 పైబడి ఖర్చుచేయించుకుని ప్రత్యేకంగా నిర్మించుకున్నందుననే శ్రీమతి సంజీవరెడ్డిగారేగాక శ్రీమతి బ్రహ్మానందరెడ్డి, శీలం సిద్దారెడ్డి, మరిముగ్గురు తమయిళ్లను రెండేళ్లకితం వదులుకోవలసివచ్చిన విషయం అందరికీ తెలిసినదే.)

సంజీవరెడ్డిగారు ప్రత్యక్షంగా తమకు నాయకత్వం వహించకపోయినందుననే ప్రదేశ్ ఎన్నికలసంఘం ఎన్నికలో ఓటమి సంభవించిందని తిరుగుబాటువర్గంవారు భావిస్తున్న విషయంకూడా తెలిసిందే. సంజీవరెడ్డిగారు దివరకు రాష్ట్రరాజకీయాల్లో ప్రవేశించినా ప్రవేశించకపోయినా ప్రవేశిస్తారన్న భావమైనా కాంగ్రెస్ వాదుల్లో కలిగించవలసిన అవసరమున్నదని వారు భావిస్తూన్నారు. కాని సంజీవయ్యగారు ఢిల్లీలో వుండేట్టు, సంజీవరెడ్డిగారు ఆంధ్రలో వుండేటట్టు స్థూలంగా ఒక నిర్ణయానికి వీరిద్దరూ వచ్చినట్లు తెలుస్తున్నది.

ఎన్నికల అనంతరంకూడా బ్రహ్మానందరెడ్డిగారే ప్రదేశ్‌పార్టీ నాయకత్వం వహించేటందుకు ప్రధానమంత్రి, కాంగ్రెస్ అధ్యక్షుడు సమ్మతించారనే విషయాన్ని తిరుగుబాటువర్గం నాయకులు నమ్మడంలేదు అందులో నిజంలేదని సంజీవరెడ్డిగారే చెప్పారు. ఈ ప్రకటనకు ఎంత విలువ కట్టాలో తెలియదుకాని, ఆయన హైదరాబాదు వస్తాననడం, ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుని అభిప్రాయంగూర్చి పైవిధంగా ప్రకటించడం, స్థానిక తిరుగుబాటువర్గం నాయకులకు కొత్త వుత్సాహాన్ని ధైర్యాన్ని కలిగించింది.

• • •

ఎదుటివర్గానికి చెందినవారు ఎంత ప్రముఖులైనప్పటికీ, టిక్కెట్టుకోసం వారు పెట్టుకున్న దరఖాస్తును నిరాకరించేధోరణి హైదరాబాదు జిల్లానుంచి ప్రారంభమై, దాదాపు ఇతర జిల్లాలన్నింటికీ ప్రాకింది. అన్ని జిల్లాలనుంచి రెండు వేర్వేరు "లిక మండేషన్లు", వస్తున్నాయి. అధ్యక్షుడు కార్యదర్శిని తొలగిస్తే కార్యదర్శి అధ్యక్షుని తొలగించడం అన్ని జిల్లాలు పెక్కింటిలో జరిగిపోయింది. ఈ పరిస్థితిలో ప్రదేశ ఎన్నికలసంఘం ముఖ్యమంత్రి చెప్పినట్లు 60 శాతం సీట్లనైనా ఏకగ్రీవంగా అభ్యర్థులను ఎన్నిక చేయడం సంభవం కాకపోవచ్చును. ఒకవేళ అయినా అదికార పూర్వకంగా నిర్ణయమైన అభ్యర్థులను అన్ని నియోజకవర్గాల్లోను కాంగ్రెస్‌వాదులంతా సమర్థిస్తారని ఆశించడంకూడా దుస్తరంగాకనిపిస్తున్నది. అసలు ఈ "ద్విద్రోహ" దర్శ హెచ్చుగా నెల్లూరు జిల్లాలోనే జరుగుతుందని యిక్కడికి చేరుతున్న సమాచారంబట్టి భావించవలసివుంది. తరువాత గుంటూరుజిల్లాలో. అక్కడ ఒక వర్గం రైటిస్టులతోను, మరొకటి లెఫ్టిస్టులతోను "మిలాఖత్"లై ఎన్నికలకు సంబంధించినంతవరకు పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది. ఉభయవర్గాలకూ చెందిన జిల్లా కాంగ్రెస్ సభ్యులు పంపిన పత్రికలతీరునుచూస్తే పైవిధంగా భావించడానికి ఆధారం కనిపిస్తున్నది. గుంటూరుజిల్లా కాంగ్రెస్‌వాదులకు యిలాంటి ప్రవర్తన యేమంత కొత్త కాదు. కాంగ్రెస్‌వాదులకు, కమ్యూనిస్టులకు అక్కడ మొదటకావలసింది స్వతంత్ర అభ్యర్థులు గెలవకుండడం. రెండవది తమ పార్టీల్లో యెదటివర్గానికి చెందినవారు గెలవకూడదు.

• • •

కాంగ్రెస్‌వాదులు ఈ ధోరణిలోవుంటే ఎన్. జీ. ఓ. లు "సంగ్రామం" కోసం సన్నద్ధం అవుతున్నారు. కేంద్ర వేతనాల సంఘంవారు ఆరుమాసాల్లో రెండుసార్లు కరువుభత్యాన్ని హెచ్చిస్తూ చేసిన సిఫార్సులను కేంద్రప్రభుత్వం ఆమోదించి అమలుచేసింది. మనరాష్ట్రంలో వేతనాల సంఘాన్నివేసి రెండేళ్ళు కావస్తున్నాయింతవరకు నివేదిక రూపొందించడం జరగలేదు. ఈ ఎన్నికలముందే వత్తిడి తెచ్చి ఏదో సంపాదించుకుంటేతప్ప తమకు ముందు ముందేమీ లభించకపోవచ్చుననే ధోరణి, గతానుభవాన్నిబట్టి ఎన్.జీ.ఓ.ల సంఘం నాయకుల్లో ద్యోతకమవుతున్నది.

— —

ఇల్లు అమ్మకం

నెల్లూరు పాతపోస్టాఫీసు రోడ్డులోని డోర్ నె. 18/9 కుగల 30 అంకణముల స్థలంలోని షుమారు 16 అంకణముల మిద్దెయిల్లు అమ్మబడును. ఖరీదు షుమారు రూ. 20,000/- లు.

దీనిని అనుకొనివుండు షుమారు 100 అంకణముల ఖాళీస్థలము గూడా అమ్మబడును. అంకణం ఖరీదు రూ. 225/- లు.

వివరములకు:-

యస్. ఏ. వహాబ్‌సాహెబ్.

21/104, బండాదీది - నెల్లూరు.

టెలిఫోన్ : 307.

కావలెను

కోవూరు పంచాయతీ సమితిలోని మూడు ప్రాథమికోన్నత పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేయుటకు ఉపాధ్యాయ శిక్షణ పొందిన పట్టభద్రుల (B. A., BED.) ల నుండి దరఖాస్తులు కోరడమైనది. ఎన్నుకొనబడిన అభ్యర్థులకు రూ. 130-5-155-7½-200-10-250 మరియు సాధారణకరువుభత్యము, మూడు అడ్వాన్సు యింక్రిమెంట్లతో సహా యివ్వబడును. దరఖాస్తులు కోవూరు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరువారికి 15-11-66 తేదిన గాని, అంతకు ముందుగాగాని చేరవలెను.

టి. రాజగోపాలు,

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు - కోవూరు.

నెల్లూరు ప్రి॥ మునసబు మేజిస్ట్రేటువారి కోర్టులో

స్మాల్‌కాజు దావా నెం. 385/1966 రు.

మారంరెడ్డి బలరామిరెడ్డి —వాది.

కాకా సుబ్బరామయ్య —ప్రతివాది.

పై నెంబరున వాది, ప్రోనోటు బాకీ రాబట్టుకొనుటకుగాను ప్రతివాదిమీద వేసివుండు ఈదావా నోటీసుకుగా 31-10-66 తేదికి వాయిదావేయబడియున్నది. గనుక ప్రతివాదికేమైన ఆక్షేపణలున్న యెడల నాటిరోజు కోర్టుకుహాజరై తెల్పుకోవలెను.

—గునుపాటి ఆదిశేషారెడ్డి, అడ్వకేటు

March & September Exams!

S. S. L. C. and Matric

BOYS and GIRLS

Please Join

Sri Vani Tutorial College

51, (Mantapal) Achari Street, NELLORE.

Best Tution for Sure Pass and Special Coaching for backward Students. Hostel for Boys.

D. SREENIVASA RAO, Principal.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore, (A. P.)